# ఉపోద్ఘాతము

## (INTRODUCTION)

సంఘ నాయకుల కొరకు, కాపరులు మరియు సంఘ సిబ్బంది యొక్క యాజమాన్యము మరియు వారు పిలువబడిన సేవా కార్యక్రమముల నిర్వహణ కొరకు ఈ తర్ఫీదు పొందుపరచబడి, తయారు చేయబడినది. బోధించుట కొరకు, సౌవార్తికీకరణ కొరకు మరియు ఉపదేశించుట కొరకు, బైబిలు కాలేజీలు మరియు వేదాంత పాఠశాలలు కాపరులను, సంఘ నాయకులను సిద్ధపరచి యుండగా వారి తర్ఫీదులలో యాజమాన్య నైపుణ్యతలను, వాటి అవసరతలను గూర్చిగానీ వారి పాఠ్య ప్రణాళికలో లేక ట్రైనింగ్లఓ ఈ యాజమాన్యము యొక్క అవసరతను కలిగి లేరు. కాపరులు, సంఘ నాయకులు ప్రజలను నడిపించుచుండగా, వారి సంఘములలో పాలన చేయుటకు, వనరులను యాజమాన్యము చేయుటకు వారు పిలువబడి నిర్వహించుచున్న సేవలో ప్రవేశపెట్టుటకు ఈ విదమైన ట్రైనింగ్ చాలా అవసరమైయున్నది.

ఈ గ్రంథకర్త 1996వ సంIIరము నుండి ప్రపంచములో ఉన్న సంఘమునుకు, సంఘ నాయకులకు తర్ఫీదునిచ్చుచున్నాడు. అనేక దేశముల కాపరులతో అనేక సంవత్సరముల నుండి పనిచేసి, వారు యాజమాన్యమును లేక సంఘ కార్యనిర్వహణ ట్రైనింగ్ కొరకైన కొరత కలిగి ఉన్నారని గుర్తించుట ద్వారా ఈ ట్రైనింగ్ మెటీరియల్ రూపుదిద్దుకున్నది. అలాగే ఈ ప్రస్తుత కాలములో ఈ అంశములు, అందుబాటులో లేక, బోధింపబడలేదని, తేటపడెను. కాబట్టి అభివృద్ధి పొందని దేశములలో కాపరలు మరియు నాయకులు యాజమాన్యపు తర్ఫీదును కలిగిలేని కారణమును బట్టి ఫెయిత్ లైఫ్ మినిస్ట్రీస్ ఈ మెటీరియల్ని తయారుచేసి వారి అవసరతను తీర్చుచున్నది.

ఈ తర్ఫీదు లేక శిక్షణా మాన్యువల్, యాజమాన్యపు ఉపకరణములు క్రైస్తవ బైబిలు ప్రకారమైన పద్ధతులు మరియు వాటి అంచనాలను అర్థం చేసుకొనుటకు రూపుదిద్దబడెను. ఈ ఉపకరణముల మరియు పద్ధతులు పరిశుద్ధాత్మ నడిపింపునకు మరియు నమ్మకముపై అన్వయించబడితే, దేవుని రాజ్యము కొరకు అవిఫలములనిచ్చునని మేము నమ్ముచున్నాము (కొలస్సీ. 1:10)

# ఫెయిత్ లైఫ్ మినిస్ట్రీస్ గూర్చి...

## About Faith Life Ministries

బేరీ వోస్ మరియు కిమ్ స్టార్ వోస్ గారి ద్వారా జనవరి 2001లో “ఫెయిత్ లైఫ్ మినిస్ట్రీస్” ప్రపంచములో వున్న సంఘ నాయకులకు సేవా శిక్షణ ఇచ్చుటకు ప్రారంభించబడినది. దేవుని సేవ కొరకు, దేవుని ప్రజలకు శిక్షణ ఇవ్వాలని వారు గొప్ప కోరికను కలిగియుండి ప్రాముఖ్యముగా కొద్దిపాటి ఆర్థిక సహాయము ద్వారా ప్రపంచ దేశములు తిరిగి శిక్షణ ఇచ్చుచున్నారు. వీరు అనేక దేశములలో సంఘ నాయకుల నైపుణ్యత కొరకు కాపరులకు, పిల్లలకు మరియు సంఘ యవ్వనస్థులకు, పెద్దవారికి శిక్షణ ఇచ్చుచున్నారు. శిక్షణ సదస్సులు నిర్వహించుటతోపాటు, విశ్వాసులు, విశ్వాస జీవితములో ప్రోత్సహించబడుటకు వీరు సొంత మెటీరియల్ వృద్ధిచేసి, శిక్షణ ఇచ్చుచున్నారు.

కిమ్‌గారు పిల్లల శిష్యత్వపు సేవ కొరకు క్రైస్ట్ ద షెఫర్డ్ చర్చినందు సేవకురాలుగా వున్నారు. ఆమె 500 మంది కంటే ఎక్కువమంది పిల్లలకు, మరియు పెద్దవారికి శిక్షణ ఇచ్చారు. ఈ సేవకు తోడుగా కిమ్‌గారు కంప్యూటర్ సిస్టమ్ యాజమాన్యములోను మరియు వివిధ పెద్ద కంపెనీల ప్రాజెక్టులలోను ఆమె 15 సంవత్సరములు పని చేశారు. బేరిగారు ప్రస్తుతము సంపూర్ణ ప్రభు సేవలో వున్నారు. ఆయన సేవలోనికి రాక మునుపు 20 సంవత్సరాల వ్యాపార యాజమాన్యపు అనుభవము కలిగి యున్నారు. అలాగే బేరిగారు వారి స్థానిక సంఘములో, పురుషుల పరిచర్య మరియు ఆరాధన నడిపించుట అనే సేవను జరిగించుచున్నారు. కిమ్ మరియు బేరిగారు 35 సంవత్సరాల వైవాహిక జీవితమును జీవిస్తూ, ఇద్దరూ యవ్వన పిల్లలను కలిగియున్నారు.

# సందేశము

ఈ శిక్షణ మాన్యువల్‌ను అభివృద్ధి చేయుటకు మరియు ఈ ప్రణాళికను సాధ్యపరచుటకు, దేవుడనుగ్రహించిన దర్శనమును బట్టి మొదటిగా దేవునికి మా కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము. ఈ మెటీరియల్ సవరణ కొరకు సహకరించి, వారి సలహాలను అందించిన కెన్ జాక్విస్, డారీ హో, డొమింగ్ ఒర్పిరిసియో, అయూబ్ కాయో మరియు డేవిడ్ గ్విస్సిర్‌కా గార్లకు మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము.

# సంఘ నాయకుల యాజమాన్యము

## వాల్యూం 1

## విషయ సూచిక

### విభాగం-1 : సేవా పరిచర్య యాజమాన్యము


| | | | |
|---|---|---|---|
| అధ్యాయము - 1 | సేవా పరిచర్య యొక్క నాయకత్వము | ... ... | 5 - 10 |
| అధ్యాయము - 2 | బైబిలు నాయకునిగా ఉండుట | ... ... | 11 - 15 |
| అధ్యాయము - 3 | నాయకత్వ విధానములు | ... ... | 16 - 20 |
| అధ్యాయము - 4 | నాయకులను వృద్ధి చేయుట | ... ... | 21 - 25 |


### విభాగం-2 : ప్రజల యాజమాన్యము


| | | | |
|---|---|---|---|
| అధ్యాయము - 5 | ఆత్మీయ వరములు | ... ... | 26 - 37 |
| అధ్యాయము - 6 | ప్రజలను యాజమాన్యము చేయుట | ... ... | 38 - 43 |
| అధ్యాయము - 7 | తగాదాలను సరిచేయుట | ... ... | 44 - 50 |
| అధ్యాయము - 8 | ఇతరులను శిష్యులుగా చేయుట | ... ... | 51 - 56 |


### విభాగం-3 : వనరుల యాజమాన్యము


| | | | |
|---|---|---|---|
| అధ్యాయము - 9 | పద్ధతితో కూడిన ప్రణాళిక | ... ... | 57 - 60 |
| అధ్యాయము - 10 | ధనమును యాజమాన్యము చేయుట | ... ... | 61 - 65 |
| అధ్యాయము - 11 | మీ సమయమును యాజమాన్యం చేయుట | ... ... | 66 - 71 |
| అధ్యాయము - 12 | సమాచారమును క్రమపరచుట | ... ... | 72 - 75 |

అధ్యాయము - 1

# సేవా పరిచర్య యొక్క నాయకత్వము

## Ministry Leadership

***"బలిమిచేత కాక దేవుని చిత్తప్రకారము, ఇష్టపూర్వకముగాను, దుర్లాభాపేక్షతోకాక, సిద్ధ మనస్సుతోను, మీ మధ్యనున్న దేవుని మందను పైవిచారణ చేయుచు దానిని కాయుడి; మీకు అప్పగింపబడిన వారిపైన, ప్రభువునైనట్టుండక, మందకు మాదిరులుగా ఉండుడి. ప్రధాన కాపరి ప్రత్యక్షమైనప్పుడు మీరు వాడబారని మహిమ కిరీటము పొందుదురు***

**1పేతురు 5:2-4**

ప్రతి సంఘ నాయకునికి బలమైన నాయకత్వము నైపుణ్యతలు చాలా అవసరము, అవి లేకుండా అనేక సంఘ నాయకులు వారి సేవలో సంఘము సేవలో ముందుకు నడిపించటానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్నారు. నాయకత్వము యొక్క నిర్వచనము, ఏమనగా ఒక వ్యక్తి ఇతరులను పురికొల్పి, తాను కోరునది ఇతరులు పొందుకొనేటట్లు చేయడమే నాయకత్వము. అయితే నాయకత్వము కూడా ఒక ప్రణాళిక దర్శనము కలిగి ఉండటము; ప్రజలను అభివృద్ధిచేసి, గమ్యములను కేంద్రముగా చేరుకోవడము. ఈ అధ్యాయములో సమర్థవంతమైన నాయకత్వము కొరకు 5 సూత్రములను చూడగలము.

ప్రశ్న: ప్రతి నాయకుడు, నాయకునిగా ఉండాలంటే ఏమి కలిగి వుండాలి?

జవాబు: **అనుచరులు!**

* నిన్ను అనుసరించేవారు నీకు లేకపోతే నీవు నాయకుడవు కావు.

## సమర్థవంతమైన నాయకత్వమునకు 5 సూత్రములు

### #1. నాయకుడు అధికారము చూపడు కాని ప్రభావితం చేయాలి

**యోహాను 10:2-4**

***"ద్వారమున ప్రవేశించువాడు గొఱ్ఱెలకాపరి, అతనికి ద్వారపాలకుడు తలుపు తీయును. గొఱ్ఱెలు అతని స్వరము వినును, అతడు తన సొంత గొఱ్ఱెలను, పేరుపెట్టి పిలిచి, వాటిని వెలుపలికి నడిపించును. మరియు అతడు తన సొంత గొఱ్ఱెలన్నిటిని వెలుపలికి నడిపించునప్పుడెల్లా వాటికి ముందుగా నడుచును; గొఱ్ఱెలు అతని స్వరమెరుగును. గనుక అవి అతనిని వెంబడించును"***

- **నాయకత్వము** ప్రభావితమైనది
  1. నీవు ఇతరులను కార్యము జరిగించుటకు పురికొల్పవలెను.
  2. నీవు నమ్మకాన్ని, గౌరవాన్ని కట్టుకోవడం ద్వారా ప్రభావితం చేయాలి.
  3. నాయకత్వమనేది ఇతరులు నీ సామర్థ్యమును గుర్తించి నిన్ను ఇష్టపూర్వకముగా అనుసరించుట

- **అధికారము** ఇది బలము
  1. నిఘంటువు ప్రకారము అధికారమంటే
     **"ప్రభావితము చేయు శక్తి, లేక అధికారపూరితమైన మాట, ఆలోచన, నిర్ణయము లేక ప్రవర్తన"**
  2. దేవుని యొద్ద నుండి నీకు ఇది ఇవ్వబడెను.
     **"ప్రతివాడు పై అధికారులకు లోబడవలెను, ఏలయనగా దేవుని వలన కలిగినది తప్ప మరి ఏ అధికారము లేదు; ఉన్న అధికారములు దేవుని వలననే నియమింపబడియున్నవి – రోమా13:1**

3. అధికారము గతము నుండి సంపాదింపబడినది, కానీ ప్రస్తుతము నుండి కాదు.

4. అధికారము నీ నిర్ణయాలను అమలు జరిపి, ఆచరణలోనికి తెచ్చును.

- అధికారమును మనము ఎలా ఉపయోగించవలెను.
  - బోధించుట ద్వారా

    **"నీవు హితబోధకు అనుకూలమైన సంగతులను బోధించుము" – తీతు 2:1&15**
  - పరిచర్య జరిగించుము.

    **"బలిమిచేత కాక దేవుని చిత్తప్రకారము ఇష్టపూర్వకముగాను, దుర్లాభాపేక్షతో కాక సిద్ధమనస్సుతోను మీ మధ్యనున్న దేవుని మందను పైవిచారణ చేయుచూ కాయుడి" – 1పేతురు 5:2**

** **నీవు ఎల్లపుడు అధికారము చూపించుచు నడిపించుటకన్న ప్రభావితం చేస్తూ నడిపించుట మంచిది.**

- నీ ప్రభావితము నీవు ఉపయోగించినప్పుడు, ప్రజలు నిన్ను అనుసరించాలని <u>అనుకొందురు</u>.
- అధికారమును చూపిస్తే ప్రజలు నిన్ను అనుసరించవలసి <u>ఉంటుంది</u>.
  - సేవలో ప్రజలను తరచు కోల్పోతావు
  - వ్యతిరేకతను సృష్టిస్తావు

## #2. <u>నాయకులు దర్శనము కలిగి ఉండాలి.</u>

**సామెతలు 29:18 – *"దర్శనము లేనిచోట, లేక దేవోక్తి లేనిచోట, జనులు కట్టు లేక తిరుగుదురు."***

1. నాయకునికి ఎక్కడికి వెళ్ళాలో తెలియాలి.
2. దర్శనము లేకుండా సంఘమునకు గమ్యము లేదు.
   - దర్శనము గురిని చూపించును.
   - దర్శనము సంఘము యొక్క గమ్యములను, ఉద్దేశ్యమును నెరవేర్చును.
3. దర్శనము సేవా గమ్యములను కొలతనిచ్చును
   - ఇది సంపూర్ణము చేయవలసిన పూర్తి గమ్యములను సూచించును.
   - ఏమి అవసరమో, ఎక్కడ వరకు వెళ్ళవలెనో తెలియపరుచును.
     - **దర్శనము యొక్క ఉదాహరణలు**

       1. 12 గదుల నూతన చర్చి భవనము కట్టాలి.
       2. పేద ప్రజలకు భోజనము పెట్టాలనుకోవటం.
       3. క్రైస్తవ స్కూల్ నిర్మించాలి.
       4. 10,000 మంది ప్రజలకు సువార్తతో చేరుకోవాలి.

4. దర్శనము, దేవుడు సంఘము పట్ల కలిగిన గమ్యములను పొందుకొనేటట్లు చేయును.

- దేవుడిచ్చిన దర్శనము, మనము సులభంగా, లేక సొంతముగా పొందుకొనలేము.

  **యోహాను 15:5 – *"నాకు వేరుగా ఉండి మీరు ఏమియు చేయలేరు"***
- సంఘముగా దేవుని నాయకత్వమును వెదకుట అనేది చాలా అవసరము

  **మత్తయి 19:26 – *"ఇది మనుష్యులకు అసాధ్యమేగాని, దేవునికి సమస్తము సాధ్యమే"***

5. సంఘము యొక్క దర్శనము పురికొల్పి, బలోపేతము చేయును

- సభ్యులు వారి దర్శనము తెలియజేసినపుడు వారు కలవాలని అనుకుంటున్నారని అర్థము.
- సభ్యులకు దర్శనము ఏదో ఒకటి చేయాలనే మనస్సు కలిగించును.
- దర్శనము పెద్ద పనిలో పాలివారిగా వుందునట్లు దోహదపడును.

****గమనిక:– <u>దర్శనము అంటే నీ పరిచర్య నీ పరిచర్య ఏమి చెబుతుందో అదికాదు.</u>**

- పరిచర్య నీవు ఏమి చేయాలో చెప్పింది గానీ, ఎక్కడికి వెళ్లాలో కాదు.

## <u>దర్శనమును ఎలా అభివృద్ధి చేయాలి?</u>

**మెట్టు #1 :** దేవుని ప్రత్యక్షత కొరకు, నడిపింపు కొరకు ప్రార్థించు

- దేవుడు నిన్ను సమాజంలోను ప్రపంచములో ఎలా వాడుకుంటారో ఆయనను అడుగు
- దేవుని ఏమి చేయాలో నీవు అడుగు.

**మెట్టు #2 :** ఎక్కువగా లేక **పెద్దగా** ఆలోచించు

- నీవు ఏమి కలిగి వున్నావో దానిలో హద్దు కలిగి ఉండకు.
- దేవుడు నీకు అవసరమైన దానిని యిచ్చునట్లు అనుమతించు

**మెట్టు #3 :** ఇతర నాయకులను కూడా అభివృద్ధి కొరకు కలుపు.

**మెట్టు #4 :** దర్శనమును వ్రాసి దాని నెరవేర్పు కొరకు ఇతర అవకాశములు చూడుము.

- వాటిని గూర్చి ఆలోచించుటకు సమయమును, మరియు ప్రార్థించుటకు సమయమును గడుపుము.
- ఇతరులను నీ దర్శనమునకు సలహాలనిచ్చుటకు అనుసరించుము.

**మెట్టు #5 :** ప్రార్థించి దేవుడు నిన్ను పిలిచిన దర్శనమును ఎన్నుకొనుము.

**మెట్టు #6 :** దర్శనమును సంభాషించుము.

- నాయకులు వారి దర్శనమును ఇతరులలో నిర్మించుట కొరకు, కలుపుకొనుట కొరకు దర్శనమును సంభాషించాలి.
- నాయకునిగా దర్శనమునకు సమర్పించబడిన వానిగా ఉండాలి.

## # 3. <u>నాయకులకు ప్రణాళిక ఉండాలి</u>

**సామెతలు 16:3**

***"నీ పనుల భారము యెహోవా మీద నుంచుము. అప్పుడు నీ ఉద్దేశ్యములు సఫలమగును"***

ఎ. నాయకుడు దర్శనమును ఏలా చేరుకోవాలో దానిని ఆలోచించును.

- ఆలోచన, ప్రణాళిక లేకుండా, దర్శనమును పొందుకొనలేవు.
- ఆలోచనలు, వనరులను, కార్యక్రమముల నెరవేర్పు కొరకు దోహదపడును.
- దర్శనము లేకుండా నాయకుడు ప్రణాళిక సిద్ధం చేయలేడు.

బి. నాయకుడు దేవుని వనరులను దేవుని దర్శనమును సరిచూచును.

- దేవుడు నాయకునికి వనరులను యిచ్చును
- దేవుడు ఇచ్చిన వనరులను సరిగా వినియోగించాలని దేవుడు ఆశించును.
- దేవుడిచ్చిన వనరులకు ప్రతిగా జరిగించాలని దేవుడు ఆశించును.

సి. నాయకుని పని ఏమనగా పనిని ప్రవేశపెట్టుట, పని కొరకు ప్రణాళిక సిద్ధపరచుట.

- నాయకుడు ప్రణాళికను తరచూ పునరుద్ధీకరించాలి.
- మంచి ప్రణాళిక నాయకునికి మంచి నిర్ణయాలు తీసుకొనుటకు సహాయపడును.
- మంచి ప్రణాళిక దేవుని వనరులను వృధా చేయుటను నిరోధించును.

# 4. నాయకులు ప్రజలను అభివృద్ధి చేయును

**లూకా 9:1-2**

***"ఆయన తన పండ్రెండు మంది శిష్యులను పిలిచి, సమస్తమైన దయ్యముల మీద శక్తిని, అధికారమును, రోగములను స్వస్థపరచు వరమును వారికనుగ్రహించి దేవుని రాజ్యము ప్రకటించుటకు, రోగములను స్వస్థపరచుటకును వారినంపెను"***

ఎ. నాయకుడు శిష్యులను తయారుచేయును (**మత్తయి 28:14-20**)

- దేవుని వాక్యము ప్రకటించి బోధింపుము.
- లోబడునట్లు బోధించుము

బి. నాయకులు తర్ఫీదునిచ్చి సేవ కొరకు ఇతరులను సమర్థులుగా చేయును.

- ప్రతివారి ఆత్మీయ వరమును తెలుసుకొని ఉపయోగించుము
- సేవలో పాలి భాగత్వమును ప్రోత్సహించుము.

సి. నాయకులు క్రొత్తవారిని నాయకులుగా అభివృద్ధి చేయును

- వారి సేవ అభివృద్ధి పొందునట్లుగా
- నిరంతర, శాశ్వత సేవగా చేయుట.
- ఎక్కువ నాయకులు, పయము పొందుటకు ఎక్కువ అవకాశములు.

# 5. నాయకులు నెరవేర్పు కొరకు దృష్టి నిలుపుదురు

**రోమా 14:12**

***"మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను"***

ఎ. నాయకదు, గమ్యములు నెరవేర్పును కలిగి ఫలితములను యిచ్చును.

- నాయకుడు తన దర్శనమును మనస్సులో ఉంచుకొనును.
- లభించిన ఫలితాలను బట్టి నాయకుడు తన విజయమును కొలుచుకొనును.

బి. నాయకులు వారు పెట్టిన పెట్టుబడికి తగిన లాభము తిరిగి వచ్చునట్లు చూచును.

- నాయకులు గొప్ప విజయము లభించు చోటునకు వనరులను పంపును.
- నాయకులు ఫలము లేని సేవలను విడిచిపెట్టును.

సి. నాయకులు కార్యక్రమాలు నెరవేర్పులు కాదు అని అర్థం చేసుకొనును.

- నాయకులు వారి సామర్థ్యమును బట్టి సేవలను కొలత వేసుకొనును.
- నాయకులు వారి దర్శనములను అంచనా వేసి, వాటి ప్రభావ కార్యక్రమములను అంచనా వేయును.

## లూకా 10:38-42

**“అంతట వారు ప్రయాణమై పోవుచుండగా, ఆయన యొక గ్రామములో ప్రవేశించెను. మార్త అను ఒక స్త్రీ ఆయనను తన యింట చేర్చుకొనెను. ఆమెకు మరియ అను సహోదరి యుండెను. ఈమె యేసు పాదముల యొద్ద కూర్చుండి, ఆయన బోధ వినుచుండెను. మార్త విస్తారమైన పని పెట్టుకొనుట చేత తొందరపడి, ఆయన యొద్దకు వచ్చి – ప్రభువా, నేను ఒంటరిగా పని చేయుటకు నా సహోదరి నన్ను విడిచిపెట్టి నందున నీకు చింత లేదా? నాకు సహాయము చేయుమని ఆయెతో చెప్పుమనెను. అందుకు ప్రభువు – మార్తా, మార్తా, నీవు అనేకమైన పనులను గూర్చి విచారణ కలిగి తొందరపడుచున్నావు గానీ, అవసరమైనది ఒక్కటే, మరియ ఉత్తమమైన దానిని ఏర్పరచుకొనెను; అది ఆమె యొద్ద నుండి తీసివేయబడదని ఆమెతో చెప్పెను”**

(ఈ లేఖన భాగము మార్త కార్యము కొరకు ఎదుచు చూస్తుందని తెలియజేయుటకు మరియ కార్యము యొక్క నెరవేర్పు కొరకు చూచుచున్నదని తెలియజేయుచున్నది)

# సేవ మరియు దర్శనము

1. **సేవా సమాచారము వ్రాయుము** (ఆయన కొరకు దేవుడు ఎందుకు నిన్ను పిలిచెను)

2. **దర్శన సమాచారము వ్రాయుము** (సేవా గమ్యము దేవుడు నిన్ను పిలిచిన సేవా నెరవేర్పు)

**దర్శన సమాచారము, దర్శన ముగింపు పరిమాణమును కలిపి వ్రాయవలెను.

అధ్యాయము - 2

# బైబిలు నాయకునిగా ఉండుట

## Being a Biblical Leader

***"ద్రాక్షవల్లిని నేను, తీగెలు మీరు ఎవడు నా యందు నిలచియుండునో, నేను ఎవనియందు నిలచి యుండునో వాడు బహుగా ఫలించును. నాకు వేరుగా ఉండి, మీరేమియు చేయలేరు. ఎవడైనను నాయందు నిలచియుండని యెడల వాడు తీగవలె బయట పాడవేయబడి ఎండిపోవును. మనుష్యులు అట్టి వాటిని పోగుచేసి అగ్నిలో పాడవేతురు. అవి కాలిపోవును. నా యందు మీరును మీ యందు నా మాటలును నిలచిన యెడల మీకు ఏది ఇష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును! మీరు బహుగా ఫలించుట వలన నా తండ్రి మహిమ పరచబడును. ఇందువలన మీరు నా శిష్యులగుదురు"***

**యోహాను 15:5,8**

మనం కొంతమందిని నడిపిస్తున్నపుడు, నాయకుడు కొన్ని బైబిల్‌లోని మూల సూత్రాలను ప్రాముఖ్యంగా అవలంభించాలి. ఎందుకంటే యేసుక్రీస్తు వచ్చి అవి మనకు బోధించారు. అయినప్పటికి మనకు అలా చేయాలి అన్న భావన ఎప్పుడూ కలుగదు, మన మార్గముల కంటే దేవుడు చూపించిన మార్గములను అనుసరిస్తే, మనం మంచి బలమైన, సామర్థ్యమైన సేవను కలిగి ఉంటాము. మనం మంచి నాయకత్వం కలిగి వుంటాము. మనం దేవుని మాటపై ఆధారపడకపోతే, మన యొక్క అనుచరులను కూడా మనం తప్పు మార్గాలలో నడిపిస్తాం. ఈ అధ్యాయంలో బలమైన, సమర్థవంతుడైన నాయకులు కలిగి ఉండే 10 బైబిల్‌లోని ధర్మాలను మరియు ఇప్పటి నాయకులు ఎదుర్కొనే పరిస్థితులను మనం చూద్దాం.

## I. పరిచయం

**<u>క్రైస్తవ నాయకుని యొక్క గురి లేక ఉద్దేశ్యము ఏమిటి?</u>**

ఇది **<u>కాదు...</u>** ఎక్కువమంది కలిగివుండుడి కలుపుకొనుట కాదు.

ఇది ......... **<u>క్రీస్తు ఇతరులలో నివసించుట.</u>**

***"నా పిల్లలారా, క్రీస్తు స్వరూపము మీయందేర్పడు వరకు మీ విషయమై మరల నాకు ప్రసవ వేదన కలుగుచున్నది" గలతీయులకు 4:19***

**<u>క్రైస్తవుడైన నాయకునికి మరియు క్రైస్తవుడు కాని నాయకునికి తేడా ఎలా తెలుసుకుంటాం?</u>**

ఆయనకు తెలుసు – ***"నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు!!" (యోహాను 15:5)***

## II. నాయకత్వపు లక్షణాలు : ఒక సమర్థవంతుడైన నాయకుడు ఈ క్రింది 10 లక్షణాలు కలిగి ఉంటాడు :

1. ఒక సమర్థవంతుడైన నాయకుడు .....**<u>దర్శనశక్తి</u>** కలిగినవాడు

   ***"దేవోక్తి లేనియెడల జనులు కట్టులేక తిరుగుదురు" – సామెతలు 29:18***

   - నీవు నీ గురిని నిర్దేశించుకొనవలసిన అవసరత ఉంది.
   - వేరొకరు నీ దర్శనాన్ని చెప్పగలిగే విధంగా నీవు దానిని చెప్పవలెను.

   ఉదాహరణ:– **మోషే** (మండుచున్న పొదలలో నుండి దర్శనాన్ని పొందుకున్నాడు – నిర్గమ.3)

2. ఒక సమర్థవంతుడైన నాయకుడు .....**<u>సేవాదృక్పథం</u>** కలిగినవాడు.

***"కోత విస్తారమే గాని పనివారు కొద్దిగా ఉన్నారు. గనుక తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడని తన శిష్యులతో చెప్పెను" – మత్తయి 9:37–38***

- అవిశ్వాసుల యెడల వారి దృష్టి పెట్టాలి. వారిని చేరుకోవాలి.
- ఇతర విశ్వాసులను శిష్యులను చేయుట కొరకు ఆశపడాలి.

ఉదాహరణ:– **పౌలు** (ఎన్నో సేవా అనుభవాలు కలిగి ఉన్నాడు – అపొస్తలుల కార్యములు)

3. ఒక సమర్థవంతుడైన నాయకుడు .....**<u>ఆశక్తిగలవాడై</u>** ఉండాలి.

***"కావున తలపెట్టుటకు సిద్ధమైన మనస్సు మీలో ఏలాగు కలిగెనో, అలాగే మీ కలిమికొలది సంపూర్తియగునట్లు మీరు ఆ కార్యమును ఇప్పుడు నెరవేర్చుడి" – 2కొరింథీ.8:11***

- నీవు నీ సేవపై ఎంతో భారముకలిగి ఉండాలి.
- నీవు జయము పొందుకొనుటకు సమర్పించుకొనవలెను.

ఉదాహరణ:– **<u>స్తెఫను</u>** (అతను దేవుని పని కొరకు సమర్పించుకొన్నవాడు – అపొస్తలుల కార్యములు)

4. ఒక సమర్థవంతుడైన నాయకుడు .....**<u>ఆత్మపూర్ణుడై</u>** ఉండాలి.

***"అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు. గనుక మీరు యెరూషలేములోను యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను" – అపొస్తలుల కార్యములు 1:8***

- నిన్ను పరిశుద్ధాత్ముడు నడిపిస్తాడు.
- నీ యొక్క శక్తితో సంబంధము కలిగి ఉండాలి.

ఉదాహరణ:– **దానియేలు** (అతని విశ్వాసాన్ని పోగొట్టుకోలేదు – దానియేలు)

5. ఒక సమర్థవంతుడైన నాయకుడు ..... **<u>పరిచారకుడై</u>** ఉండాలి.

***"మీలో అలాగుండకూడదు. మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను! మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడై యుండవలెను" – మత్తయి 20:26,27***

- నాయకుడు తన అనుచరులకు సేవ చేయడానికి పిలువబడినవాడు కాని వారిచేత సేవ చేయించుకొనుటకు కాదు.
- ఒక పరిచారకుడైన నాయకుడు తన అనుచరుల అభివృద్ధికి విజయానికి సహాయం చేయాలి.

ఉదాహరణ:– **<u>యేసుక్రీస్తు</u>** (శిష్యుల పాదాలు కడిగారు – యోహాను 13)

6. ఒక సమర్థవంతుడైన నాయకుడు ..... **<u>దృష్టి</u>** పెట్టేవాడై ఉండాలి.

***"సహోదరులారా, నేనిదివరకే పట్టుకొనియున్నానని తలంచుకొనను. అయితే ఒకటి చేయుచున్నాను. వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటికొరకై వేగిరపడుచు, క్రీస్తుయేసు నందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని గురి యొద్దకే పరుగెత్తుచున్నాను" – ఫిలిప్పీయులకు 3:13–14***

- నీ దర్శనానికి మరియు సేవకు సంబంధములేని ఏ విషయం గురించి మనస్సు పెట్టకు.
- నిన్ను సక్రమమైన మార్గము నుండి దారి తప్పించడానికి సాతానుకి అవకాశం ఇవ్వకు.

ఉదాహరణ:– **నెహెమ్యా** (యెరూషలేము ఆలయాన్ని తిరిగి కట్టించడంపై తన దృష్టి పెట్టాడు – నెహెమ్యా 6)

7. ఒక సమర్థవంతుడైన నాయకుడు ..... **<u>ధైర్యవంతుడై</u>** ఉండాలి.

***"మరియు మోషే యెహోషువను పిలచి – నీవు నిబ్బరము కలిగి ధైర్యముగా నుండుము. యెహోవా ఈ ప్రజలకిచ్చుటకు వారి పితరులతో ప్రమాణము చేసిన దేశమునకు నీవు వీరితో కూడా పోయి దానిని వారికి స్వాధీనపరచవలెను. నీ ముందర నడచువాడు. యెహోవా, ఆయన నీకు తోడైయుండును, ఆయన నిన్ను విడువడు, నిన్ను ఎడబాయడు, భయపడకుము విస్మయమొందకుమని ఇశ్రాయేలీయులందరి ఎదుట అతనితో చెప్పెను" (ద్వితీ.కాం. 31:7,8)***

- నాయకుడు విశ్వాసంతో ముందుకు కొనసాగాలి.
- నాయకుడు మంచి విసయం పొందుకోవాలంటే ఎంతో కష్టపడాలి.
- దేవుడు నీకు తగిన బలమును ఇస్తాడు.

ఉదాహరణ:– **దావీదు** (గొల్యాతుతో యుద్ధము చేసాడు – 1సమూయేలు 17)

8. ఒక సమర్థవంతుడైన నాయకుడు ..... **<u>నమ్మకస్తుడై</u>** ఉండాలి.

***"నీ స్వబుద్ధిని ఆధారము చేసుకొనక, నీ పూర్ణ హృదయముతో యెహోవా యందు నమ్మకముంచుము" సామెతలు 3:5***

- నాయకుడు దేవుని యందు నమ్మకముంచాలి.
- నాయకుడు కష్టాలలో ఉన్నప్పటికీ కూడా దేవుని యందు నమ్మిక యుంచాలి.

ఉదాహరణ:– **అబ్రహాము** (ఇస్సాకుని సమర్పించుకున్నాడు – ఆదికాండము 22)

9. ఒక సమర్థవంతుడైన నాయకుడు ..... **<u>సిద్ధపాటు</u>** కలిగి ఉండాలి.

***"వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాసపడుము. సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము, గద్దించుము, బుద్ధి చెప్పుము" 2తిమోతి 4:2***

- సమర్పించుకొనుటకు మరియు ఆలోచించుటకు సిద్ధపడి ఉండాలి.
- విజయం 1% ఉత్తేజభావం ఉంటే 99% సిద్ధపడటంలో ఉంటుంది.

ఉదాహరణ:– **యోసేపు** (కరువు కాలంలో సిద్ధపడి ఉన్నాడు – ఆదికాండము 41)

10. ఒక సమర్థవంతుడైన నాయకుడు ..... **<u>అనుకూలపరచుకొనేవాడై</u>** ఉండాలి.

***"మనము మేలు చేయుటయందు విసుకక యుందము. మనము అలయక మేలు చేసితిమేని తగిన కాలమందు పంట కోతుము. కాబట్టి మనకు సమయము దొరికిన కొలది అందరి యెడలను, విశేషముగా విశ్వాస గృహమునకు చేరనవారియెడలను మేలు చేయుదము" గలతీయులకు 6:9,10.***

- రోజులను స్వాధీనపరచుకొనుము (ఈరోజు దేవుడు నీకు ఇస్తున్న అవకాశములను అనుకూలపరచుకొనుము)
- ఆ అవకాశముల కొరకు ఎప్పుడూ సిద్ధముగా ఉండు.

ఉదాహరణ:– **ఎస్తేరు** (తన ప్రజలను నాశనము నుండి రక్షించెను – ఎస్తేరు 4)

## II. నాయకత్వం యొక్క సవాలు

***"క్రీస్తునందు సద్భక్తితో బ్రతకనుద్దేశించిన వారందరు హింస పొందుదురు"***

**2తిమోతి 3:12.**

నాయకత్వం కొన్ని సవాలులు కలిగి ఉంటుంది.

ఎ. ఒక్క నాయకుడు మాత్రమే మొదటి స్థానంలో ఉండగలదు.

1. న్యాయ సమన్వితమైన అనుభవం, జ్ఞానం ఉండాలి.
2. నిజాయితీగా ఉండాలి.
3. నిశ్చయపూర్వకంగా ఉండాలి.

బి. ప్రతీసారి అందరూ నీతో ఏకీభవించరు.

1. నీ యొక్క ఆలోచనలను సవాలుగా ఎదుర్కొనుము.
2. ప్రజలు కొన్ని విషయాలపై అనేక ఆలోచనలు కలిగి ఉంటారు.
3. నీ యొక్క నిర్ణయాన్ని ఉద్రేకంగా కాక, కారణాలు చూపి నిరూపించి, నివారించగలిగి ఉండాలి.

సి. యుద్ధంలో జయం పొందటం సులువే కాని యుద్ధాన్ని కోల్పోతాం.

1. నీ యొక్క చిన్ని చిన్ని ఆశల కొరకు నీ జీవిత దర్శనాన్ని కోల్పోకు.
2. నీ యొక్క ప్రాధాన్యతలను ఖచ్చితంగా ఉంచు.
3. బహుముఖ ప్రతిభ కలిగి ఉండు కాని, నీ సిద్ధాంతాలు లేక సూత్రాలను కాపాడు.

# నాయకత్వంపై పరిమితిని తెలుసుకొనుట

**ఆదేశాలు :** మీ యొక్క స్కోరు ఎంతో ఈ క్రింది స్కేల్ ద్వారా చూచుకోండి.

**1 = ఒక్కొక్కసారి  2 = అప్పుడప్పుడు  3 = ఎల్లప్పుడు  4 = సాధారణంగా  5 = ఎల్లప్పుడు**

| విశేషణ పదం | | స్కోరు |
|---|---|---|
| 1. | దర్శన శక్తి కలిగినవాడు | ________ |
| 2. | సేవా దృక్పథం కలిగినవాడు | ________ |
| 3. | దీన మనస్కుడు | ________ |
| 4. | పరిశుద్ధాత్మపూర్ణుడు | ________ |
| 5. | పరిచారకుడు | ________ |
| 6. | దృష్టి పెట్టేవాడు | ________ |
| 7. | ధైర్యవంతుడు | ________ |
| 8. | నమ్మకస్తుడు | ________ |
| 9. | సిద్ధపాటు కలిగినవాడు | ________ |
| 10. | అనుకూలపరచుకొనేవాడు | ________ |
| | **మొత్తం** | ________ |

| మొత్తం మార్కులు | అర్థము |
|---|---|
| 40 + | నీవు బలమైన నాయకత్వపు లక్షణాలు కలిగియున్నావు. దేవుడు నిన్ను బహుగా వాడుకుంటాడు. |
| 30 – 39 | నీవు కొన్ని నాయకత్వపు లక్షణాలు కలిగియున్నావు. కొన్ని ఇంకా నువ్వు అభివృద్ధి చేసుకోవలసి ఉంది. |
| 20–29 | నీవు కొన్ని కొన్ని సమయాలలో మాత్రమే నాయకత్వం కలిగి ఉంటున్నావు. ఇంకా నీవు చాలా విధములుగా అభివృద్ధి చెందవలసి ఉంది. |
| 10 – 19 | నీ యొక్క నాయకత్వపు లక్షణాలు బలహీనంగా ఉన్నది. నీకు కలిగిన తర్ఫీదు మరియు అభివృద్ధి అవసరం. |
| 0 – 9 | నీవు నాయకునిగా ఉండటానికి సరిపోవు. అందుచేత నీవు ఏదైనా తర్ఫీదు పొందాలి. |

**అధ్యాయము - 3**

# నాయకత్వ విధానము

## Leadership Styles

***"మనమందరము విశ్వాస విషయములోను, దేవుని మాటను గూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది, సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగు వరకు ఆయన ఈలాగు నియమించెను"***
**ఎఫెసీయులకు 4:11-12**

ప్రతివాని సామర్థ్యము చొప్పున పరిచర్య కొరకును, క్రీస్తు శరీరమును కట్టుటకును దేవుడు నాయకులను పిలిచెను. మనము వ్యక్తిగతముగా **ఎలా** నడుపుతాము, ఏమైనప్పటికి ఇది వ్యక్తిగత పద్ధతి మరియు సౌలభ్యం మీద ఆధారపడి ఉంటుంది. నాయకులముగా మనము క్రమబద్ధంగా నడిపిస్తూ, నిర్వహిస్తూ, మన వ్యక్తిత్వానికి సరిపోయే విధంగానూ, వరముగలవారముగాను, అనుభవంతో నడిపిస్తాము. కొన్ని పరిస్థితులలో మనము ప్రభావం చూపకయు ఉండవచ్చు. మన నాయకత్వ విధానమును, మరియు ఇతరుల నాయకత్వపు విధానమును అర్థము చేసుకొనుట వలన వివిధ పరిస్థితులలో మన నాయకత్వ సామర్థ్యమును మరింత ప్రభావితంగా ఉండునట్లు సహాయపడును. ఈ అధ్యాంలో నాలుగు ప్రాథమిక నాయకత్వ విధానములను చూచి వీలైనంత ప్రభావితంగా అన్వయించుటకు నేర్చుకుందాము.

## I. నాయకత్వ విధానములు ఏమిటి?

- **"ఎ ఫిష్ అవుట్ ఆఫ్ వాటర్"** అను పుస్తకంలో జార్జి బర్నా గారు నాయకత్వ విధానములు 4 అని వివరించారు

### 1. సూచించే నాయకుడు

- ఇట్టినాయకుడు దర్శనము గలవాడు
- ఇట్టి నాయకుడు ఫలితంపై దృష్టి ఉంచుతాడు, కాని వివరణలు కాదు.

### 2. ప్రణాళిక నాయకుడు

- ఇట్టినాయకుడు సమాచారమును విశ్లేషించి వివిధ విషయములను విశదీకరిస్తాడు.
- ఇట్టి నాయకుడు తన దర్శనమునకు ప్రణాళికలను మెరుగుపరుస్తాడు.

### 3. బృందమును సిద్ధపరచు నాయకుడు

- ఇట్టినాయకుడు తనకు ఇవ్వబడిన పనులకంటే ప్రజలు వారితో బాంధవ్యాలను ఎక్కువగా పట్టించుకుంటాడు.
- ఇట్టి నాయకుడు తన ప్రజలు దర్శనమును నెరవేర్చునట్లు క్రమపరుస్తాడు

### 4. కార్యనిర్వాహకుడు

- ఇట్టినాయకుడు దర్శనము నెరవేర్చుటకు ప్రక్రియను అభివృద్ధి చేస్తాడు.
- ఇట్టి నాయకుడు కొన్ని పద్ధతులను నిర్మించి వాటి ప్రతిఫలమును గమనిస్తాడు.

## II. నాయకత్వపు విధానమును నిర్ధారించుట

# నీ నాయకత్వ విధానముఏమిటి?

నాయకత్వ ప్రవర్తనకు సంబంధించి ఈ క్రింద కొన్ని వాగ్మూలములు ఇవ్వబడినవి. ప్రతిదానిని జాగ్రత్తగా చదివి ఇక్కడ ఇవ్వబడిన కాలమానమును ఉపయోగించి నీ స్థాయి ఏమిటో తెలుసుకో. సాధ్యమైనంత నిజముగా బేరీజు చేసుకొనండి.

| ఎప్పుడూ లేదు | అరుదుగా | కొన్నిసార్లు | ఎక్కువగా | సాధారణంగా | అన్నిసార్లు |
|---|---|---|---|---|---|
| 0 | 1 | 2 | 3 | 4 | 5 |

1. __________ నిర్ణయము తీసుకొనుటలో నా బృందం వారిని ప్రోత్సహించి, వారి ఆలోచనలు, సూచనలు అమలు చేస్తాను.
2. __________ లక్ష్యమును సంపూర్తి చేయటం కంటే ప్రాముఖ్యమైనది లేదు.
3. __________ గౌరవించుట, ప్రజలకు విలువనిచ్చుట నా ప్రథమ కర్తవ్యం
4. __________ ఎంచుకున్న పని సమయమునకు పూర్తగునట్లుగా చూచుటకు గమనిస్తాను.
5. __________ నూతన కార్యములు చేయు వారికి తర్ఫీదు ఇచ్చుటను ఆస్వాదిస్తాను.
6. __________ పని ఎంత సవాలు విసిరేదైతే అంత ఎక్కువ ఆస్వాదిస్తాను.
7. __________ ఇతరులు వారి పనికి సృజనాత్మకంగా ఉండునట్లు ప్రోత్సహిస్తాను.
8. __________ జటిలమైన పని ముగింపునకు వచ్చినప్పుడు ప్రతి వివరణ నమోదు చేస్తాను.
9. __________ తర్ఫీదు నిమిత్తమైన, పత్రికలు, పుస్తకములు, దినచర్య పుస్తకాలు చదువుటను ఆస్వాదిస్తాను.
10. __________ అనేక పనులు ఒకేసారి చేయుట నాకు సులువుగా ఉంటుంది.
11. __________ ఇతరుల తప్పులు సరిదిద్దేటప్పుడు, బాంధవ్యాలు నశిస్తాయేమోనని బాధపడతాను.
12. __________ సమర్థతతో నా సమయమును నియంత్రిస్తాను.
13. __________ నా క్రింద ఉన్నవారి జటిలమైన పనిలోని చిక్కులను వివరించడాన్ని ఆస్వాదిస్తాను.
14. __________ పెద్ద పనులను నిర్వహించగల చిన్న పనులుగా విడగొట్టడమునాకున్న రెండవ స్వభావము.
15. __________ గొప్ప బృందాన్ని కట్టుటకంటే ప్రాముఖ్యమైనది ఏమీ లేదు.
16. __________ సమస్యలను విశ్లేషించుటను ఆస్వాదిస్తాను.
17. __________ వ్యక్తుల పరిధులను గౌరవిస్తాను.
18. __________ పరిచర్యకు సంబందించిన పుస్తకాలు, సాహిత్యం చదువుటను ఆస్వాదించి, నేర్చుకున్న క్రొత్త పద్ధతులను అమలు చేస్తాను.
19. __________ ఇతరులు వారి పనిని మరియు ప్రవర్తనను వృద్ధి చేసుకొనునట్లుగా సలహాలు ఇవ్వటం నా రెండవ స్వభావము.
20. కార్యములు చేయుటకు ఆలోచించి, నడిపించుట నాకు ఆనందము.


## మార్కుల విభాగము

ప్రశ్న పత్రమును పూర్తిచేసిన తరువాత, జవాబులను ఈ క్రింది ఖాళీలలో పూర్తి చేయుము.

| **ప్రజలు** | | **పని** | |
|---|---|---|---|
| **ప్రశ్న** | | **ప్రశ్న** | |
| 1. | ________ | 2. | ________ |
| 3. | ________ | 4. | ________ |
| 5. | ________ | 6. | ________ |
| 7. | ________ | 8. | ________ |
| 9. | ________ | 10. | ________ |
| 11. | ________ | 12. | ________ |
| 13. | ________ | 14. | ________ |
| 15. | ________ | 16. | ________ |
| 17. | ________ | 18. | ________ |
| 19. | ________ | 20. | ________ |
| మొత్తం | ________ | మొత్తం | ________ |
| (10తో భాగించి 2తో గుణించండి) | | (10తో భాగించి 2తో గుణించండి) | |
| మార్కులు | ________ | మార్కులు | ________ |

## ఫలితముల పట్టిక

ఈ క్రింది పట్టిక మీ మార్కులు  ఎన్నుకొని, కుడివైపున వ్యక్తుల........... చుక్కపెట్టి, పనుల కొరకైన స్కోరును ఈ పట్టిక క్రింది భాగములో చుక్కపెట్టి ఈ రెండు కలుసుకొనునట్లు తిన్నని గీతలు గీయుట. ఈ రెండు గీతలు కలిసే చోటు నీ యొక్క నాయకత్వ లక్షణము.



## III. నాయకత్వ విధానాలను అన్వయించుట

1. జార్జి బర్నాగారి ప్రకారం, ప్రతి నాయకుడు ఏదో ఒక విధానంలో శాసిస్తూవుంటాడు. ఏమైనప్పటికి నాయకులందరూ ప్రతి విధానం గూర్చి తెలుసుకొని ఉంటారు.

2. ఇతర నాయకత్వ విధానాలు కలిగిన నాయకులను నీ చుట్టూ కలిగివుండు.
   - వారు నీకు పూర్తి సంపూర్ణత ఇస్తారు.
   - నీవు చూడని వాటిని వారు చూస్తారు.

   ***"ఆలోచన చెప్పువారు లేనిచోట ఉద్దేశములు వ్యర్థమగును. ఆలోచన చెప్పువారు బహుమంది యున్నయెడల ఉద్దేశములు దృఢపడును" – సామెతలు 15:22***

3. నీ బలహీనతల నుండి కాక నీ బలముతో నడిపించు

   ***"మన కనుగ్రహింపబడిన కృప చొప్పున వెవ్వేరు కృపావరములు కలిగినవారమై యున్నాము గనుక, ప్రవచనవరమైతే విశ్వాస పరిమాణము చొప్పున ప్రవచింతము; పరిచర్యయైతే పరిచర్యలోను, బోధించువాడైతే బోధించుడలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పని కలిగియుందము. పంచిపెట్టువాడు శుద్ధ మనస్సుతోను, పైవిచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగింపవలెను" – రోమా 12:6–8.***

4. పరిస్థితులకు అనుగుణంగా నాయకత్వమును అర్థం చేసుకో
   - నీవు దిట్ట అయిన నాయకత్వ విధానం **అన్ని** పరిస్థితులలో ప్రభావవంతంగా పనిచేయదు.
   - ఇవ్వబడిన పరిస్థితికి ఏవిధమైన నాయకత్వ విధానం ప్రభావము పనిచేస్తుందో నిర్ణయించు.

     ఉదాహరణలు:–

     1. పరిచర్యకు ఒక నూతన గమనమును ఏర్పరచుట – **సూచించే నాయకత్వం** (పని అవసరమైనప్పుడు)
     2. నీ పరిచర్యకు ప్రణాళికలను అభివృద్ధి చేయుట – **ప్రణాళిక నాయకత్వం** (విశ్లేషణ, ప్రణాళిక అవసరమైనప్పుడు)
     3. మీ పరిచర్యతో సమస్యలను పరిష్కరించుట – **బృందమును సిద్ధపరచు నాయకత్వం** (ప్రజలతో పనిచేయుట అవసరమైనప్పుడు)
     4. పరిచర్యలో పరిజ్ఞానమును ఉపయోగించుట – **కార్యనిర్వాహక నాయకత్వం** (పద్ధతి, ప్రక్రియలు అవసరమైనప్పుడు)

   - మీ బృందములోని మరొక నాయకుని అత్యంత ప్రభావవంతమైన నాయకత్వ విధానంతో వెళ్ళనివ్వండి.
     - అంతిమ అధికారం నీవే కలిగియుండు
     - నీ బృందంలోని వేరొక నాయకునికి పనిని నీవే అప్పగించుము

5. పరిస్థితులకు భిన్నమైన నాయకత్వ విధానం అనుసరించుట కొన్ని ఫలితాలను ఇస్తుంది.
   - నీ నాయకత్వం ఎదిరింపబడవచ్చు
   - నీ విశ్వాస్యత చెరిగిపోవచ్చు
   - అవసరంలేని పోరాటం కలుగవచ్చు
   - పరిచర్య ఇబ్బందిలో పడవచ్చు

# నాయకత్వ విధాన అభ్యాసము

ఉపదేశములు: ఈ క్రింద ఎడమవైపు ఇవ్వబడిన పరిస్థితులకు సరిపోయే నాయకత్వ విధానములను వ్రాయుము (దిశానిర్దేశకుడు, ప్రణాళిక, బృందము, కార్యనిర్వాహకుడు)

**పరిస్థితి** **ఉపయోగించవలసిన నాయకత్వ విధానం**

| పరిస్థితి | ఉపయోగించవలసిన నాయకత్వ విధానం |
|---|---|
| 1. నీ సంఘమునకు ఒక కంప్యూటర్ ఇవ్వబడినది. దానిని ఏ విధంగా శ్రేష్టముగా ఉపయోగించగలవు | |
| 2. జైలు పరిచర్యను ప్రారంభించుచున్నావు. ఇతర పనులకై ఉన్న డబ్బులను దీనికి వినియోగించకూడదు | |
| 3. నీ ఆరాధనా బృందంవారు వారి నాయకునిపై ఫిర్యాదులను తీసుకొని నీ యొద్దకు వచ్చారు | |
| 4. నీ సమాజంలో మరియెక్కువగా వ్యాపించాలని నీకు తెలుసు కాని ఎలా చెయ్యాలో నీకు ఖచ్చితంగా తెలియదు | |
| 5. మీ పట్టణమునకు అవతలివైపునకు నీ సంఘమును ఒక కొత్త పెద్ద చోటుకు మార్చాలని అనుకుంటున్నావు | |
| 6. ఆరాధన గూర్చి కొంతమంది ఫిర్యాదు చేసారు. ఏదైనా కొత్తగా చెయ్యాలని కోరారు. | |
| 7. మీ పిల్లల పరిచర్య లక్ష్యములను నెరవేర్చలేకపోతుంది. పిల్లల సంఖ్య తగ్గిపోతుంది | |
| 8. దగ్గరలోవున్న నూతన చర్చికి నీ చర్చి నుండి ప్రజలు వెళ్ళిపోతున్నారు | |
| 9. పట్టణంలోని వేరే చర్చివారు వారి కార్యక్రమములను నీ చర్చిలో నిర్వహించుకుంటామని అడిగారు | |
| 10. మీ సంఘంలో వ్యర్థమైన మాటలు చెప్పుకొనుట ఒక సమస్యగా ఉంది. | |

**అధ్యాయము - 4**

# నాయకులను వృద్ధి చేయుట

## Developing Leaders

**అందుకు యెహోవా మోషేతో ఇట్లనెను, "నూను కుమారుడైన యెహోషువ ఆత్మను పొందినవాడు. నీవు అతని తీసికొని అతనిమీద నీ చెయ్యి యుంచి, ఇశ్రాయేలీయుల సర్వ సమాజము అతని మాట వినునట్లు అతని మీద నీ ఘనతలో కొంత ఉంచుము"**
**సంఖ్యాకాండము 27:28-20**

సంఘము మరియు పరిచర్య నాయకత్వంలో ప్రభువు మనలను పిలిచిన పనిని పూర్తి చేయుటకు పెద్ద బాధ్యతను కలిగియుందురు. తరచుగా ప్రభావవంతముగా నడిపించవలెను. అంటే నాయకుడు అన్ని విషయములలో పాలిభాగస్థుడుగా ఉండవలెను అని భావించెదరు. కాని వాస్తవము ఏదనగా, ఆ విధముగా కాదు, మనము ప్రతి మీటింగును, ప్రతి పనిని మరియు ప్రతి నిర్ణయమును చేయలేము. నాయకునిగా మన గమ్యములను చేరుకొనవలెనంటే మనము సామర్థ్యము కలిగినవారిని సహకారులను గుర్తించవలెను. అనగా మన గమ్యం మరియు అధికారంతో నాయకులను గుర్తించవలెను. మరియు వారు దాని ప్రకారంగా నడిపించి మరియు పని చేయగలరు. మోషే యెహోషువ మీద చేతులుంచి ఏవిధముగా చేసెనో మీరు కూడా "ఆత్మలో" నాయకులుగా వున్న వారిని గుర్తించవలెను మరియు మన తరపున పనులు నిర్వర్తించుటకు, మీ అధికారంతో ఆజ్ఞాపించవలెను. ఈ అధ్యాయములో నాయకుడు ఎవరు? నాయకుని తయారు చేయవలసిన ప్రాముఖ్యత మరియు ఎలాగు నాయకులను గుర్తించి, తీర్చి దిద్దుట ఎలాగో వివరించబడినది.

### 1. నాయకుడు ఎవరు?

*బైబిల్ ప్రకారము, నాయకుడు...*

1. క్రీస్తులో ఆమె/అతడు గుర్తింపును తెలుసుకొనుట (**2కొరింథీ. 5:15-21**)
   - ఎ. మనమందరం క్రీస్తులో పరిచారకులం అని నాయకునికి తెలుసు (**1పేతురు 2:9**)
   - బి. ఆయన శక్తితో మనలను బలపరచెను (**ఎఫెసీ. 1:18-20; 3:14-20**)
   - సి. క్రీస్తు శరీరంలో మనమందరం సమానమైన ప్రాముఖ్యం గలవారము (**1కొరింథీ. 12:27**)

2. ఆత్మీయ వరములను గ్రహించుట
   - ఎ. ప్రతి ఒక్కరికి ఆయన ఆత్మీయ వరము(లు) ఇచ్చెను (**1కొరింథీ. 12:7**)
   - బి. మన వరములను ఉపయోగించుటకు మనము పిలువబడితిమి (**ఎఫెసీ. 4:11-13**)
   - సి. ఇతరులు కూడా వారి వరములను పొందుట మరియు ఉపయోగించుటలో నాయకుడు బద్ధుడై వుండవలెను (**2తిమోతి 2:2**)

3. వారి పని ఉప్పు మరియు వెలుగుగా వుండుట అని గ్రహించుట (**మత్తయి 5:13-16**)
   - ఎ. సంస్కృతిలో మనము ప్రభావితం చేయువారిగా వుండవలెను (**1కొలస్సీ. 4:5-6**)
   - బి. మనము మాదిరులుగా వుండాలి (**థెస్సలోని. 1:7**)
   - సి. మనము రాయబారులము (**2కొరింథీ. 5:20**)

4. సువార్తను వ్యాప్తి చేయుటకు సమర్పించుకొని (అ.కా. 1:8) మరియు క్రీస్తు కొరకు శిష్యులను తయారు చేయవలెను (**మత్తయి 28:19**)

## 2. ఇతర నాయకులను సిద్ధపరచుట ఎందుకు ప్రాముఖ్యము?

1. ఈ విధముగా దేవుని రాజ్యము అభివృద్ధి అగును.

- యేసు ఆయన శిష్యుల ద్వారా విస్తరించు పరిచర్య నియమములను బోధించెను/నేర్పించెను
  - భూమి మీద ఆయన సంఘమును నెలకొల్పే నాయకులను యేసు ఏర్పాటుచేసుకొనెను
  - యేసు వారిని సిద్ధపరచి మరియు శిష్యులుగా చేసెను.
  - ***"మీరు సర్వలోకమునకు వెళ్ళి శిష్యులను చేయుడి అని చెప్పెను" – మత్తయి 28:19***

- యేసు తనే స్వయంగా సంగములు నిర్మించలేదు / కట్టలేదు.

  ***"తండ్రి నన్ను పంపిన ప్రకారం, నేను మిమ్మును పంపుచున్నాను" – యోహాను 20:21***
  - పౌలు అనేక మిషనరీ ప్రయాణములు చేసెను
  - ఇతర శిష్యులు మరియు విశ్వాసులు సంఘములు స్థాపించిరి.

- సంఘం ఏక శరీరం, మరియు ప్రతి ఒక్కరు వారి పాత్రను పోషించాలి.

  ***ఇప్పుడు మీరు క్రీస్తు శరీరమై వున్నారు, మరియు ప్రతి ఒక్కరూ అందులో భాగమైయున్నారు – 1కొరింథీ. 12:27.***

2. అది మీ పరిచర్యలు విస్తరించును

- అది నీ పరిచర్యను అనేకమంద్రి ప్రజలకు చేయునట్లు సహాయపడుట.
  - నీ పరిచర్య అనేకమంది ప్రజలను ప్రభావితం చేయును
  - నీ పరిచర్య ముందుకు కొనసాగగలదు.

- తక్కువ పని మరియు సమయంలో ఎక్కువ చేయుటకు అది సహాయపడును.
  - నీవు అన్నిచోట్ల వుండనవసరం లేదు.
  - నీవు అన్నిటిని ఎల్లవేళలా చేయలేవు.

    ***"అప్పుడు పంద్రెండుగురు అపొస్తలులు తమ యొద్దకు శిష్యుల సమూహమును మేము దేవుని వాక్యము బోధించుట మాని, ఆహారము వంచిపెట్టుట, యుక్తము కాదు" – అ.కార్య. 6:2***

- నీవు చూడలేని, చేయలేని ఇతర అవకాశములకు మార్గమును తెరుచుటకు.
  - ఇతర నాయకులు ఇతర వరములను పంచుకొనెదరు.
  - ఇతర కార్యభారం మరియు అభిరుచులను ఇతర నాయకులు కలిగియుందురు.

3. నీ సంఘంలో పరిశుద్ధాత్మ పనిని అది బలపరచును.

- పరిశుద్ధాత్ముడు పాస్టర్స్/సేవకులు ద్వారా మాత్రమేగాక అందరి ద్వారా పనిచేయుట
  - విశ్వాసులందరికీ మనము యాజకత్వమై యున్నాము.

    ***"ఏలాగనగా, యూదులమైనను, గ్రీసు దేశస్థులమైనను, దాసులమైనను, స్వతంత్రులమైనను, మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్క ఆత్మను పానము చేసినవారమైతిమి" – 1కొరింథీ. 12:13***

- పరిశుద్ధాత్ముడు విశ్వాసులందరిని శక్తి నొందించును.

  **"అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు. గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకు నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను" – అ.కార్య.1:8**

4. పరిచర్య యొక్క విజయం మరియు విఫలం అయినది. నాయకుడు మరియు పరిశుద్ధాత్మ మీద ఆధారపడియున్నది.

- బలమైన నాయకత్వం వలననే పరిచర్య సఫలం కాదు.
  - మంచి నాయకులు బలహీనులై, సేవకులను పునరుద్ధరించెదను.
  - చెడ్డ నాయకులు విజయవంతమైన సేవకులు నాశనం చేయును.
- పరిశుద్ధాత్మ మన మూలమునకు శక్తియైయున్నది.
  - మనము విత్తనము మాత్రమే విత్తువారము.

    ***"కాబట్టి వృద్ధి కలుగజేయు దేవునిలోనేగాని, నాటువానిలోనైనను నీళ్లు పోయువానిలోనైనను ఏమియు లేదు" – కొరింథీ.3:7***

  - మనకు శక్తి దేవుని నుండి, పరిశుద్ధాత్మ నుండి వచ్చును.

    ***"ఎవడు నాయందు నిలిచియుండునో, నేను వానియందు నిలిచి యుందును. వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు" – యోహాను 15:5***

## 4. ఇతర నాయకులను నీవు ఎలాగు గుర్తించెదవు?

1. బలమైన నాయకుల లక్షణాలు

- శౌశీల్యము కలిగిన ప్రజలు

  ***"అధ్యక్షుడగువాడు నిందారహితుడును, ఏకపత్నీ పురుషుడును, మితానుభవుడును, స్వస్థబుద్ధి గలవాడును, మర్యాదస్థుడును, అతిథి ప్రియుడును, బోధింపతగినవాడునైయుండి, మద్యపానియు, కొట్టువాడునుకాక, సాత్వికుడును, జగడమాడనివాడును, ధనాపేక్ష లేనివాడునై..." – 1తిమోతి 3:2-3***

- విశ్వాసం గల ప్రజలు.

  ***"మరియు అతడు నిందపాలై అపవాది ఉరిలో పడిపోకుండునట్లు సంఘమునకు వెలుపటి వారిచేత మంచి సాక్ష్యము పొందినవాడై యుండవలెను" – 1తిమోతి 3:7***

  ***"విశ్వాస మర్మమును పవిత్రమైన మనస్సాక్షితో గైకొనువారై యుండవలెను" – 1తిమోతి 3:9***

- సంపూర్ణ ఆత్మ గల ప్రజలు

  ***"కాబట్టి సహోదరులారా, ఆత్మతోను జ్ఞానముతోను నిండుకొని మంచిపేరు పొందిన యేడుగురు మనుష్యులను మీలో ఏర్పరచుకొనుడి" – అ.కార్య.6:3***

2. బైబిల్‌లో వ్రాయబడనటువంటి నాయకుల లక్షణాలు

- విద్య
- సామాజిక స్థాయి
- అనుభవము

** ఇవి నేర్చుకోవలసిన మంచి విషయాలు కాని ఇవి మాత్రం ప్రాథమిక లక్షణాలుగా **ఉండకూడదు.**

3. నాయకులు ఎన్నుకొనుట

- ఆసక్తిగల ప్రజలను ఎన్నుకొనుట
- తర్ఫీదు అవ్వగల ప్రజలను ఎన్నుకోవాలి.
- అవసరమైన ఆత్మీయ వరములు పొందగల ప్రజలను ఎన్నుకోవాలి.

## 5. ఇతర నాయకులను నీవు ఎలాగు సిద్ధపరచుదువు (మత్తయి 10వ అధ్యా. చూడుము)

**మెట్టు #1 : వారిని శిష్యులుగా చేయును.**

- వారానికి
- మాటలు మరియు క్రియలలో ప్రోత్సహించుట
- విశ్వాసమును కట్టుట
- సిద్ధపరచుట (నాయకత్వపు తర్ఫీదు)

**మెట్టు #2 : వారికి బాధ్యతను అప్పగించు (మత్తయి 10:1)**

- నడిపించుటకు/నిర్వహించుటకు ఏదైనా పనిని అప్పగించు
- వారు పనిని పూర్తిచేయుటకు బలపరచు
- వారి ఆత్మ విశ్వాసమును బలపరచు

**మెట్టు #3 : నీ యొక్క అంచనాలను వారితో సంభాషించు (మత్తయి 10:6-8,16)**

- స్పష్ట నిర్దేశాలను ఏర్పరచి, నాయకత్వ ప్రణాళికలు వృద్ధిచేయుటకు సహాయం చేయుము.
- సూచనలను మరియు సలహాలను సూచించు

**మెట్టు #4 : వారిని లెక్క అప్పజెప్పు బాధ్యులుగా చేయు (మత్తయి 10:32-33)**

- వారి లక్ష్యములను చేరుదురని ఆశించు.
- సమస్యలు వచ్చినట్లయితే, నీవు పూనుకొని సరిచేయక వారినే సరిచేసుకొను అవకాశం ఇవ్వు.
  - అవసరమైన సలహాలు ఇవ్వు.
  - వారి పరిష్కారం నీకు తెలియజేయనివ్వు.

**మెట్టు #5 : దశలవారిగా వారి అభివృద్ధిని సమీక్షించు**

- సంబంధిత విషయాలను చర్చించుటకు క్రమంగా కలువ వలెను.
- వారిని విడిచిపెట్టుటకు నిర్లక్ష్యం చేయుటగాని చేయకు
- వారు విజయం సాధించుటకు, నేర్చుటకు నీవు సహాయం చేయుటకు ఆసక్తిని కలదు అని తెలియపరచు.

**మెట్టు #6 : పరిచర్యలోనికి వారిని విడిచిపెట్టు**

- వారు సిద్ధపడి తప్పుదు; వారిని విడిచిపెట్టు, నిలుపుదల చేయవద్దు.
- వారు పరిచర్యను నడిపించుటకు అవకాశం ఇవ్వు.
- పరిచర్య కొరకు వారిని ఆజ్ఞాపించి పంపుము.

# నాయకులను వృద్ధి చేయుట

పరిచర్య నాయకుల స్థానంలో ఆత్మీయ వరములు మరియు అవసరమైన తలాంతులను వ్రాయుము

| **పరిచర్య స్థానం** | **ఆత్మీయ వరములు**** | **తలాంతులు/అనుభవం** |
|---|---|---|
| 1. పాస్టర్/సేవకుడు/కాపరి | | |
| 2. ఆరాధన నాయకుడు | | |
| 3. చిన్న పిల్లల పరిచర్య నాయకులు | | |
| 4. యౌవనస్థుల పరిచర్య నాయకులు | | |
| 5. పెద్దలు | | |
| 6. బోధకులు | | |
| 7. సువార్తికుడు | | |
| 8. మిషనరీ | | |
| 9. అకౌంటెంట్ | | |
| 10. ప్రార్థన పరచర్య నాయకులు | | |

ఆత్మీయ వరములు పేజీలను చూడుడి 37–38

అధ్యాయము - 5

# ఆత్మీయ వరములు

## Spiritual Gifts

***"అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది. అయినను వీటన్నిటిని ఆ ఆత్మయొక్కడే తన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకముగా వంచి యిచ్చుచు కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు"***

**1కొరింథీ. 12:7,11**

క్రీస్తు శరీరమును కట్టుటకు ప్రతి క్రైస్తవునికి ఆత్మీయ వరము అనుగ్రహింపబడెనని బైబిలు చెప్పుచున్నది. ఆత్మీయ వరములు అనగా అర్థమేమిటి? అది మనకున్న సామర్థ్యములు మరియు నిపుణతలువింటివేనా? అది ఎప్పుడు ఎలా ఉపయోగించాలో మనకు ఎలా తెలుసు? సంఘములో చాలామంది క్రైస్తవులు వారి పనిని అర్థం చేసుకొనుటకు సాధారణంగా అడిగే ప్రశ్నలు. నాయకుడుగా నీ యొక్క నైపుణ్యతను మాత్రమేగాక ఇతరులలో ఉన్న నైపుణ్యతను కూడా గుర్తించుట చాలా అవసరము, ఇలా చేయుట ద్వారా వారిని అనుకూలమైన స్థలములో పెట్టి వారికి పరిచర్యలో తగిన సామర్థ్యతను చూడగలవు. ఈ అధ్యాయములో ఆత్మీయ వరములు అనగానేమి? అవి ఎందుకు ప్రాముఖ్యము? అవి దేవుని రాజ్య ప్రభావితానికి ఏవిధముగా ఉపయోగము? ఒకరి ఆత్మీయ వరమేమిటి నిర్ధారించు. ఉదాహరణ పట్టికను కూడా మీరు పూర్తిచేసి, మీ ఆత్మీయ వరమును గుర్తించవచ్చును.

## I. ఆత్మీయ వరములు అనగానేమి?

- ఆత్మీయ వరములు, క్రీస్తు అనుచరులను సేవలో బలపరచుటకు పరిశుద్ధాత్మునిచేత ఇవ్వబడిన సామర్థ్యతలు.
  1. ఈ వరములు అందరి ప్రయోజనము కొరకు ఇవ్వబడినవి
     ***"అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికి, ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది"* – 1కొరింథీ. 12:7**
  2. ఈ వరములు పరివుద్ధాత్మచేత నిర్ధారించి ఇవ్వబడినవి.
     ***"ఆత్మయొకడే తన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకముగా వంచియిచ్చుచున్నాడు"* – 1కొరింథీ. 12:11**
  3. ఈ వరములు అవసరతను బట్టి ఇవ్వవడినవి.
- ఆత్మీయ వరములు మూడు ముఖ్య భాగములుగా ఉన్నవి
  1. **సేవ వరములు** – "ఆఫీసు" పిలువబడిన మాదిరిగా
  2. **ప్రయోగాత్మ వరములు** – ఇతరులకు సేవ చేయుట
  3. **ఆనంద వరములు** – ఆత్మీయ శక్తుల ప్రభావము
- బైబిలులో 21 నిర్ధిష్ట వరములు ఉన్నవి

### 1. పరిచర్యలేక సేవ

- అపోస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు, ఉపదేశకులు
  ***"పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని, అపోస్తలులుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులుగాను, కొందరిని కాపరులుగాను ఉపదేశకులుగాను నియమించెను"* – ఎఫెసీ. 4:11**

### 2. ప్రయోగాత్మకము

- పరిచర్య, పురికొల్పుట, ఇచ్చుట, నాయకత్వము, జాలి, సహాయములు, కార్య నిర్వాహకము

  ***"మనకనుగ్రహింపబడిన కృప చొప్పున వేర్వేరు కృపావరములు కలిగినవారమై యున్నాము. గనుక ప్రవచనవరమైతే విశ్వాస పరిమాణము చొప్పున ప్రవచింతము, పరిచర్యయైతే పరిచర్యలోను, బోధించువాడైతే బోధించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పని కలిగి యుందము. పంచిపెట్టువాడు శుద్ధ మనస్సుతోను, పై విచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోనూ పని జరిగించవలెను"*** **– రోమా 12:7–8**

  ***"మరియు దేవుడు సంఘములో కొందరిని అపోస్తలులనుగాను, పిమ్మట కొందరిని ప్రవక్తలుగాను, పిమ్మట కొందరిని బోధకులుగాను, అటు పిమ్మట కొందరిని అద్భుతములు చేయువారినిగాను తరువాత కొందరిని ఉపకారములు చేయువారినిగాను, కొందరిని ప్రభుత్వములు చేయువారినిగాను, కొందరిని నానాభాషలు మాటలాడువారినిగాను నియమించెను"*** **– 1కొరింథీ. 12:28**

### 3. ఆనంద వరములు

- జ్ఞానము, తెలివి, వివేచన, ప్రవచనము, భాషలు, అనువాదము, విశ్వాసము, స్వస్థత, అద్భుతములు

  ***"ఏలయనగా, ఒకనికి ఆత్మమూలముగా బుద్ధి వాక్యమును మరియొకనికి ఆ ఆత్మననుసరించిన జ్ఞానవాక్యమును మరియొకనికి ఆ ఆత్మవలననే విశ్వాసమును మరియొకనికి ఆ ఒక్క ఆత్మ వలననే స్వస్థపరచు వరములను మరియొకనికి అద్భుత కార్యములను చేయు శక్తియు మరియొకనికి ప్రవచన వరమును, మరియొకనికి ఆత్మల వివేచనయు మరియొకనికి నానావిధభాషలును, మరియొకనికి భాషల అర్థము చెప్పు శక్తియు అనుగ్రహింపబడియున్నది"***
  **– 1కొరింథీ. 12:8–10**

| |
|---|
| **ఇంకా ఇతర ఆత్మీయ వరములు బైబిలునందు పొందుపర్చబడ్డాయి. అయితే ఇవి మాత్రం స్పష్టముగా క్రొత్త నిబంధనలో ఎక్కువగా గుర్తించబడ్డాయి. |

## II. ఆత్మీయ వరముల అవసరత ఏమి?

- దేవుని వాగ్దానము ఆయన ఆలోచన మానవుని పట్ల నెరవేరుట కొరకు

  ***"ప్రతి మంచి విషయములోను, తన చిత్తప్రకారము చేయుటకు మిమ్మును స్థిరపరచునుగాక"*** **– హెబ్రీ. 13:20–21**

- దేవుని ప్రజలను సేవచేసే పనికి సిద్ధపరచుట

  ***"క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును"*** **– ఎఫెసీ. 4:12**

- ఆత్మీయ పరిణితిని పొందుకొనుటకు
  ***"మనమందరము విశ్వాస విషయములోను, దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది, సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగుదుము" – ఎఫెసీ. 4:13***

- క్రీస్తు శరీరమును ఐక్యపరచుట
  ***"అటువలె మీరు క్రీస్తు యొక్క శరీరమై యుండి వేరువేరుగా అవయవములై యున్నారు" – ఎఫెసీ. 12:27***

## III. ఆత్మీయ వరము ఏవిధముగా ఉపయోగపడి అన్వయించబడును?

- సంఘమును కట్టుటకు
  ***"మీరు ఆత్మసంబంధమైన వరముల విషయములో ఆసక్తి గలవారు గనుక సంఘమునకు క్షేమాభివృద్ధి కలుగు నిమిత్తము అవి మాకు విస్తరించునట్లు ప్రయత్నము చేయుడి" – 1కొరింథీ. 14:12***

- ఇతరులకు సేవ చేయుటకు
  ***"దేవుని నానావిధములైన కృప విషయమై మంచి గృహనిర్వాహకులుగా ఉండి యొక్కొక్కడు కృపావరము పొందిన కొలది యొకనికొకడు ఉపచారము చేయుడి' – 1పేతురు 4:10***

- దేవుని మహిమపరచుటకు
  ***"ఒకడు బోధించిన యెడల దైవోక్తులను బోధించినట్లు బోధించవలెను ఒకడు ఉపచారము చేసిన యెడల దేవుడు అనుగ్రహించు సామర్థ్యము నొంది చేయవలెను' –1పేతురు 4:11***

- దేవుని వైఖరిని ప్రత్యక్షపరచుటకు
  ***"అయితే ఆత్మఫలమేదనగా ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము" – గలతీ 5:22***

**<u>పౌలు 2 హెచ్చరికలను ఇచ్చెను</u>**

- అవి అశ్రద్ధ చేయకూడదు
  ***"ప్రవచనమూలమున నీకనుగ్రహింపబడి నీలో ఉన్న వరమును అలక్ష్యము చేయకుము" – 1తిమోతి 4:14***

- క్రమమైన ఆధునీకరణ
  ***"సమస్తమును క్రమముగాను మర్యాదగాను జరుగనియ్యుడి" – 1కొరింథీ. 14:40***

## IV. ఆత్మీయ వరము యొక్క పని

- ఇది ఏమిటి?
  - ప్రశ్నలు మరియు అనేక సమాధానాలను సూచించే పరికరము
  - ఒక వ్యక్తి ఆత్మీయ వరములను నిర్ధారించు పరికరము
  - ప్రజలు సంఘములో జరిగించు పనికి సహాయపడే మార్గదర్శి

- ఇది ఏది కాదు
  - ఇది నిర్థిష్టమైనది కాదు. వరములు సమయమును బట్టి మారును.
  - ఇది ఒక వ్యక్తిని అదుపు చేయుటకు లేక వారి సేవను అదుపు చేయుటకు ఉపయోగపడకూడదు. అవసరమైనపుడు వరము దేవునిచేత ఇవ్వబడాలి.

# ఆత్మీయ వరము యొక్క పరీక్ష

దేవుడు ప్రతివారిని **ఆత్మీయ వరము(ల)**తో ఆశీర్వదించాడు. దేవుడు ఇచ్చిన **ఆత్మీయ వరము(లు)** నీకు తెలుసా? నీ ఆత్మీయ వరమేమిటో అనేది ఒకవేళ నీకు అర్థము కాకపోతే, ఈ పరీక్ష, నీ **ఆత్మీయ వరము** ఏమిటో తెలియజేయును.

ఇది **ఆత్మీయ వరముల పరీక్ష,** ఇది 110 ప్రకటనలు కలిగి వున్నది. వీటిని **అన్నివేళలా, తరచుగా, అరుదుగా, కొన్ని సమయాలలో, అప్పుడప్పుడు** మరియు కాదు అనే సమాధానములు గుర్తించి, ఆ ప్రకటనకు అనుగుణమైన, నీ అభిప్రాయాన్ని గుర్తించి, జవాబు వ్రాయాలి.

ఈ పరీక్ష కేవలము ప్రజలచేత మాత్రమే వ్రాయబడినది. దేవునిచేత కాదని గుర్తుంచుకొనండి. కాబట్టి, ఇది ఖచ్చితమైనది కాకపోవచ్చును, ఇది నీ **ఆత్మీయ వరమును** గుర్తించటానికి ఒక ప్రారంభ స్థలము కావచ్చును. కానీ ఖచ్చితమైన సూచన మాత్రము కాదు. అలాగే ఈ పరీక్ష నిమైన **ఆత్మీయ వరమును** పూర్తిగా గుర్తించలేకపోవచ్చును. దేవుడు నిన్ను ఎలా ఆశీర్వదించాడో, జీవితకాలమంతా నీవు కనుగొనుటకు, ఇది కేవలము ఒక పరికరము మాత్రమే.

కాబట్టి ఎక్కువ సమయము వీటిని పూర్తి చేయుటకు వీరు గడిపి ముద్రించబడిన పరీక్షా ప్రకటనలన్నిటిని పూర్తి చేయుము.

**ఇవ్వబడిన** ప్రతి **ప్రకటనకు** నీ మొదటి ఆలోచన అభిప్రాయాన్ని గుర్తించి క్రింది ఇవ్వబడిన అంకె యొక్క కొలతను గుర్తించి, ఆ అంకెను, కొలతను ఇచ్చుట ద్వారా సమాధానమునిమ్ము :

**అన్నివేళలా** = **5**

**సాధారణంగా** = **4**

**తరచుగా** = **3**

**కొన్ని సమయాలలో** = **2**

**అరుదుగా** = **1**

**కాదు** = **0**

## మార్కుల విభాగము

ఇక ప్రారంభిద్దాం :

**1)** __________ **ఎక్కువ నిరోధించకుండా ప్రజలు నా నాయకత్వమును వెంబడించుటకు ప్రజలు యిష్టపడుదురు.**

**2)** __________ **తోటి క్రైస్తవులకు దేవుని వాక్యం ప్రకటించుట నాకిష్టము.**

**3)** __________ **సంఘమునకు రాని ప్రజలకు దేవుని రక్షణ ప్రణాళికను ప్రకటించుట నాకు సంతోషము**

**4)** __________ **వారి ఆత్మీయ జీవితంలో యితరులను నడిపించు బాధ్యతను కలిగి ఉండుట ఆనందము**

**5)** __________ **లేఖనములో ప్రాముఖ్యమైన సత్యములను కనుగొనుటలో ప్రజలకు సహాయపడుట నాకు ఆనందము**

**6)** __________ **నేను ఒంటరిగాను, ప్రజలతోను దేవునికి స్తుతిగీతములు పాడుట నాకు ఆనందము**

**7)** __________ **ప్రజలను ఉన్నతమైన ఆత్మీయ సమర్పణ కొరకు పురిగొల్పుట యిష్టము**

**8)** __________ **ఆత్మీయ సమస్యలలో ఉన్న ప్రజలు సలహాలు మరియు ఆలోచన కొరకు నా దగ్గరకు వస్తారు**

9) __________నేను స్కూల్‌లో అద్భుతమైన మార్కులు తెచ్చుకున్నాను

10) __________సంగములో చిన్న చిన్న పనులు చేయుటలో గొప్ప ఆనందముంది

11) __________ప్రజల యొక్క పనిలో వారికి సహాయం చేయుటకు నేను అవకాశాల కోసం చూస్తాను

12) __________గుంపు గమ్యములను సాధించునట్లు ప్రజలను నడిపించుటలో గొప్ప సంతోషముంది

13) __________మరింత ప్రభావితమైన పరిచర్య కొరకుప్రజలను సిద్ధపరచుట నాకు యిష్టము

14) __________ప్రభువు పని కొరకు ఎక్కువ మొత్తం డబ్బులు యిచ్చుటయే గొప్ప సంతృప్తి నాకు

15) __________యితరుల సమస్యల పట్ల నాకు జాలి కలుగును

16) __________ఒక వ్యక్తి నిజాయితీ కలవాడో, లేనివాడో తెలుసుకొనుట నాకు సులభము

17) __________అసాధ్యమును ప్రయత్నించుటకు నేను సిద్ధంగా ఉన్నాను. ఎందుకనగా నాకు దేవునియందు గొప్ప నమ్మకము

18) __________నా యింటిలో ప్రజలను కలిగియుండుట నాకిష్టము

19) __________పనుల మరమ్మత్తులు, నిర్వహణ నా పర్యవేక్షణలో చాలా సులభము అని నేను తెలుసుకున్నాను

20) __________ఇతరుల ముందు ప్రార్థన అవసరమని నాకు అనిపించవచ్చు.

21) __________రోగులైన వారితో, వారి కొరకు స్వస్థత పొందాలని ప్రార్థించే అవకాశం నాకు యిష్టము

22) __________నాది కాని సంస్కృతిని సులభంగా అన్వయించుకొనగలను

23) __________గుంపుతో నా సంబంధములో నేను అధికారిని అనే భావం కలుగును

24) __________యితరులను ఓదార్చుటకు దేవుని వాక్యము ప్రకటించుట నా కిష్టము

25) __________యేసుప్రభువును స్వీకరించునట్లు ఒక వ్యక్తిని ఆత్మ ఎప్పుడు సిద్ధపరచినదో నేను గుర్తించగలను

26) __________సంఘమునకు ఆత్మీయ నాయకత్వమును యిచ్చుట ఆనందకరము

27) __________బైబిలు తరగతిని బోధించుట సంఘములో అన్నింటికన్నా నేను చేసే (చేయగలిగిన) అత్యంత యిష్టమైనది

28) __________దేవుడు నాకు వాయిద్యములను వాయించు సామర్థ్యమునిచ్చాడు, దీనియందు నేను ఆనందిస్తాను

29) __________నిరుత్సాహముతోనున్న వారికి ప్రోత్సాహమందించుట సంతోషము

30) __________జీవితములోని క్లిష్టమైన సమస్యలకు పరిష్కారములు యిచ్చుట నా కిష్టము

31) __________క్లిష్టమైన సత్యములు నేర్చుకొనుట సులభము అని నాకు తెలుసు

32) __________దేవుని కొరకు ఎప్పుడూ ఒకేవిధమైన పనులు చేయుట నా కిష్టము

33) __________సంఘములో అత్యవసర పనులలో పాల్గొని చేయుట నాకు యిష్టము

34) __________నేను ప్రాముఖ్యమైన పనులు చేయుట ద్వారా, ప్రజలు నన్నుఅనుసరించుటకు ఆనందిస్తారు

35) __________ప్రాముఖ్యమైన తీర్మానాలు చేయుటలో గొప్ప ఆనందముంది

36) __________ ప్రభువు కొరకు ధారాళముగా యిచ్చుటలో నిజమైన ఆనందాన్ని నేను కనుగొన్నాను

37) __________ వృద్ధులైన వారిని వారి గృహముల చెంత దర్శించుటకు నాకు గొప్ప తృప్తినిచ్చును

38) __________ అది సరియైనదో, కాదో నేను త్వరగా తెలుసుకొందును

39) __________ పరిస్థితులు అసాధ్యాలుగా కనబడినప్పుడు కూడా ముందుకు వెళ్ళుటకు నేను సిద్ధంగా ఉన్నాను

40) __________ అనుకోని రీతిగా ప్రజలు నన్ను వదలిపెట్టినప్పుడు నేను ఇబ్బంది పడను

41) __________ వివిధ కళలను, చేతి పనులను తయారు చేయుటలో ఎక్కువ ఆనందపడతాను

42) __________ ప్రార్థన నాకు ఇష్టమైన సాధకము

43) __________ ఒక భావోద్వేగ అనారోగ్యముతో ఉన్న వ్యక్తి కొరకు నేను ప్రార్థన చేసితిని, అతడు మంచిగా మారుట చూశాను

44) __________ క్రొత్త ప్రజల యొద్దకు వెళ్ళడం మరియు వారితో స్నేహం చేయుట నాకు సులభము

45) __________ దేవుడు ఎక్కడికి వారిని నడిపించమన్నాడో అక్కడికి ప్రజలను నడిపించుట నాకు చిన్న భయము ఉంది

46) __________ అనుదిన సమస్యలకు దేవుని వాక్యమును జోడించి దానిని బోధించుట నాకిష్టము

47) __________ ప్రజలకు సువార్త చెప్పు భారము నాకు ఉంది

48) __________ వారి ఆత్మీయ సమస్యలలో వారికి సహకరించుట నాకిష్టము

49) __________ నేను బోధించునప్పుడు ప్రజలు నేర్చుకొందురు, అది నాకిష్టము

50) __________ సంఘముతోను, స్కూల్ మరియు మ్యూజిక్ ఉత్పత్తులతో కలసి ఉండుట నాకిష్టము

51) __________ దిగజారిపోతున్న సభ్యులను ఉత్సాహవంతులుగా ప్రోత్సహించుట

52) __________ ప్రజలు సాధారణంగా నా సలహాను పాటించుదురు

53) __________ దేవుని వాక్యములో క్లిష్టమైన భాగములను నేను అర్థం చేసుకొనగలను

54) __________ చర్చిలో చిన్న లేక పెద్ద పనులు చేయుట నాకు గొప్ప సంతృప్తి నిచ్చును

55) __________ ప్రాముఖ్యమైన పని కొరకు యితరులు స్వేచ్ఛనీయు పనులు చేయుట నా కోరిక

56) __________ నేనే చేయుటకంటే ఒక పనిని యితరులకు అప్పగించుటయే చాలా ప్రభావితము

57) __________ గమ్యములను సాధించుట కొరకైన బాద్యతలోనే సంతోషించుదును

58) __________ క్లిష్ట పరిస్థితిలో ఆర్థిక సహాయము చేయు అవకాశమును నేను అభినందిస్తాను

59) __________ కష్టకాలములో ప్రజలను ఆదరించుట నాకు సంతోషము

60) __________ సత్యము, అసత్యముల మధ్య బేధమును నేను సులువుగా చెప్పగలను

61) __________ యితరులు అసాధ్యమని తలచే పరిస్థితులలో నేను తరచుగా దేవుని నమ్ముటకు సిద్ధము

62) __________ ప్రజలు నా యింటిలో సౌకర్యముగా ఉందురు

63) _________నా చేతులతో పనులు చేయుట నాకిష్టము

64) _________అనేక రీతులుగా దేవుడు నా ప్రార్థనకు తరచుగా జవాబునిచ్చుచున్నాడు

65) _________రోగిని నేను దర్శించాను, స్వస్థత పొందాలని ప్రార్థించాను, అతడుబాగుపడెను

66) _________వివిధ ప్రాంతీయ సంస్కృతులు కలిగిన క్రైస్తవులతో నేను సులభముగా కలిసి ఉందును.

67) _________ఇతరులకు దేవుని వాక్యము బోధించుట నాకిష్టిము

68) _________ప్రస్తుత ప్రపంచమునకు హెచ్చరికతో కూడిన దేవుని తీర్పును గూర్చిన ఉపదేశం చెప్పుట అవసరము

69) _________దేవుడు నాకు ఏమైయున్నాడో, అది సంఘం వెలుపలి వ్యక్తికి చెప్పుట నాకు ఆనందము

70) _________ప్రజలు వారి శ్రమలు, కష్టాలు నాతో పంచుకొందురు; ఎందుకనగా నేను లక్ష్యపెట్టుదును కాబట్టి

71) _________ప్రజలను సమర్థవంతమైన క్రైస్తవులనుగా చేయుట నా పరిచర్య లేక సేవయై యున్నది

72) _________వాయిద్యములు వాయించు నా నైపుణ్యత నాతో సంప్రదించిన వారికి ఉపయోగపడటంలో నేను ఎక్కువ అనుభూతి చెందుతాను.

73) _________కలవరపడే ప్రజలు, ప్రోత్సాహము మరియు ఆదరణ కొరకు నా యొద్దకు వస్తారు

74) _________కష్టతరమైన పరిస్థితులలో, ఉత్తమైన ప్రత్యామ్నాయం కొరకు నా యొద్ద ప్రత్యేకమైన ఆలోచనలు ఉన్నట్టు నేను భావిస్తాను

75) _________బైబిలు బోధనల పట్ల నాకు స్పష్టమైన అవగాహన కలదు

76) _________నా పని, ఇతరులు చేయుట కంటే నేను చేసుకోవటంలోనే ఎక్కువ తృప్తి

77) _________ఇతరులకు సహాయపడి, వారి భారములను పంచుకునే పరిచర్యను నేను అభినందిస్తాను

78) _________సంఘ పనిలో ఇతరులను కలుపుటకు వారిని ప్రోత్సహించుట నాకు ఆనందము

79) _________సంఘ పరిచర్యకు సమర్థవంతమైన ప్రణాళికల అభివృద్ధి నాకు గొప్ప తృప్తి నిచ్చును

80) _________దేవునికి ఎంత ఇవ్వగలనో చూచుట నాకు ఆనందము

81) _________ఆస్పత్రిలో వున్న రోగిని దర్శించి, సేవ చేయుట నాకు ఆనందము

82) _________వేదాంత ప్రకటనల ఆధారముగా, సత్యము, అసత్యములను గుర్తించి నేను తీర్పు తీర్చగలను

83) _________నా ద్వారా ప్రతీది సాధ్యమే అన్నట్లు ప్రజలు నన్నుచూచుట నా కిష్టము

84) _________సేవకులు, నా సంగమునకు వచ్చినప్పుడు వారు నా యింటికి వచ్చుట నాకిష్టము

85) _________దేవుని సృష్టిలో వున్న వాటితో నేను పనిచేసి వాటి ఫలితము పొందుచున్నపుడు, ఇతరులు పొందుకొనలేని లేక చూసి అభివృద్ధి పొందని వారికి వారు వృద్ధి పొందునట్లు వారికి సహకరించుట నాకిషటము

86) _________ఇతరుల సామర్థ్యతను, వారి గొప్పతనమును మరియు దేవుడు వారి ప్రార్థనలకు యిచ్చే జవాబులను గుర్తించి వారి కొరకు నమ్మకముగా ప్రార్థిస్తాను

87) _________శారీరక, మానసిక రోగి యొక్క ఆరోగ్యము కొరకు ప్రార్థించే పరిచర్యలో పాలుపొందుట నాకిష్టము

88) __________క్రొత్త స్థలములో, క్రొత్త సంఘమును ప్రారంభించుట అనే ఆలోచన నాకు చాలా ఆనందము

89) __________సంఘములో వున్నవారు తర్ఫీదు పొందుట నాకు ఆనందము

90) ________బైబిలు తరగతులలో దేవుని వాక్యము బోధించుట, చాలా అవసరము, అది ప్రజలకు అభ్యంతరమైనప్పటికీ కూడా.

91) __________నా ప్రాంతములో వున్న వారి యొక్క సౌవార్తీకరణ కొరకు నేను శ్రద్ధ వహిస్తాను

92) __________ఒక స్థితి నుండి మరియొక పరిస్థితి చేరుట కొరకు ఇతరులతో సన్నిహిత సహవాసము చేయుట నాకు ఆనందము

93) __________బైబిలు తరగతులు బోధించుట కొరకు బోధించే పాఠములను నిర్వహించుట సులభము

94) _________ఇతరులను పాటలతోను, దేవునిని స్తుతించుటలో నడిపించుటలో పరిపూర్ణమైన వ్యక్తిగత సంతృప్తి వున్నది

95) __________సంఘమునకు రాని కుటుంబము కంటే, తప్పులు చేసిన సంగ కుటుంబాన్ని నేను పిలుస్తాను

96) __________సమస్యలకు, ఖచ్చితమైన పరిష్కారము వున్నదన్న భావము నమ్మకము నాకు కలదు

97) __________బైబిలు ప్రత్యేక పుస్తకము చదువుట ఆనందముతో కూడిన సవాలు

98) __________ఎక్కువ ఆకర్షణీయముగా ఉండే దృష్టి కలిగివుండకుండా పనులు చేయుట నాకిష్టము

99) __________కుటుంబము తీవ్రమైన సంక్షోభము ఎదుర్కొంటుంటే వారికి సహాయపడే అవకాశము నాకు ఆనందము

100) _________ఒక గురితో కూడిన పనిని నేను జరిగించునపుడు ఇతరులు నన్ను అనుసరించుటలో నాకు గొప్ప తృప్తి.

101) __________సమూహము లేక గుంపు కొరకై నేను ఒక నిర్ణయాన్ని తీసుకొని వారిని ఆ నిర్ణయాన్ని చేరుకొనేలా ప్రోత్సహిస్తాను

102) _________దేవునికి నేను ధారాళముగా ఇస్తాను, ఎందుకనగా దేవుడు నా అవసరతను తీర్చగలడని నేను నమ్ముతాను

103) __________గృహములకు పరిమితమైన ప్రజలను దర్శించుటలో నాకు ప్రత్యేకమైన తృప్తి

104) __________నేను వ్యక్తిలో వున్న ఆశయాలను తరచుగా వెదకి, వారి మాటల ఆంతర్యాన్ని చూచెదను

105) __________ప్రజలు నిరుత్సాహపడినప్పుడు, వారికి సానుకూలమైన దృష్టినిచ్చుట నాకు ఆనందము

106) __________ప్రజలు నాయింటికి వచ్చుటకు ఇష్టపడుదురు

107) __________కొన్ని లక్ష్యాలను చిత్రీకరించి వాటికి రంగులు వేయుటలో మంచి అనుభూతి నాకు కలుగును

108) __________నేను ఇతర పనులు చేస్తూ కూడా ప్రార్థన చేయుట నాకిష్టము

109) __________రోగి కొరకు చేసిన నా ప్రార్థన పరిపూర్ణముగా ఆసక్తిని బాగుచేయును అన్న గొప్ప నమ్మకము కలదు

110) __________అన్నిటికంటే ఎక్కువగా ఇతర దేశములు మరియు ప్రజలు దేవునిని కలిగిన ప్రజలుగా వుండాలని నాకు గొప్ప ఆశయమైయున్నది.

**********************************************************************

**ఆత్మీయ వరముల అభ్యాసము** లేక **పరీక్ష**ను పూర్తిచేసినందుకు మీకు అభినందనలు!

ఒక నిమిషం సమయం తీసుకొని ఏదైనా **ప్రశ్నకు** నీవు **జవాబివ్వటం** మరిచావేమో చూడవలెను

ఇప్పుడు నీ యొక్క జవాబును విశ్లేష పత్రముగా మార్చవలెను.

110 **ప్రశ్నలకు** జవాబులను సంఖ్యగా మార్చి **విశ్లేషణాపత్రంలోని** సరియైన బాక్సులో వేయుము. సమాంతరంగా లైన్‌లో ఉన్న సంఖ్యలన్నీ కలుపవలెను. కలిపి, మొత్తము అనే బాక్సులో వేయవలెను. చిన్న ఉదాహరణ:

| ప్రశ్న | జవాబు | ప్రశ్న | జవాబు | ప్రశ్న | జవాబు | ప్రశ్న | జవాబు | ప్రశ్న | జవాబు | మొత్తము | ర్యాంక్ | ప్రత్యేక ఆత్మీయవరము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 1 | | 3 | | 0 | | 1 | | 3 | 8 | 2 | అపొస్తలుడు |
| | 3 | | 1 | | 1 | | 0 | | 1 | 6 | 3 | ప్రవక్త |
| | 3 | | 5 | | 3 | | 5 | | 1 | 17 | 1 | సువార్తికుడు |

ఇప్పుడు **మొత్తాలన్నీ** చూడు, ఎక్కువ **మొత్తము** ఉన్నది బహుశా నీలో బలంగా ఉన్న **ఆత్మీయ వరము**. కొంతమంది ఒకలాంటి మొత్తమునే వివిధ **ఆత్మీయ వరములకు** కలిగి ఉందురు. పరీక్ష సరియైనదికాదు, కావున నీ యొక్క బలమైన **ఆత్మీయ వరము** అన్నిటికంటే ఎక్కువ **మొత్తమును** చూపించకపోవచ్చు. అయితే చివరిలో, ప్రతిదానికి లేఖన వచనములతో కూడిన **ఆత్మీయ వరముల** పట్టికను చూడండి.

# ఆత్మీయ వరములు విశ్లేషణపత్రం

పరీక్షను పూర్తిచేసిన **తరువాత** మాత్రమే ఈ పత్రమును చూడవలెను

| ప్రశ్న | జవాబు | ప్రశ్న | జవాబు | ప్రశ్న | జవాబు | ప్రశ్న | జవాబు | ప్రశ్న | జవాబు | మొత్తము | ర్యాంక్ | ఆత్మీయవరము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 23 | | 45 | | 67 | | 89 | | | | అపోస్తలుడు |
| 2 | | 24 | | 46 | | 68 | | 90 | | | | ప్రవక్త |
| 3 | | 25 | | 47 | | 69 | | 91 | | | | సువార్తికుడు |
| 4 | | 26 | | 48 | | 70 | | 92 | | | | కాపరి |
| 5 | | 27 | | 49 | | 71 | | 93 | | | | బోధకుడు |
| 6 | | 28 | | 50 | | 72 | | 94 | | | | వాయిద్యం |
| 7 | | 29 | | 51 | | 73 | | 95 | | | | ప్రోత్సాహము |
| 8 | | 30 | | 52 | | 74 | | 96 | | | | బుద్ధివాక్కు |
| 9 | | 31 | | 53 | | 75 | | 97 | | | | జ్ఞానవాక్కు |
| 10 | | 32 | | 54 | | 76 | | 98 | | | | పరిచారము |
| 11 | | 33 | | 55 | | 77 | | 99 | | | | సహాయమిచ్చుట |
| | | | | | | | | | | | | |
| 12 | | 34 | | 56 | | 78 | | 100 | | | | నాయకత్వము |
| 13 | | 35 | | 57 | | 79 | | 101 | | | | కార్యనిర్వహణ |
| 14 | | 36 | | 58 | | 80 | | 102 | | | | యిచ్చుట |
| 15 | | 37 | | 59 | | 81 | | 103 | | | | కరుణ |
| 16 | | 38 | | 60 | | 82 | | 104 | | | | వివేచన |
| 17 | | 49 | | 61 | | 83 | | 105 | | | | విశ్వాసము |
| 18 | | 40 | | 62 | | 84 | | 106 | | | | ఆతిథ్యము |
| 19 | | 41 | | 63 | | 85 | | 107 | | | | హస్తకళ |
| 20 | | 42 | | 64 | | 86 | | 108 | | | | విజ్ఞాపన |
| 21 | | 43 | | 65 | | 87 | | 109 | | | | స్వస్థత |
| 22 | | 44 | | 66 | | 88 | | 110 | | | | సేవకుడు |

# ఆత్మీయ వరముల పట్టిక

**అపొస్తులుడు**

కొంతమంది క్రైస్తవులను నడిపించుటకు, ప్రోత్సహించుటకు క్రైస్తవ సిద్ధాంతములను బోధించి దేవుని సంఘములను అభివృద్ధి చేయుటకు ఆత్మ నియమించుకొని అనుగ్రహించిన, వరము – అ.కార్య. 12:1–5, 14:21–23

**ప్రవక్త**

ఇది దేవుని ప్రత్యక్షతను అనువదించి మరియు అన్వయించుటకు ఆత్మ కొంతమంది క్రైస్తవులకు శక్తినిచ్చే ప్రత్యేకమైన ఆత్మీయవరము – 1కొరింథీ. 14:1–5, 14:30–33, 14:37

**సువార్తికుడు**

అవిశ్వాసులకు సువార్తను చెప్పి వారిని యేసుక్రీస్తు శిష్యులనుగా చేయుటకు, కొంతమంది క్రైస్తవులకు ప్రత్యేకముగా ఇవ్వబడిన ఆత్మీయవరము – అ.కార్య. 8:26–40

**కాపరి**

విశ్వాస సమూహము యొక్క సంరక్షణ కొరకు మరియు ఆత్మీయ బాధ్యత కొరకు ఆత్మ కొంతమంది క్రైస్తవులకు అనుగ్రహించిన ఆత్మీయ వరము – 1పేతురు 5:1–11

**బోధకుడు**

తెలియనివారు నేర్చుకొనునట్లు దేవుని వాక్యపు సత్యమును ప్రచురించుటకు ఆత్మ కొంతమంది క్రైస్తవులకు అనుగ్రహించిన ఆత్మీయ వరము – హెబ్రీ. 5:12–14

**వాయిద్యం**

స్థానిక సంగములో, వివిధరకములైన వాయిద్యమును వాయించి దేవుని స్తుతించుట కొరకు ఆత్మ కొంతమంది క్రైస్తవులకు అనుగ్రహించిన దేవుని వరము – 1కొరింథీ. 14:26, మార్కు 12:36

**ప్రోత్సాహం**

తోటి క్రైస్తవ సోదరులతో కలసి అవసరమైనప్పుడు వారిని ఆదరించి, ఆలోచన చెప్పి, పురుకొల్పి ప్రోత్సాహమునిచ్చి సహాయపడుటకు ఆత్మ కొంతమంది క్రైస్తవులకు అనుగ్రహించిన దేవుని వరము – అ.కార్య. 11:23–24, 14:21–22

**బుద్ధివాక్కు**

దేవుని చిత్తమును అర్థము చేసుకొని జీవితానికి అన్వయించి పనిచేయుటకు ఆత్మ కొంతమంది క్రైస్తవులకు అనుగ్రహించిన దేవుని వరము – యాకోబు3:13–17

**జ్ఞానవాక్కు**

సంఘములో వివిధ పరిస్థితులకు అసాధారణమైన దేవుని వాక్యము యొక్క సత్యములను అన్వయించుటకు అర్థం చేసుకొనునట్లు ఆత్మ కొంతమంది క్రైస్తవులకు అనుగ్రహించిన దేవుని వరము – ఎఫెసీ. 3:14–19

**పరిచారము**

ఇతరుల భారములతో పాలుపంపులు పొంది వారిని కూడా సమర్థవంతముగా పనిచేయునట్లు వారికి పరిచర్య చేయుటకు ఆత్మ కొంతమంది క్రైస్తవులకు అనుగ్రహించిన ఆత్మీయ వరము – గలతీ. 6:1–2

**సహాయమిచ్చుట**

ఇతరుల భారములలో పాలుపంపులు పొంది వారిని కూడా సమర్థవంతముగా నడిపించుటకు వారికి సహాయము చేయుట కొరకు ఆత్మ కొంతమంది క్రైస్తవులకు అనుగ్రహించిన ఆత్మీయ వరము – అ.కార్య. 6:2–4

**నాయకత్వము**

సంఘము యొక్క కార్యములను సమర్థవంతముగాను, ప్రజలు స్వచ్ఛందముగా కలసి జరిగించుటకు దేవుని ప్రజలను ప్రోత్సహించుటకు, పురికొల్పుటకు, మరియు సూచించి నడిపించుటకు ఆత్మ కొంతమంది క్రైస్తవులకు అనుగ్రహించిన ఆత్మీయ వరము – హెబ్రీ. 13:7, న్యాయాధి. 3:10, నిర్గమ. 18:13–16

**కార్యనిర్వహణ**

సంఘ సేవాగమ్యమును గుర్తించి కార్యములు సమర్థవంతముగా నిర్వహించబడేటట్లు సంఘ సేవను కొనసాగించుటకు ఆత్మ కొంతమంది క్రైస్తవులకు అనుగ్రహించిన ఆత్మీయ వరము – అ.కార్య. 12:12–21

**యిచ్చుట**

సంఘ కార్యముల కొరకు స్వతంత్రముగా, అసాధారణమైన అంగీకారముతో, ఆశీర్వాదముల కొరకు ఇచ్చుటకు ఆత్మ కొంతమంది క్రైస్తవులకు అనుగ్రహించిన ఆత్మీయ వరము – 2కొరింథీ. 8:1–5

**కరుణ**

శ్రమపడుచున్న వారిపట్ల జాలి, కరుణ చూపించి, ఆతిథ్యమిచ్చి, వారిని సమయము మరియు శక్తి వృధా కాకుండా చేయుటకు ఆత్మ కొంతమంది క్రైస్తవులకు అనుగ్రహించిన ఆత్మ కొంతమంది క్రైస్తవులకు అనుగ్రహించిన ఆత్మీయ వరము – లూకా 10:30–37

**వివేచన**

ఇది జరుగుచున్న కార్యములు తెలుసుకొని ఇది దేవుని సంబంధించినవో, సాతానుకి సంబంధించినవో తెలుసుకొని నిర్థారించుటకు ఆత్మ కొంతమంది క్రైస్తవులకు అనుగ్రహించిన ఆత్మీయ వరము – అ.కార్య. 5:3–6, 16:16–18

**విశ్వాసము**

దేవుని వాగ్దానములకు, ఆయన శక్తికి మరియు సన్నిధి కొరకు కలిగిన గొప్ప విశేష నమ్మకము ద్వారా ఇతరులు, పౌరులుగా లేకబలమైన వారిగా దేవుని పని కొరకు భవిష్యత్తు సంఘములో నిలుచునట్లుగా ఆత్మ కొంతమంది క్రైస్తవులకు అనుగ్రహించిన ఆత్మీయ వరము – హెబ్రీ. 1:1

**ఆతిథ్యము**

ప్రజల హృదయపూర్వకముగా, భోజనము కొరకు సహవాసము కొరకు స్వచ్ఛందముగా గృహమునకు ఆహ్వానించి ఆతిథ్యమిచ్చుటకు ఆత్మ కొంతమంది క్రైస్తవులకు అనుగ్రహించిన ఆత్మీయ వరము – ఆది. 18:1–15

**హస్తకళ**

సృజనాత్మకమైన చిత్రములను దేవుని రాజ్యము కొరకు వారి చేతులను, మనస్సులను ఉపయోగించుటకు తగిన సామర్థ్యమిచ్చుటకు ఆత్మ కొంతమంది క్రైస్తవులకు అనుగ్రహించిన ఆత్మీయ వరము – నిర్గమ 28:3–4

**విజ్ఞాపన**

దేవుని రాజ్యమును కట్టుటకు, సానుకూలమైన సమర్థతతో అనేక గడియలు ప్రార్థించుటకు ఆత్మ కొంతమంది క్రైస్తవులకు అనుగ్రహించిన ఆత్మీయ వరము – 1థెస్స. 3:10–13; 1తిమోతి 2:1–2

**సేవకుడు**

క్రీస్తు శరీరములో సభ్యులు వారి వరమును బట్టి రెండవ లేక వేరొక సంస్కృతితో లేకవేరొక దేశములో దేవుని సేవ చేయుటకు పరిశుద్ధాత్ముడు అనుగ్రహించిన ప్రత్యేకమైన ఆత్మీయవరము – 1కొరింథీ. 9:19–23

అధ్యాయము - 6

# ప్రజలను యాజమాన్యము చేయుట

## Managing People

***"మనుష్యులు మీకేలాగు చేయవలెనని మీరు కోరుచున్నారో ఆలాగు మీరును వారికి చేయుడి"***
**లూకా 6:31**

ఉత్తమమైన సూత్రం. ఇది మనందరికి తెలిసిన పనియైనప్పటికి మనము చాలాసార్లు ఆ పనిని చేయలేకపోతున్నాం. సంఘమనగా సంబంధులు కలిగిన ప్రజలతో కూడిన పని. అలాగే దేవునితో సంబంధం మరియు ప్రజలు ఒకరితో మరియొకరి సంబంధం. మనము ఒకరిని ఒకరు అనుసరించులాగున, యేసుక్రీస్తువారు ఈ సూత్రమును బోధించెను. దేవుడు లోకము కొరకు ప్రాణం పెట్టిన ఆయన ప్రేమను చూపించుట కొరకు ఈ సూత్రమును బోధించారు. నీవు ప్రజలను యాజమాన్యము చేయునప్పుడు వారితో సంబందం కలిగి ఉన్నావు. అధికారము చూపించువానిగా కాదు. ప్రజలను యాజమాన్యము చేయడమంటే వాళ్ళు నీ కొరకు ఏమి చేయాలో చెప్పటము కాదుగానీ, నీవు వారి కొరకు ఏమి చేయాలో అడగటం, ఇది యేసు మనకు బోధించినట్లుగా ప్రతి దినము జరిగే ఉత్తమమైన సూత్రంగా ఉండాలి. ఈ అధ్యాయంలో, ప్రజలను యాజమాన్యం చేయవలెనో మనము నేర్చుకుందాం!

## I. ప్రజలను యాజమాన్యం చేయుట ఎందుకు అవసరము?

### 1. సంఘము అనగా ప్రజలు

***"అయితే మీరు, చీకటిలో నుండి, ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి, మిమ్మును పిలిచినవాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము ఏర్పరచబడిన, వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును దేవుని సొత్తైన ప్రజలునై యున్నారు"*** **1పేతురు 2:9**

- సంఘమనగా భవనము కాదు
- మన దృష్టి ప్రజలు, పనులు కాదు
- సంఘమంటేనే సంబంధాలు.
  - దేవునితో సంబంధం.
  - క్రీస్తుతో సంబంధం.
  - ఒకరితో మరియొకరికి సంబంధం.

### 2. సంఘము నాకు ప్రజలు గొప్ప వనరులు

- ప్రజలు సంఘమునకు సమృద్ధికరమైన ఆస్థి.
- ప్రజలు సంఘమునకు బహుమతులు మరియు నైపుణ్యతలు తీసుకొని వచ్చును.

  ***"అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడు చున్నది"*** **1కొరింథీ. 12:7**
  - సేవ కొరకు ఆత్మీయ వరములు
  - సేవ కొరకు నైపుణ్యతలు
- ప్రజలు మీద పెట్టిన పెట్టుబడి తిరిగి అధిక లాభము నిచ్చును.

### 3. ప్రజల ద్వారా సేవ పరిపూర్ణమగును

***"నానా విధములైన కార్యములు కలవు గాని అందరిలను అన్నిటిని జరిగించు దేవుడు ఒక్కడే" 1కొరింథీ. 12:6***

- ప్రజల సేవను పొందుకుంటూ సేవను జరిగిస్తారు.
- ఇతర కార్యములు ప్రజలకు సేవ చేయుటకు పనిముట్లు
- యేసు సేవ ప్రజల హృదయములకు

### 4. సంఘ సభ్యులు స్వచ్ఛందంగా సేవ చేయువారుగాని ఉద్యోగస్తులు కారు

- స్వచ్ఛంద సేవకులకు ఆశక్తి కలిగించుట అవసరము
  - దేవునితో నడిపించబడుచున్న అనుభూతి వారికి కావాలి
  - గొప్ప, కోరిక, లేకుండా ఉద్దేశం లేకుండా ఉంటే ప్రజలు లేరు.
- స్వచ్ఛంద సేవకులకు ప్రోత్సాహం అవసరము
  - స్వచ్ఛంద సేవకులు వారు చేస్తున్న పనికి అభయము కలిగినవారుగా ఉండాలి.
  - స్వచ్ఛంద సేవకులు కష్టించి పని చేస్తాయి.
- స్వచ్ఛంద సేవకులకు ప్రేరేపణ అవసరము
  - వారు జీతము తీసుకోరు, కాబట్టి వారిని ముందుకు నడిపించుటకు కొంత అవసరము.
  - సువార్త ద్వారా వారు ప్రేరేపించబడాలి.

### 5. తగాదాను తప్పించాలి

- సంఘములో ప్రజల మధ్య తగాదాలు సాధారణంగా నిలచి ఉంటాయి.
- ప్రజల తగాదాలను ఎలా పరిష్కరించాలో తెలుసుకోవటం చాలా అవసరము.

## II. ప్రజలను యాజమాన్యం చేయుటకు గల సూత్రములు

### 1. <u>ప్రజలు ప్రత్యేకించబడినవారు</u>

***"నా అంతరింద్రియములను నీవే కలుగజేసితివి, నా తల్లి గర్భమందు నన్ను నిర్మించినవాడవు నీవే" కీర్తనలు 139:13***

- వారికి ప్రత్యేకమైన నైపుణ్యతలు ఉంటాయి.
- వారికి ప్రత్యేకమైన అనుభవాలు ఉంటాయి.
- వారికి ప్రత్యేకమైన ఆలోచనలు ఉంటాయి.
- వారికి ప్రత్యేకమైన వ్యక్తిత్వాలు ఉంటాయి.

### 2. ప్రజలు <u>పొందుకోవడానికి ఇష్టపడతారు</u>

- ప్రజలు ఏదో పనిలో పాలివారగుటకు ఇష్టపడుదురు.
- ప్రజలు ఒంటరిగా ఉండటానికి ఇష్టపడరు.

***"మరియు దేవుడైన యెహోవా నరుడు ఒంటరిగా ఉండుట మంచిది కాదని వానికి సాటియైన సహాయమును, వాని కొరకు చేయుదును అనుకొనెను" ఆది. 2:18***

- యేసుక్రీస్తు వారు మన సహవాసపు యొక్క అవసరతను గుర్తించెను.

### 3. ప్రజలు పాలుపంపులు పొందుటకు ఇష్టపడుదురు

- ప్రజలు ప్రేక్షకులుగా ఉండుట కంటే పాలు పొందటానికి ఇష్టపడుదురు.
- ప్రజలు అవసరమైన చోట వారి విలువలు, నైపుణ్యతలు ఉపయోగించుటకు ఇష్టపడుదురు.

### 4. ప్రజలు పాలుపంపులు పొందుటకు ఇష్టపడుదురు

- ప్రజలు వారు ఉపయోగపడుచున్నారనే అనుభూతి పొందుకోవాలి.

***"నా బంధకములలో నేను కనిన నా కుమారుడగు ఒనేసీము (సహాయకరమైనవ్వ ) కోసరము నిన్ను వేడుకొనుచున్నాను. అతడు మునుపు నీకు నిష్ప్రయోజనమైనవాడేగానీ ఇప్పుడు నీకును నాకును ప్రయోజనకరమైన వాడాయెను"* ఫిలోమోను 1:10-11**

- ప్రజలు విలువను పొందుకున్నప్పుడు వారు స్వచ్ఛంధ సేవకులుగా ఉంటారు.

### 5. ప్రజలు గౌరవించబడాలని కోరుకుందురు

***"అందరినీ సన్మానించుడి, సహోదరులను ప్రేమించుడి, దేవునికి భయపడుడి, రాజును సన్మానించుడి"* 1పేతురు 2:17**

- ప్రజలు గౌరవముతో సన్మానించబడాలని కోరుకుందురు.
- ప్రజల దేవుని కొరకు మేము చేస్తున్నాం అనుకుందురు. కావున మనము వారికి లెక్క పెట్టాలి.

### 6. ప్రజలకు గుర్తింపు కావాలి

***"స్తెఫను, ఫొర్మోనాతు, అకాయికు అనువారు వచ్చినందున సంతోషించు చున్నాను, మీరు లేని కొరతను వీరు నాకు తీర్చి నా ఆత్మకును, మీ ఆత్మకును, సుఖము కలుగజేసిరి కనుక అట్టివారిని సన్మానించుడి!!"* – 1కొరింథీ. 16:17-18**

- ప్రజలు అభినందనలు కోరుకుందురు.
- గుర్తింపు నమ్మకాన్ని కట్టును.

### 7. ప్రజలు నడిపించబడాలని కోరుకొందురు

- దర్శనమును వారితో పంచుకొనుడి
  - నాయకునిగా ఇతరులను ప్రేరేపించి ప్రోత్సహించాలి
  - అందరినీ నీ గమ్యము వైపు వారి దృష్టి ఉంచేటట్లు చేయాలి.

  ***"దేవోక్తి లేని యెడల, జనులు కట్టు లేక తిరుగుదురు"* – సామెతలు 29:18**

- అందరినీ సమన్వయపరచాలి
  - ప్రతివారు కలిసి పనిచేయుచున్నట్లు చూడుము.
  - నీకు తెలియని సంఘమునకు సంబంధము లేని, నీ దర్శనములో లేని కార్యక్రమములను తలపెట్టవద్దు.
- సమర్ధవంతమైన నాయకత్వపు శైలిని గుర్తించుము
  - వివిధ పరిస్థితులకు అనుగుణమైన నాయకత్వపు లక్షణములను అన్వయించుము
  - అవసరమైన బాధ్యతలను, పనులను ప్రవేశపెట్టుము

### 8. ప్రజలు సమాచారము కోరుకుందురు

- నీవు జరగాలనుకున్న పనులను లక్ష్యాలను సంభాషించుము
    - ప్రతివారు తమ పనిని అర్థం చేసుకున్నారో లేదో సరిచూడుము.
    - వారు తెలుసుకోవలని అనుకోవద్దు; సంభాషించుము
- యుక్తమైన సమాచారము పంచుకొనుము

## III. ఎలా ప్రజలను యాజమాన్యము చేయాలి

ఇక్కడ కొన్ని ప్రజలను యాజమాన్యము చేయుటకు గల కొన్ని మూల మెట్లు వున్నాయి

**మెట్టు #1 : వారిని కలుపుకొనుము**

- పాలివారిగా ఉండుటకు ఆహ్వానించుము
- వారి ఆత్మీయ వరములు ఉపయోగించునట్లు ప్రోత్సహించుము

**మెట్టు #2 : వారిని సన్మానించుము**

- వారి నైపుణ్యమునకు విలువ నియ్యుము
- వారి ఆలోచనల కొరకు అడుగుము

**మెట్టు #3 : తర్ఫీదు నియ్యుము**

- వారి సామర్థ్యములను, నైపుణ్యతలను వృద్ధిపొందునట్లు సహాయపడుము
- తర్ఫీదు కొరకు పంపుము లేక నీవే తర్ఫీదు నియ్యుము

**మెట్టు #4 : వారిని గుర్తించుము**

- వారి సహాయ పనులు గుర్తించుము
- వారు పూర్తి చేసిన పనులకు ఫలితమునిచ్చి గౌరవము నియ్యుము

**మెట్టు #5 : ప్రతిఫలమియ్యుము**

- చిన్న బహుమతి ఇచ్చుట ద్వారా నీ అభినందన తెలియపరుచుము
- భోజనమునకో లేక కాఫీ కొరకో వారిని పిలిచి గౌరవించుము

## IV. వివిధ సంఘ సభ్యులను యాజమాన్యం చేయుట

### 1. జీతము చెల్లించిన సంఘ కార్మికుని యాజమాన్యము

- వారు నీ సేవా బృందములో భాగము, వారిని మంచిగా చూడుము, సహాయపడుము.
- బాధ్యతలు వారికి తెలియజేయుము, పనులు కాదు.
- బృందముగా పని చేయుట చాలా అవసరము కాబట్టి నీవు కలసి పని చేయాలి
- ప్రతివారు వారి బాధ్యతలు అధికారము, స్పష్టముగా ఉండునట్లు చూసుకొనవలయును.

## 2. సంఘ నాయకులను యాజమాన్యము చేయుట

- ఒక ప్రత్యేకమైన దృష్టితో కూడిన సేవకు వారిని నడిపించుము
- నీవు నీ స్వాధీనములో వుంటూ నీ అధికారమును చూపించుము
- నీ సమాయమును, నడిపింపును వారికి చూపించుము
- కొనసాగిపోయే తర్ఫీదును ఎల్లపుడు వారికియ్యుము
- నీ సేవను పాడుచేయు వారి పట్ల జాగ్రత్త పడుము.
  - వారికి వారే సొంతంగా పని చేయాలని అనుకునే వారి విషయంలో
  - నీ అధికారమునకు లోబడేవారి విషయంలో కూడా

## 3. స్వచ్ఛందముగా సేవ చేయువారిని యాజమాన్యము చేయుట

- ప్రేరేపించి పురికొల్పువానిగా ఉండుము
- వారి కొరకు నిర్దిష్టమైన లక్ష్యమును చూపించుము
- పూర్తి కావలసిన గడువును చూపిస్తూ, వారిని అనుసరిస్తూ, పనులను వారకి ప్రవేశపెట్టుము
- నాయకులను అభివృద్ధి చేయుటకు నాయకత్వమును తెలియజేయుము
- నూతన ఆలోచనలను ఆవిష్కరించి, ప్రోత్సహించుము
- సరిగా యాజమాన్యం జరిగించుటకు, వేరొక నాయకునికిగానీ, సిబ్బంది వ్యక్తికిగానీ వారిని అప్పగించుము.

# ప్రజలను యాజమాన్యము చేయుట యొక్కసాధకము

**నిబంధనలు :** ఎడమవైపు పట్టికలో ప్రతి పరిస్థితి కొరకు వ్రాయబడ్డాయి.
కాబట్టి ప్రజలను యాజమాన్యము చేయుటకు అన్వయించబడు సూత్రములను వ్రాయుము

| **పరిస్థితి** | **యాజమాన్య ప్రజల సూత్రములు** |
|---|---|
| 1. సంఘ సభ్యుడు నీ దగ్గరకు వచ్చి నీ ఆరాధనలో నాకు సహాయపడతానని ఆరాధన బృందములో ఉంటానని చెబితే | |
| 2. నీ సంఘ నాయకులు, నీ సంఘ సభ్యుల యొక్క పేర్లు వారి ఆత్మీయ వరములు అడిగితే | |
| 3. నీ సంఘ సభ్యులను తెలుసుకోవటం కష్టముగా ఉందని, ఒక కుటుంబం నీతో చెప్పి, సంఘము నుండి బయటకు వెళ్తుంటే | |
| 4. నీ సంఘ యవ్వనస్థులు వారి వనరులను గుర్తించేవారు లేరని నిరుత్సాహపడితే | |
| 5. సంఘము యొక్క ప్రణాళికలో పిల్లల పరిచర్య సమన్వయము అవుచున్నదా అని అడుగుటకు పిల్లల సేవా నాయకుడు నీ దగ్గరకు వస్తే | |
| 6. న సంఘ సభ్యులు, పెద్ద కార్యక్రమమునకు స్వచ్ఛంధ సేవనిచ్చుటకు అసంతృప్తిగా ఉంటే | |
| 7. నీ సంఘ నాయకులలో ఇద్దరు, సంఘ గమ్యమును ఎలా నిర్వర్తించాలన్న విషయంలో ఒప్పందం కలిగి లేకపోతే | |
| 8. చాలాకాలంగా పిల్లల పిల్లల పరిచర్యలో వున్నా, స్వచ్ఛంధ సేవకుడు, ఒక్కసారిగా ఆ సేవను ఆపుచేసే | |

అధ్యాయము - 7

# తగాదాలను సరిచేయుట

## Managing Conflict

***"సమాధానపరచువారు ధన్యులు, వారు దేవుని కుమారులనబడుదురు"***

**మత్తయి 5:9**

ప్రతి సంఘకాపరి, నాయకుడు తగాదాలు అనేవి ప్రతి సంస్థలో, సంఘములో ఉంటాయి అని గ్రహించాలి. దేవునితో తగాదా మాత్రం పాపము. ఒకరితో ఒకరు తగాదాలు కలిగి ఉంటే కూడా అది పాపమునకు నడిపించును. కాబట్టి పాపమునకు దొరకకుండా ఉండునట్లు జాగ్రత్తపడవలెను. "సులువుగా చిక్కులు పెట్టు పాపము" పౌలు హెబ్రీయులకు వ్రాస్తూ 12:1 యేసు కొండమీద బోధలు చేయుచు మత్తయి 5:9 లో సమాధానపరచువారు ధన్యులు, వారు దేవుని కుమారులనబడుదురు. యేసు మనలను సమాధానపరచువారు అని పిలిచెను. మనలో తగాదాలు లేక సమస్య ఉండుట వలన, ఆ సమస్యను పరిష్కరించవలసిన బాధ్యత మనకు ఉన్నది. అది బైబిలు విధానాలను అవలంభిస్తూ, పరిష్కరించాలి. కాబట్టి ఈ అధ్యాయములో తగాదాలను పరిష్కరించుట యొక్క ప్రాధాన్యతను, వాటి యొక్క విధానాలు, ఎలా వాటిని బైబిలు విధానాలను అనుసరిస్తూ పరిష్కరించాలో తెలుసుకుందాము.

## I. తగాదాలను పరిష్కరించుట యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొనుట ఎందుకు అవసరము?

### 1. తగాదాలు సంఘాలలో అన్ని సమయాలలో ఉండును.

- ప్రజలలో సమస్యను పరిష్కరించునపుడు, అప్పుడే సమస్య.
- సత్యము ఉండును కానీ అర్థం చేసుకొనుటలో సంబంధించాలి.

### 2. చాలా సంఘాల యొక్క సమస్యలు తగాదాలకు దారి తీయును

- అది సంఘాలను పట్టుకొని అభివృద్ధిని ఆపుచేయును
- చిన్న సమస్యలు పెద్ద తగాదాలకు దారి తీయును

### 3. తగాదాలు సులభముగా సంఘాన్ని విడిపోయేటట్లు చేయును

***"ఒక ఇల్లు తనకు తానే వేరుపడిన యెడల, ఆ ఇల్లు నిలువలేదు" – మార్కు 3:25***

- వేరు వేరు విధానాలతో సమస్యను చూస్తూ వ్యతిరేకించుట
- మన సామర్థ్యాన్ని అర్థం చేసుకొనుట

### 4. తగాదాను సమర్థవంతముగా పట్టుకొని సంగము ముందుకు కొనసాగునట్లు పని చేయాలి

- అభివృద్ధికి ఆటంకాలను తొలగించాలి
- అర్థం చేసుకొనుటకు ఒక విధానాన్ని సృష్టించి, భవిష్యత్తులో వచ్చే సమస్యను నిర్మూలించాలి

## II. తగాదాలు వచ్చుటకు మూలము

### 1. సభ్యుల మధ్యలో

- వేరు వేరు స్వభావాలు
- వేరు వేరు అనుభవాలు
- వేరు వేరు గమ్యములు మరియు లక్షణములు

### 2. సంఘకాపరికి, సభ్యులకు మధ్య తగాదా

- వేరు వేరు లక్ష్యాలు
- వేరు వేరు స్వభావాలు
- వేరు వేరు విధానాలు

### 3. సాంప్రదాయ సంబంధమైన లేక ప్రస్తుత పరిస్థితుల దృష్టాంతము

- సాంప్రదాయమునకు స్వతంత్ర వ్యతిరేకము
- సౌఖ్యమునకు అసౌఖ్యం వ్యతిరేకత
- స్థాపించబడిన దానికి మార్పు వ్యతిరేకత

### 4. వంశములు తరాల మధ్య తగాదాలు

- ఇప్పుడు మరియు అప్పుడు
- యవ్వనము మరియు వృద్ధాప్యము
- గట్టిగా మరియు నెమ్మదిగా

### 5. సేవకుల మధ్యలో తగాదాలు

- సంపాదనకు పోటీ
- ప్రజల కొరకు పోటీ
- సమాజము కొరకు పోటీ

## III. తగాదాలకు కారణములు

తగాదా రావటానికి ఆధారము ఉంటుంది, అది 3 వైపుల నుండి లేక మూలమూలల నుండి వచ్చును.

### 1. సాతాను

- సాతానుడు ప్రతిసారి మన చుట్టుప్రక్కల వుంటూ పాపము చేయుటకు మనలను శోధిస్తుంటాడు.
  ***"నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి, మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు" – 1 పేతురు 5:8***

### 2. మన పాప స్వభావము

- మనము పాపముతో జన్మించాము ఇది మనస్వభావం

  ***"శరీరము ఆత్మకును, ఆత్మ శరీరమునకు విరోధముగా అపేక్షించును, ఇవి ఒకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి. గనుక మీరు ఏది చేయ నిశ్చయింతురో వాటిని చేయకుందురు" – గలతీ. 5:17***

### 3. పాప లోకము

- లోకము చెడిపోయి అది మనలను కూడా చెరుపుతుంది

  ***"లోకములో ఉన్నదంతయు అనగా శరీరాశయు, నేత్రాశయు, జీవపుధంబమును, తండ్రి వలన పుట్టినవి కావు అవి లోక సంబంధమైనవే" – 1యోహాను 2:16***

## IV. సంఘర్షణకు కారణములు

### 1. స్పష్టము కాని దర్శనము, గమ్యములు, ప్రార్థన, ధ్యానము మరియు చర్చించిన తరువాత మార్చుకోవాలి.

- ప్రజలు లేక సమూహము వేరు వేరు దర్శనాలు, గమ్యములు కలిగి భేదములు తెచ్చును
- కేంద్రమైన దర్శనము లేదు

  ***"దేవోక్తి లేనియెడల జనులు కట్టులేక తిరుగుదురు" – సామెతలు 29:18***

### 2. సరియైన ప్రణాళిక లేకపోవుట

- వనరులను, వెలుగులోనికి తెచ్చుటకు, సరియైన ప్రణాళిక స్థలము లేక నెరవేర్చలేకపోవుట
- వనరుల కొరకు ప్రజలు వ్యక్తిగత అభిప్రాయములపై ఆధారపడును
- వనరుల కొరకు ప్రజలు ప్రస్తుత పరిస్థితి కొరకు పోటీపడును, భవిష్యత్తు కొరకు కాదు
- సంఘ వనరుల కొరకు ఏ విధమైన సంస్థ లేదు

### 3. సరియైన విధానము కాని శిష్యరికము

- ప్రజలు క్రైస్తవ సిద్ధాంతములు బోధింపబడలేదు.
- సంఘ నాయకత్వము ద్వారా క్రైస్తవ విలువలు తెలుసుకొనలేదు. బైబిలు తగాదాలు వాటి పరిష్కారం బోధింపబడలేదు
- బైబిలుపరమైన తగాదాల పరిష్కరణలు బోధింపబడకపోవుట

### 4. తక్కువ సమాచారము

- సంఘ అవసరతలను గూర్చి ప్రజలకు అవగాహన లేదు
- తరచుగా ప్రజలు ఒకరితో ఒకరు సరియైన విధముగా సంభాషించుకొనలేకపోవుట
- సంభాషణ వ్యతిరేకముగా ఉండకూడదు కాని సరియైనదిగా ఉండవలెను

### 5. సమస్యలను పరిష్కరించకపోవుట

- గత తగాదాలు పరిష్కరించకపోవుట
- ప్రస్తుత తగాదాలు పరిష్కరించకపోవుట
- పరిష్కరించగలిగిన సమస్యలు పరిష్కరించకపోవుట

## V. తగాదాలను గుర్తించుట

### 1. వేరు వేరు సూచనలు

- స్వాభావికముగా వ్యక్తమగు లక్షణములు
- వ్రాతపూర్వకమైన ఫిర్యాదులు
- సణుగుడులు, సమూహపు చర్చలు

### 2. తక్కువ (హెచ్చరిక) సూచనలు

- సంఘ కార్యక్రమాలలో వేరుగా ఉండుట
- పని జరగకపోవుట లేక ఆగిపోవుట
- సంభాషణ లేకపోవుట

## VI. సమస్యలను పరిష్కరించుట

***"మరియు నీ సహోదరుడు నీ యెడల తప్పిదము చేసిన యెడల, నీవు పోయి, నీవును అతడును ఒంటరిగా ఉన్నపుడు అతనిని గద్దించుము, అతడు నీ మాట వినిన యెడల నీ సహోదరుని సంపాదించుకొంటివి. అతడు వినని యెడల ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతిమాట స్థిరపరచబడునట్లు నీవు ఒకరినిద్దరిని వెంటబెట్టుకొని అతని యొద్దకు పొమ్ము.***

***అతడు వారి మాట వినని యెడల ఆ సంగతి సంఘమునకు తెలియచెప్పుము, అతడు సంఘపు మాటయు వినని యెడల అతనిని నీకు అన్యునిగాను, సుంకరిగాను ఎంచుకొనుము"*** **మత్తయి 18:15-17**

### 1. <u>నీవు ఎవరితోనైనా తగాదాలో ఉన్నపుడు</u>

***"నీ కంటిలో ఉన్న దూలమును చూడక , నీ సహోదరునితో సహోదరుడా నీ కంటిలో ఉన్న నలుసును తీసివేయనిమ్మని నీవేలాగు చెప్పగలవు. వేషధారీ, మొదట నీ కంటిలో ఉన్న దూలమును తీసివేయుము, అప్పుడు నీ సహోదరుని కంటిలో ఉన్న నలుసును తీసివేయుటకు, నీకు తేటగా కనబడును"***
***– లూకా 6:42***

1. తగాదాకు నీవైపు నుండి ఎంత తప్పు ఉన్నదో గుర్తించుము
    - నీకు నీవుగా జత్వము కలిగి ఉండుము. నీవు బాధ్యత వహించవలసిన తగాదాల కారణము గుర్తించుము (ఉదా:– కఠినత్వపు మాటలు, అసహ్య భాష, సణుగుడు, ఓర్పు లేకపోవుట మొ॥గునవి)
2. నీవు బాధ్యత కలిగియున్న తగాదాను ఒప్పుకొనుము
    - నీకు తగాదా వచ్చిన వ్యక్తిని కలిసినపుడు ఈ భావముతో దీనిని చేయుము

3. నీ చెడ్డ పనిని బట్టి క్షమాపణ కొరకు చూడుము
   - నీ చెడ్డ పనిని బట్టి క్షమాపణ నీవు అడిగినపుడు మరియు దానిని పొందుకొన్నప్పుడు అప్పుడు వారు చేసిన పనిని కూడా వారికి తెలియపరుచుము.
4. నీకు క్షమాపణ దొరికితే సమస్యకు పరిష్కారం దొరికినట్లే
5. క్షమాపణ పొందుకొనకపోతే మరియొక వ్యక్తి నిన్ను క్షమించనపుడు **మత్తయి 18:15-17**లో ఉన్నట్లుగా ఒకరు లేక ఎక్కువ మందిని నీ వెంట తీసుకొని వెళ్ళుము.

## 2. <u>నీవు సమస్యను ధ్యానము చేయుటకు పిలువబడ్డావు</u>

### 1. తగాదాను గుర్తించుము

- సమస్యను గుర్తంచి, సమస్య యొక్క భావము కాదు
- అందరు సమస్యలో నిమగ్నమై, సమస్య ఏమిటి లేనది కాదు మరియు దానికి బాధ్యులెవరు అనే దానిని చూడవలెను. సాధ్యమైతే వారు చేసిన తప్పులు వ్రాసినట్లయితే ఒకరిని ఒకరు క్షమించు కొనవచ్చును.

### 2. పాలిభాగస్థులను గుర్తింము

- అందులో ఎవరి భాగముందో దానిని గుర్తించుము
- అందులో వారు ఏలాగు కలుసుకున్నారో చూడుము (ఏ తప్పులు వారు జరిగించారు?)
- ఎందుకు వారు కలుసుకున్నారో చర్చించుము

### 3. బైబిలు ప్రకారముగా దానిని పరిష్కరించుము

- చేసే అన్నిటిని బట్టి దేవునిని మమిమపరచుము
- నీ కంటిలో ఉన్న దూలమును మొదట తీయుము (లూకా 6:42)
- ప్రతివారి దగ్గరకు వెళ్ళి క్షమాపణ అడుగుము.
- క్షమాపణ పొందుకుంటే, సమస్య పరిష్కరించబడినట్లే
- సమస్య పరిష్కరించబడకపోతే అప్పుడు **మత్తయి 18:15-17** ప్రకారము చేయుము

### 4. సమాధానకరముగా పరిష్కరించుము

- తగాదాలు అవకాశములను కల్పించును
- తగాదాను నీవు పరిష్కరించినపుడు పాపము చేయకుము
- ఊహించి పరిస్థితిని చెడ్డదిగా చేయవద్దు
- ఉన్నతమైన ఆజ్ఞలను జ్ఞాపకముంచుకొనుము
  - దేవుని ప్రేమించుము

    ***"నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలె ననునదియే" మత్తయి 22:37***
  - ఒకరినొకరు ప్రేమించుడి

    ***రెండవది ఆలాగు ఉన్నది "నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలె ననుదియే" – మత్తయి 22:39***

## VI. తగాదాను అధిగమించుట (Getting beyond Conflict):

### 1. మన సొంత పనులకు మాత్రమే మనము బాధ్యులము

- తెలివిగా జీవించుము

  ***"అజ్ఞానులలె కాక జ్ఞానులవలె నడచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి" – ఎఫెసీ. 5:15***

- హృదయములను మార్చువాడు దేవాది దేవుడు మాత్రమే

  ***"యెహోవా ఆత్మ నీ మీదికి బలముగా దిగివచ్చును; నీవు వారితో కలసి ప్రకటన చేయుచుండగా నీకు క్రొత్త మనస్సు వచ్చును" – 1సమూ. 10:6***

### 2. క్షమాపణ బలమైనది

- తగాదాలు నీ వెనుక వేయుము
- నీవు వెళ్ళుము మరి ఎన్నడు పాపము చేయకుము అని యేసు తన మాటలలో చెప్పెను

  ***"..ఆమె లేదు ప్రభువా అనెను. అందుకు యేసు నేనును నీకు శిక్ష విధింపను; నీవు వెళ్ళి ఇక పాపము చేయకుమని ఆమెతో చెప్పెను" – యోహాను 8:11***

### 3. సమాధానపరచువారు ధన్యులు

***"సమాధానపరచువారు ధన్యులు; వారు దేవుని కుమారులనబడుదురు" – మత్తయి 5:9***

## VII. తగాదా అన్నివేళలా చెడ్డది కాదు (Conflict is not always bad):

### 1. పాపము లేకుండా తగాదా సాధ్యము

(అదేదనగా రెండు వేరు అభిప్రాయాలుఒక సమస్యగా ఎలా సాధ్యపరచాలనేది, ఇద్దరు కలసి పనిచేసే ఒకే – రకమైన మంచి ఫలితమును తీసుకొనిరావలెను)

### 2. తగాదా బయటకు గుర్తించబడేటట్టుగా దానిని గుర్తించాలి

(అదేదనగా సరియైనదిగా సమస్య పద్ధతి ప్రకారముగా నిర్వచించబడినదిగా ఉండవలెను)

***"అజ్ఞానులలె కాక జ్ఞానులవలె నడచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి" – ఎఫెసీ. 5:15***

- హృదయములను మార్చువాడు దేవాది దేవుడు మాత్రమే

  ***"యెహోవా ఆత్మ నీ మీదికి బలముగా దిగివచ్చును; నీవు వారితో కలసి ప్రకటన చేయుచుండగా నీకు క్రొత్త మనస్సు వచ్చును" – 1సమూ. 10:6***

# తగాదాలు పరిష్కరించుట అభ్యాసం

| నీ సంఘంలో నీవు ఎదుర్కొనే కొన్ని తగాదాలు ఉదాహరణకు | వాటికి నీ యొక్క పరిష్కారములు వ్రాయుము |
|---|---|
| *1. నీ యొక్క యవ్వనస్థుల పరిచర్యను నడిపించు నాయకులు వారికివ్వబడిన వనరులు మరియు స్థానమును బట్టి సంతోషముగా లేకుండుట, ఎక్కువ అడుగుటు* | |
| *2. సంఘము కొరకైన నూతన కోణము విషయంలో పాస్టర్‌గారితో సంఘ పెద్దలు ఏకీభవించకపోవుట* | |
| *3. కొంతమంది పాత విశ్వాసులు సంఘంలో వినియోగిస్తున్న ఆధునిక సంగీతమును గూర్చి ఫిర్యాదు చేసి "పాత" పాటలనే కోరినపుడు* | |
| *4. నీ సంఘంలోని రెండు కుటుంబాలు కొంత భూమి విషయంలో చట్టపరమైన గొడవలు పడి వేరైనపుడు* | |
| *5. ఆరాధన నడిపించు నాయకుడు అక్రమ లైంగిక సంబంధాలు కలిగివున్నాడని వదంతులు ఉన్నపుడు* | |

అధ్యాయము - 8

# ఇతరులను శిష్యులుగా చేయుట

## Making Disciples

***"కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి బాప్తిస్మమిచ్చుచు..."***
**మత్తయి 28:19**

లోకములో సంఘము, ప్రజలను దేవునితో యేసుక్రీస్తు ద్వారా సంబంధమును ఏర్పరచుకొనుటకు సృజింపబడెను. ***"లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు."*** **(యోహాను 3:17)** సంఘ నాయకులుగా సంఘాన్ని నడిపించుట (మేనేజింగ్) కాదుగాని క్రీస్తు యొద్దకు వారిని నడిపించుటయే మన పని, దానిని మన శిష్యరికము అంటారు. మనము ప్రసంగించిన, బోధించిన, ఆరాధించిన, సువార్తీకరణ చేసిన "ఇతరులలో క్రీస్తు స్థాపించబడుటయే" మనము చూడాలి (**గలతీ. 4:19**) ఈ అధ్యాయములో శిష్యులను తయారుచేయుట యొక్క ముఖ్య అవసరతను గూర్చి, వాటి సూత్రాలు మరియు పద్ధతులను గూర్చి మరియు వాటిని ఏవిధముగా మన సంఘ విశ్వాసుల విశ్వాస పరిమాణమునకు అన్వయించబడునో తెలుసుకుందాం.

### బోధించుటకు శిష్యులను తయారు చేయుటకు గల మధ్య బేధమేమి?

- బోధించుట అనగా జ్ఞాన సమాచారమును ప్రవేశపెట్టుట, ఇది తెలుసుకొనుట
- శిష్యరికమనగా బోధించబడిన జ్ఞాన సమాచారము అన్వయించుకొనుట ఇది చేయవలసిన కార్యము

## I. శిష్యరికము యొక్క ఉద్దేశ్యము

### 1. ఇతరులలో క్రీస్తు రూపించబడుట

***"నా పిల్లలారా, క్రీస్తు స్వరూపము మీయందేర్పడు వరకు మీ విషయమై మరల నాకు ప్రసవ వేదన కలుగుచున్నది" - గలతీ. 4:19***

- ఇది సంఘము యొక్క గమ్యము
- తప్పిపోయిన ఒక కుమారుడు రక్షింపబడితే పరలోకమందు ఆనందించును.
  ***"అటువలె మారుమనస్సు పొందు ఒక పాపి విషయమై దేవుని దూతల యెదుట సంతోషము కలుగునని మీతో చెప్పుచున్నాను" - లూకా 15:10***

### 2. ఇతరులతో ఆత్మీయ వరములు వృద్ధి చేయుట

***"అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతి వానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహించబడుచున్నది" - 1కొరింథీ. 12:7***

- మీ సంఘ సభ్యులలో ఉన్నవారి ఫలము పనిచేయునట్లు చేయుట
- వారి ఫలములను ఉపయోగించుట

### 3. ఇతరులు సేవ జరిగించుటకు ఇతరులకు శిక్షణ ఇచ్చుట

***"దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు, దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది" - 1తిమోతి 3:16,17***

- సంఘ సభ్యుల యొద్దకు చేరుట
- సంఘ సభ్యులు కాని వారు క్రైస్తవులు కాని వారిని చేరుట

**4. సంఘు అభివృద్ధి చేయుట**

- శిష్యులు ఇతర శిష్యులను తయారుచేయుట

***"కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి" మత్తయి 28:19***

- నీ సేవ వ్యాప్తి కొరకు

**5. ఇతర నాయకులను తయారు చేయుట అనేది ముందుగా చెప్పబడిన విన్నపము**

- యోధులైన నాయకులు మొదట శిష్యులను తయారుచేయాలి
- గొప్ప విశ్వాసము నాయకుని కష్టతరమైన అంవము

## II. శిష్యరికము యొక్క సూత్రములు

**1. శిష్యరికమునకు అంతము లేదు**

***"క్రీస్తును గూర్చిన మూలోపదేశము మాని, సంపూర్ణులమగుటకు సాగిపోదుము" – హెబ్రీ. 6:1***

- ఎవ్వరు ఇందులో పట్టభద్రులు కాలేరు
- గమ్యము కొరకు యాత్ర అవసరమే

**2. ఇది సంఘుము యొక్క మొట్ట మొదటి ప్రాధాన్యత**

***"కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి" – మత్తయి 28:19***

- సంఘము ఈ ఉద్దేశ్యము చేత సృజింపబడెను
- సంఘములో ఉన్నవి అన్నీ వీటి ఉపయోగార్థమే
  - ప్రజలు శిష్యులైతే ఎక్కువ పరిచర్య చేస్తారు
  - ప్రజలు శిష్యులైతే సేవలో సహకరిస్తారు
  - ప్రజలు శిష్యులైతే వారు ఎక్కువ సంఘమునకు ఇస్తారు

**3. శిష్యరికమునకు సమయము పట్టును**

- ఒకే రాత్రిలో లేక ఉన్నపాటున ఇది జరుగదు
- ఒక పర్వతు నీవు ఏ విధంగా ఎక్కుతావు. ఒక్కసారేనా?

**4. శిష్యరికమునకు సామర్థ్యమవసరము**

- ప్రజలకు సేవ అవసరము
- ప్రజలకు ప్రోత్సాహము అవసరము
- ప్రజలు లెక్క అప్పజెప్పుట అవసరము

**5. శిష్యరికమునకు ప్రజలు అవసరము**

- ప్రజలను శిష్యులుగా చేయువారి జాబితాను చూడాలి.
- సాక్ష్యములు చెప్పుట ఉన్నతమైన సాధనాలు
- ప్రతి క్రైస్తవునికి వారితో నడుచుటకు ఒక సహోదరుడు లేక సహోదరి కావాలి

***"వారు పడిపోయినను ఒకడు తన తోడివానిని లేవనెత్తును, అయితే ఒంటరిగాడు పడిపోయిన యెడల వానికి శ్రమయే కలుగును, వాని లేవనెత్తువాడు లేకపోవును" – ప్రసంగి 4:10***

### 6. శిష్యరికమునకు కోరిక ఉండాలి

- ***"ఇతరులలో క్రీస్తు రూపించబడాలి"* (గలతీ. 4:19)** అనే కోరిక నీకుండాలి.
- మన విశ్వాసములో వృద్ధి చెందాలనే కోరిక ఉండాలి

  ***"దేవుని యొద్దకు రండి, అప్పుడాయన మీ యొద్దకు వచ్చును"* – యాకోబు 4:8II.**

## III. శిష్యరికము యొక్క సూత్రములు

### A. శిష్యత్వమునకు సూచనలు ఏమి?

1. <u>**విశ్వాసము**</u>

   ***"మనము విశ్వాసము మూలముగా జీవించువారము"* – 2కొరింథీ. 5:7**

   - శిష్యుడనగా విశ్వాసములో నడుస్తాడు
   - శిష్యుడు కష్ట సమయాలలో కూడా విశ్వాసములో నిలుచును

2. <u>**ఆరాధించుట**</u>

   ***"అందుకాయన నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ శక్తితోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననుదియే"* – మత్తయి 22:37**

   - శిష్యుడు, దేవుడు సర్వ శక్తుడని గుర్తించును
   - శిష్యుడు అన్ని వేళలా దేవునికి మహిమ చెల్లించును
   - శిష్యుడు ఆరాదనకు క్రమముగా హాజరగును

3. <u>**బైబిలు అధ్యనము**</u>

   ***"దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును నీతియందు శిక్షించుటకును ప్రయోజనకరమై యున్నది"* – 2తిమోతి 3:16–17**

   - శిష్యుడు అన్నివేళల దేవుని మార్గములను నేర్చుకుంటాడు.
   - శిష్యుడు దేవుని జ్ఞానము పొందుకొనుటకు ఆశపడును
   - శిష్యుడు సమాధానము కొరకు దేవుని వాక్యమును చూచును

4. <u>**ప్రార్థన**</u>

   ***"యెడతెగక ప్రార్థన చేయుడి"* – 1 థెస్సలోనిక. 5:17**

   - శిష్యుడు దేవునితో ప్రతిదినము మాట్లాడును
   - శిష్యుడు ఆత్మలో జీవించును
   - శిష్యుడు తన జీవితము కొరకు దేవుని చిత్తమును ఎరుగును

5. <u>**సేవా పరిచర్య**</u>

   ***"కాగా నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాసము ప్రభువు నందు వ్యర్థము కాదని యెరిగి స్థిరులును, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులై యుండుడి" – 1కొరింథీ. 15:58***

   - శిష్యుడు దేవుని శరీరమునకు పరిచర్య జరిగించును

- శిష్యుడు ఇతరులకు సేవ చేయును
- శిష్యుడు యేసు యొక్క మాదిరిని చూపును

6. **<u>సేవా సాక్ష్యము</u>**

   ***"అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినప్పుడు మీరు శక్తినొందెదరు. గనుక యెరూషలేములోను, యూదయ, సమరయ దేశములయందంతట భూదిగంతముల వరకును...." – అ.కార్య. 1:8***

- శిష్యుడు దేవుని కార్యములను ఇతరులకు చెప్పును
- శిష్యుడు నడిపించిన స్థలానికి శిష్యుడు వెళ్ళును
- శిష్యుడు ఇతర శిష్యులను తయారుచేయును

**B. శిష్యత్వపు ప్రణాళికను తయారుచేయుట**

1. శిష్యత్వమునకు నిర్ధిష్టమైన గురిని అభివృద్ధి చేయుము
2. సామర్థ్యపూరితమైన, బోధకులను, నాయకులను గుర్తించుము
3. చురుకైన వ్యక్తిగా ఉండుము
4. శిష్యత్వము కొరకు ప్రణాళికను ఏర్పరచుము

**మెట్టు 1 :** **<u>ఆరాధించుట</u>**కు ఆహ్వానం

- ఆరాధించుటకు ఆహ్వానించుట ద్వారా అన్నీ ప్రారంభమవుతాయి
- పరిశుద్ధాత్మ సన్నిధిని వారిని అనుభవించనియ్యుడి
- ప్రత్యేకమైన రీతిలో పరిశుద్ధాత్మ వారిని తాకనియ్యుడి
- తాకబడిన తరువాత, క్రీస్తును పొందుకొనునట్లువారిని ప్రోత్సహించుడి
- బహిర్గతముగా వారి విశ్వాసమును ఒప్పుకొనునట్లు వారిని చేయుడి

**మెట్టు 2 :** **<u>బైబిలు అధ్యయనము</u>** లోనికి వారిని ప్రవేశపెట్టుడి

- సాధారణ బైబిలు అధ్యయనములోనికి తీసుకురండి
  - క్రైస్తవ మూలములను బోధించుడి
  - విశ్వాసమూలముగా జీవించుట బోధించుడి
  - బైబిలు సిద్ధాంతమును బోధించుడి
- ప్రతి దినము వ్యక్తిగత బైబిలు అధ్యయనము చేయునట్లు ప్రోత్సహించుడి

**మెట్టు 3 :** **<u>ప్రార్థన</u>** జీవితమును ప్రోత్సహించుడి

- ప్రార్థన చేయుట నేర్పుడి
- ప్రార్థన పరిచర్యలో కలుపుడి

**మెట్టు 4 :** **<u>సేవ</u>** పరిచర్యలో కలుపుడి

- వారు తమ సంఘములో సేవ చేయాలి
  - సంఘ సభ్యునిగా సంఘమునకు సహకరించాలి
  - క్రీస్తు శరీరమైన సంఘమునకు పాలివానిగా చేయుము

- వారి సామర్థ్యము ప్రకారము వారిని సేవ జరిగించనివ్వాలి
    - వారికి కలిగిన ఆత్మీయ వరముల ప్రకారము వారిని చేయనివ్వాలి
    - ఇంకా వారికి ఇతర నైపుణ్యతలు, తలాంతులు కలిగి వుంటే, అవి కూడా ఉపయోగించవచ్చు.

**మెట్టు 5 :** సభ్యులను **<u>సేవలోనికి</u>** నడిపించుము

- సేవ అవకాశములు చూపుము
    - ప్రాంతీయముగా
    - జాతీయముగా
    - అంతర్జాతీయముగా
- సౌవార్తీకరణ తర్ఫీదు నియ్యుము
    - సాక్ష్యమును సిద్ధపరచుకొనుము
    - వారు ఎంతమందికి సాక్ష్యం చెప్పాలో వ్రాసుకొనవలెను
- సంఘ నాయకత్వమునకు మరియు సంఘము కొరకు వారకి తర్ఫీదు నియ్యుము

**మెట్టు 6 :** శిష్యులుగా ఉన్న సంఘ సభ్యులను **<u>శిష్యులను తయారుచేయుటకు</u>** నడిపింపుము

- ఇతరులు వృద్ధి చెందుటకు వారిని ప్రోత్సహించుము
- ఇతరులకు తర్ఫీదు ఇచ్చునట్లు వారికి తర్ఫీదు నియ్యుము
    - ప్రాంతీయముగా
    - జాతీయముగా
    - అంతర్జాతీయముగా
- సౌవార్తీకరణ తర్ఫీదు నియ్యుము
    - సాక్ష్యమును సిద్ధపరచుకొనుము
    - వారు ఎంతమందికి సాక్ష్యం చెప్పాలో వ్రాసుకొనవలెను
- సంఘ నాయకత్వమునకు మరియు సంఘము కొరకు వారకి తర్ఫీదు నియ్యుము

## C. నిరంతరము కొనసాగే అంచనా

- ప్రతి సంవత్సరము నీ యొక్క శిష్యరిక పరిమాణము, అభివృద్ధిని సరి చూచుకొనుము, ఈ క్రింది ప్రశ్నలు అడుగుము
    1. శిష్యరిక పని కొరకు మీలో ఎంతమంది పాల్గొన్నారు?
    2. మనకు ఎక్కడ జయము కలిగింది?
    3. మన సంఘ సభ్యులు వ్యక్తిగతముగా విశ్వాసములో అభివృద్ధి చెందారా?
    4. ఇది సంఘమునకు ఫలితమునిచ్చెనా? వ్యక్తిగతముగా
    5. మన సంఘములో దీని ప్రభావితమేమి?
- అవసరమైన చోట సర్దుబాట్లు చేసుకొనుము
    - పాల్గొన్నవారిని విజయ తరగతులు నిర్వహించుట ద్వారా ప్రోత్సాహపరచుము
    - ఇతరులను ప్రోత్సహించుటకు సాక్ష్యములు చెప్పుము.

# శిష్యులను తయారుచేయుట ఉదాహరణ

**నిబంధన:-** మీ ఆలోచనలతో క్రింది పట్టికను పూర్తి చేయుము. సంఘ శిష్యత్వ తర్ఫీదు కొరకు, ఏ విషయములు ఇందులో పొందుపరచవలెనో వాటి స్థాయి నిర్ధారించుము

- **క్రొత్త విశ్వాసి** **1 స్థాయి** (విశ్వాస ప్రారంభం)

| | | |
|---|---|---|
| 1. దేవుడెవరు? | 5. | 9. |
| 2. బాప్తిస్మం | 6. | 10. |
| 3. ప్రభురాత్రి భోజనం | 7. | 11. |
| 4. బైబిలు సిద్ధాంతం (పాత, క్రొత్త నిబంధన) | 8. | 12. |

- **సాధారణ విశ్వాసి** **2వ స్థాయి** (విశ్వాస ప్రారంభం)

| | | |
|---|---|---|
| 1. సృష్టి – ఆదికాండము | 5. | 9. |
| 2. ఆత్మీయ వరములు | 6. | 10. |
| 3. క్రొత్త నిబంధన సంఘ క్రైస్తవ జీవితము | 7. | 11. |
| 4. త్రిత్వము | 8. | 12. |

- **స్థిరమైన విశ్వాసి** **3వ స్థాయి** (విశ్వాస అభివృద్ధి)

| | | |
|---|---|---|
| 1. పాత నిబంధన చరిత్ర | 5. | 9. |
| 2. సాతాను – అపవాది | 6. | 10. |
| 3. విశ్వాసము – హెబ్రీయులు | 7. | 11. |
| 4. ఆత్మీయ అభివృద్ధి | 8. | 12. |

- **బలమైన విశ్వాసి** **4వ స్థాయి** (విశ్వాస కార్యము చేయువారు)

| | | |
|---|---|---|
| 1. వాక్యము బోధించుట | 5. | 9. |
| 2. సంఘ నాయకత్వము | 6. | 10. |
| 3. సేవ పరిచర్య | 7. | 11. |
| 4. కడవరి ప్రత్యక్షత | 8. | 12. |

### అధ్యాయము - 9

# పద్ధతితో కూడిన ప్రణాళిక

## Strategic Planning

***"మీలో ఎవడైనను ఒక గోపురము కట్టింపగోరిన యెడల దానిని కొనసాగించుటకు కావలసినది తన వద్ద ఉన్నదో లేదో అని కూర్చుండి తగులుబడి మొదట లెక్క చూచుకొనడా? చూచుకొనని యెడల అతడు దాని పునాది వేసి, ఒకవేళ దానిని కొనసాగింపలేకపోయినందున..."***

**లూకా 14:28-29**

సంఘ నాయకత్వంలో ప్రణాళిక అనేది ప్రాముఖ్యమైన సంగతి. రచయిత మరియు క్రిష్టల్ కేతిడ్రాల్, కాలిఫోర్నియా సంఘకాపరి అయిన రోబర్ట్ స్కల్లర్ చెప్పినది ఏమనగా "ప్రణాళిక చేయుటలో నీవు విఫలమైన యెడల విఫలమగుటకు నీవు ప్రణాళిక వేసినట్టు". స్పష్టంగా దర్శన సాధనలో శ్రేష్టమైన దాని కొరకు వాటిని అన్వయించును. ప్రణాళిక లేకపోవుట వలన సంఘాలు పరిమితి వనరులను విలువకట్టలేని సమయమును వృధా చేసుకొని మొత్తానికి దేవుడు పనిచేయ పిలిచాడో దానిని సాధించలేనివిగా ఉంటున్నాయి. ప్రణాళిక కలిగి ఉండుట వలన సంఘం తన మిగతా పనులను నిరోధించినట్టు కాదు. అయితే ప్రభావవంతమైన ఫలితాలు పద్ధతి ప్రకారం సాధించుటకు యిది పునాది వేయును. ఈ అధ్యాయంలో పద్ధతితో కూడిన ప్రణాళికలోని మూలకములను గూర్చి మనం సంభాషించి, మీ సంఘం కొరకు ఒక ప్రణాళిక ఎలా అభివృద్ధి చేయాలి అనేది చెప్పబడింది.

## I. పద్ధతితో కూడిన ప్రణాళిక అనగానేమి?

- పద్ధతితో కూడిన ప్రణాళిక అనగా ఒక దర్శనమును సాధించుటకు కార్యక్రమములను మరియు గమ్యములను నిర్వహించు కళ
- ఏ వనరులను నీవు ఉపయోగించాలో వాటిని ఎప్పుడు ఉపయోగించాలో మరియు వాటిని ఎలా అన్వయించాలో పద్ధతితో కూడిన ప్రణాళిక తెలుపును.

## II. సంఘమునకు ప్రణాళిక పద్ధతి ఎందుకు అవసరము?

- భవిష్యత్ కొరకు సంగతులను చిత్రించుటకు
  - భవిష్యత్ అభివృద్ధి మరియు ఫలించుటకు పునాదిని నిర్మించుటకు
    ***"నేను చెప్పు మాటల ప్రకారం చేయక – ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచుట ఎందుకు? నా యొద్దకు వచ్చి, నా మాటలు విని వాటి చొప్పున చేయు ప్రతివాడును ఎవని పోలియుండునో మీకు తెలియజేతును. వాడు యిల్లు కట్టవలెనని యుండి లోతుగా త్రవ్వి, బండమీద పునాది వేసిన వాని పోలియుండును. వరద వచ్చి ప్రవాహము ఆ యింటిమీద వడిగా కొట్టినను దాని కదిలింపలేకపోయెను. అయితే నా మాటలు వినియు చేయనివాడు పునాది వేయక నేలమీద యిల్లు కట్టిన దానిని పోలియుండును. ప్రవాహము దానిమీద వడిగా కొట్టగానే అది కూలివడెను"***
    **– లూకా 6:46-49**
  - అనేక సంఘ కార్యక్రమములను, పరిచర్యలను నిర్దేశించి మరియు నడిపించుటకు
- దాని యొక్క సేవలే దర్శనము నుండి తొలగిపోకుండా ఉండుటకు
  - "ముఖ్య సంగతి"ని ముఖ్య సంగతిగా ఉంచుటకు
    ***"ఇంత గొప్ప సమూహము మేఘమువలె మనలను ఆవరించియున్నందున మనముకూడ ప్రతి భారమును, సుళువుగా చిక్కులపెట్టు పాపమును విడిచిపెట్టి... మనయెదుట ఉంచబడిన పందెపు రంగంలో ఓపికతో పరుగెత్తుదము."*** **– హెబ్రీ. 12:1**
  - కలుపును నియంత్రించుటకు
- వనరులను ప్రభావితంగా, ఉపయోగకరంగా వాడుటకు
  - వనరులు ఉపయుక్తంగా చేయుటకు
  - అందుబాటులో ఉన్న వనరుల నుండి కావలసినంత ఫలితాన్ని రాబట్టుట

- భవిష్యత్‌లో ఎలాంటి పోట్లాటలు లేకుండా ఉండుటకు
  - అందుబాటులో ఉన్న వనరుల విషయంలో గొడవలు లేకుండుట
  - విరుద్ధమైన గమ్యములు లేకుండుటకు

## III. ప్రణాళిక పద్ధతిలో యిమిడి ఉండేవి ఏమిటి?

ప్రణాళిక పద్ధతికి 7 మూల విషయాలు కలవు. అవి :

### 1. దర్శనము మరియు గమ్యము వివరణ

- నీవు సాధించాలని ప్రయత్నిస్తున్న దర్శనము వివరించు
- దర్శనమును సాధించుటకు నీ యొక్క ***గమ్యము?***

### 2. అవసరతల కొరకు వివరణ

- నీ దర్శనమును నెరవేర్చుకొనుటకు నీకు ఏమి అవసరమో చెప్పాలి
- నీకు **ఏమి** అవసరమో దానిపై దృష్టి పెట్టాలి కాని, ఎలా పొందుకోవాలనే దానిమీద కాదు.

### 3. కార్యక్రమాల ప్రణాళిక

- చేయ తలపెట్టిన కార్యక్రమాలు ఏమిటో గుర్తించుట
  - కార్యక్రమాలు **ఏ** క్రమంలో పూర్తి చేయాలో నిర్ధిష్టపరచుట
  - నీవు ఏది ఖచ్చితంగా చేయాలనుకుంటున్నావో సూచించుము
- ఏ కార్యక్రమము ప్రాధాన్యత కలిగివుందో తెలుసుకోవాలి
- ఆ కార్యక్రమములలో లేక ప్రణాళికలో పద్ధతిని పూర్తి చేయవలసివుంది.
  - కొన్ని కార్యక్రమాలు మిగతా కార్యక్రమాలకంటె ముందుండాలి
  - కొన్ని కార్యక్రమాలు నీ యొక్క సేవను క్లిష్టపరచును

### 4. సమయము

- ఒక కార్యక్రమాన్ని ఎప్పుడు చేయబోతున్నావో సూచించును
- ఒక్కొక్క కార్యక్రమం ఎంతకాలం పడుతుందో గుర్తించుట
- ఒక కార్యక్రమం ఎప్పుడు పూర్తిచేయబడుతుందో గుర్తించుట

### 5. వనరులు

- ప్రస్తుతం ఉన్న వనరుల అవసరత ఏమిటి?
  - పనిని చేయుటకు ఏ ప్రజలు కావాలో చెప్పుట
  - కావలసిన పరికర సామాగ్రిని గుర్తించుట
  - కావలసిన ఆర్థిక వనరులు నిర్ణయించుట
- కొత్త అవసరమైన వనరులు ఏమి?
  - సదుపాయాలు
  - పరికరాలు
  - ప్రజలు
- ఏవిధమైన శిక్షణ అవసరం?
  - ప్రజలు సేవను చేయాలి
  - ప్రజలు సేవ చేయగలిగి ఉండాలి

### 6. నేర్పులు

- నీవు కలిగి ఉన్న కొన్ని అవకాశములను గుర్తించు
- నీ తోటి సభ్యులు కలిగి ఉన్న నైపుణ్యాలను ఎలా ఉపయోగించుకుంటున్నామో గ్రహించుకోవాలి.
- నీవు కలిగి ఉన్న వనరులను ఎంత వరకు ఉపయోగించుకుంటున్నావో గ్రహించుకోవాలి.

7. **నిర్వహణ**
- అధికారం ఎవరికుందో నిర్ణయించు
  - ప్రణాళిక తీర్మానాల కొరకు
  - ఆర్థిక తీర్మానాల కొరకు
- ఎవరు బాధ్యత వహించాలో తెలుసుకొనుట
  - ప్రణాళిక గమ్యములు చేరుటకు
  - నిర్ధిష్టమైన పనులు నెరవేర్చుటకు
- ఏ బృందములో కావాలో, వారిపై ఎవరుంటారో నిర్ణయించు

## IV. ప్రణాళిక పద్ధతిని మనం ఎలా వృద్ధి చేయాలి?

పద్ధతిలో కూడిన ప్రణాళికను అభివృద్ధి చేయుటకు ఉపయోగించు కొన్ని ప్రధానమైన మెట్లు

1. **ప్రణాళికను చేయు గుంపును నిర్వహించు**
- ముఖ్యమైన ప్రజలను ఏరుకో
- ఆ పనికి సరిపోయే వారిని లేక ఆ అనుభవం ఉన్న వారిని ఏర్పరచుకో
- ప్రాజెక్టు కొరకు భారం కలిగినవారిని చేర్చు

2. **నీ యొక్క ప్రణాళిక మరియు గమ్యములను బాహ్యంగా ఒక్క మాటలో చెప్పు**
- సులువైన మాటలతో ప్రారంభించు
- నీ నిర్వచనమును, ముఖ్య ఉద్దేశ్యమును నిర్వహించు

3. **ప్రణాళికకు వివరణను జోడించు**
- నీవు చేయుటకు తలపెట్టిన కార్యక్రమాల పట్టికను నిర్ణయించు
- ప్రతీ విషయాన్ని వివరంగా మాట్లాడు
  - సమయము
  - వనరులు
  - నేర్పులు
  - నిర్వహణ
- బృందములోని అందరి ఆలోచనలు, లేక సలహాలను గౌరవించు
- ప్రణాళికను విస్తృతపరచు

4. **సంఘములోని యితరుల తలంపులు సమకూర్చవలెను**
- ప్రణాళికను వృద్ధిచేయుటకు లేక కొత్త ఆలోచనలను పరిచయం చేయుటకు
- ఉపయోగపడే ఇతర కోణములను తెలుసుకొనుటకు
- అభివృద్ధి కుంటుపడకుండా లేక ఆటంకపరచబడకుండా

5. **లిఖితపూరవకమైన కాగితమును సిద్ధపరచు**
- రాయబడిన ఆలోచన, వివరించుటకు సహాయమగును
- దానిపై విమర్శించుటకు యితరులకు పంచవచ్చును
- మాటలకు మరియు విషయాలకు అది మూలమగును
- ఇది ప్రణాళిక నుండి గ్రాహ్యమైన ఫలము

6. **ప్రణాళికను చివరిగా ఆలోచించు**
- వ్రాయబడిన చివరి ప్రణాళిక పద్ధతిని సిద్ధపరచవలెను
- బృందములోని సభ్యులందరు ప్రణాళికను చదవనీయవలెను
- బృందంలోని ప్రతి సభ్యుని యొక్క సంతకము లికితపూర్వకమైన కాగితంపై చేయవలెను.
  - ఒప్పందాన్ని అంగీకరించాలి
  - భవిష్యత్తులో కలిగే వివాదాలను దూరం చేయాలి

7. **ప్రణాళికను సమాచారపరచు**
- లిఖిత కాపీలను ముఖ్యులందరికీ యివ్వవలెను
- నీయొక్క ప్రణాళికను ప్రజల ముందు పెట్టవలెను

# ప్రణాళిక పద్ధతి యొక్క పని

దర్శనము వివరణ ______________________________

______________________________

______________________________

**గమ్యము # 1 :** ______________________________

కార్యక్రమములు (నీవు సాధించవలసిన గమ్యమును క్రమములో వ్రాయవలెను)

1. ______________________________
2. ______________________________
3. ______________________________
4. ______________________________
5. ______________________________

**గమ్యము # 2 :** ______________________________

కార్యక్రమములు (నీవు సాధించవలసిన గమ్యమును క్రమములో వ్రాయవలెను)

1. ______________________________
2. ______________________________
3. ______________________________
4. ______________________________
5. ______________________________

**గమ్యము # 3 :** ______________________________

కార్యక్రమములు (నీవు సాధించవలసిన గమ్యమును క్రమములో వ్రాయవలెను)

1. ______________________________
2. ______________________________
3. ______________________________
4. ______________________________
5. ______________________________

అధ్యాయము - 10

# ధనమును యాజమాన్యము చేయుట

## Managing Money

***"ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా వుండలేడు"***

**మత్తయి 6:24**

అన్ని పరిచర్యలను నడిపించుటకు కొంత ధనము అవసరము. వారి సభ్యుల నుండి వచ్చు బహుమతులు మరియు విరాళముల మీద ఆధారపడుదురు. సంఘ నాయకునిగా, విరాళములు అన్నియు సక్రమముగా నమోదు చేయబడుట మరియు వాటి ఖర్చు వివరములను సక్రమముగా లెక్క చూచు బాధ్యతను వారు కలిగివుండవలెను. ఇది సాధారణముగా చట్టపరమైనది. కాని మరి ముఖ్యముగా బైబిల్ ప్రధానమైన ఆజ్ఞగా వున్నది. మీ సంఘము లేదా పరిచర్య యొక్క ధనమును సక్రమముగా సరిచూచుట ఆనునది దేవునికి తెలియపరచుచున్నది. మరియు మీరు నమ్మకస్తులని తెలుపుచున్నది. ధనమును సక్రమముగా వినియోగించుటలో విఫలమైనచో అది వివిధ రకములైన నష్టములకు నడిపించును అని బైబిల్ గ్రంధము హెచ్చరించుచున్నది. ఈ అధ్యాయంలో ధనము సక్రమముగా వినియోగించుట ఎంత ప్రాముఖ్యమో చూడగలము. మరియు వాటి నియమములలో ధనము యెడల యదార్థతను సాధన చేయుట మరియు వాటి లాభములు తెలుపును.

## I. ధనమును సక్రమముగా వినియోగించుట ఎందుకు ప్రాముఖ్యము?

**1. ధనమును అనేక సమస్యలకు కారణము అని బైబిల్ తెలుపుచున్నది.**
***"ఎందుకనగా ధనాపేక్ష సమస్త కీడులకు మూలము" – తిమోతి 6:10***

- ధనమును సక్రమముగా సర్దుబాటు చేయకపోవుట ఒత్తిడి మరియు సమస్యలకు దారితీయును.
    - ఇతర పాపములు (అబద్ధం, దొంగతనం, మోసం మొదలైనవి)

      ***"యదార్థవంతులకు నీతియే రక్షణము, భక్తిహీనత పాపులను చెరిపివేయుట"***

      **– సామెతలు 13:6**
    - ఇది బంధములను నాశనం చేయును

      ***"యదార్థముగా ప్రవర్తించువాడు నిర్భయముగా ప్రవర్తించును. కుటిలవర్తనుడు బయట పడును"* – సామెతలు 10:9**
- ధనము గమ్యం కాదు, అది గమ్యం చేరుటకు అవసరమైనది
    - ధనము అనునది నీవు గమ్యము చేరుకొనుటకు ఉపయోగపడు దానిగా వున్నది.
    - ఆయన పనిచేయుటకు దేవుడు కావలసిన వాటిని సమకూర్చును.
- ప్రజల కిచ్చిన ధనము యొక్క నమూనా లెక్క వ్రాయబడాలి
    - అది తరచుగా చెడు నిర్ణయాలకు దారితీయును
    - చెఱశాలకు వెళ్ళునట్లు చేయును
- ధనము అనునది దేవుడు లేక ఆరాధించుటలో విగ్రహంగా మారుట

  ***"ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా వుండలేడు" – మత్తయి 6:24***
    - ధనమును వెతుకుతున్నట్లయితే నీవు నిజదేవుణ్ణి వెదుకుటలేదు.
    - ధనమునకు బానిస అవుట వలన నీవు క్రీస్తులో స్వతంత్రమును కోల్పోవుదువు.

### 2. ధనమును సరియైన రీతిలో ఉపయోగించపోవుట దేవుని మోసము చేయుట

- సంఘమునకు ధనము ఇవ్వబడిన అది దేవునికి ఇచ్చినది.
    - మనము కలిగియున్న సమస్తము ఆయనవే, మనము ఆయన పరిచారకులం
    - మన సంపదలకు సంబంధించి వాటిని ఏమి చేయవలెనో దేవుడు గొప్ప ప్రణాళిక కలిగియున్నాడు.
- ధనమును ఉపయోగించవలసిన రీతిలో ఉపయోగించకుంటే అది దొంగతనము
    - నీవు సంఘం నుండి దొంగిలించుచున్నావు
    - నీవు దేవుని నుండి దొంగిలించుచున్నావు (**మలాకీ 3:8**)
    - అపహరణ ప్రేమను వ్యక్తపరచదు

    ***"ప్రేమ పొరుగువానికి కీడు చేయదు" – రోమా 13:10***

### 3. ధనమును సరియైన రీతిలో సర్దుబాటు చేయకపోవుట విఫలమైన పరిచర్యకు గుర్తు

- పరిచర్యలో విఫలం అనగా ధనమును జ్ఞానయుక్తంగా ఉపయోగించక పోవుట కాదు (దేవుని వనరులు)
    - దేవుని వరములను జ్ఞానయుక్తంగా దేవుని రాజ్య ఫలముల కొరకు ఉపయోగించుట
    - దేవుని వరములను దేవుని మహిమార్థం వాడుట

### 4. మంచిగా ధనమును సర్దుబాటు చేయుట ద్వారా నమ్మకమును నిర్మించుట

- నీవు ధనమును స్వాధీనపరచలేకపోతే, నీవు ఆత్మీయ విషయములను స్వాధీనపరచలేవు

    ***"మీరు అన్యాయపు సిరి విషయములో నమ్మకముగా ఉండని యెడల సత్యమైన ధనమును ఎవరూ మీ వశము చేయును?" – లూకా 16:11***

- నీవు దేవుని నమ్మినట్లయితే ప్రజలు నిన్ను నమ్మెదరు

    ***"మిక్కిలి కొంచెంలో నమ్మకముగా ఉండువాడు ఎక్కువలోను నమ్మకముగా ఉండును, మిక్కిలి కొంచెంలో అన్యాయంగా వుండువాడు ఎక్కువలోను అన్యాయంగా వుండును" – లూకా 16:10***

## II. ధనమును సర్దుబాటు చేయుటకు నియమములు ఏమిటి?

***"అతడు మీకు నిర్ణయింపబడిన దానికంటే ఎక్కువ తీసుకొనవద్దని వారితో చెప్పెను ….. ఎవని మీదను అపనింద మోయకయు, మీ జీవితములలో తృప్తి పొందియుండుడని వారితో చెప్పెను" – లూకా 3:13–14***

### 1. దేవుని సమకూర్చిన దానికి నీవు సంతృప్తి కలిగివుండు

- నీకు ఏది అవసరమో అదే ఆయనను అడుగుము
- నీ అవసరతలు తీర్చుటకు దేవునియందు నమ్మిక యుంచు.

### 2. ఉద్దేశించబడని ప్రణాళికల కొరకు ధనమును ఉపయోగించకు

- దనము ఒకదాని గురించి అడిగి మరొక దాని కొరకు ఉపయోగించకు
- ప్రజలు ఇచ్చుటను గౌరవించు

### 3. సంఘ ధనమును వ్యక్తిగంగా కోరికలకు ఉపయోగించకు

- వ్యక్తిగత కోరికల నిమిత్తం సంఘ ధనమును ఎన్నడూ తీసుకొనకుము
- ఇతర వ్యక్తిగత అవసరములు, కోరికల కొరకు సంఘ ధనమును ఇవ్వకు

### 4. స్వీకరించిన ధనము అంతటికీ లెఖ్ఖఉండవలెను

- పొందుకున్న అన్ని బహుమతులు మరియు ఆదాయములను నమోదు చేయవలెను
- విరాళములు దేని ఉద్దేశం కొరకు ఇచ్చియున్నారో దాని నమోదు చేసి వారిని గౌరవించుము.
- సరియైన మరియు తాజా సమాచారము ఉంచవలెను

### 5. వినియోగించిన ధనమును లెఖ్ఖ వ్రాయవలెను

- ఖర్చు వివరములన్నియు నమోదు చేయవలెను
- అన్ని ఖర్చుల యొక్క రశీదులను వుంచవలెను

### 6. ఎక్కువ విలువైన వాటి కొనుగోలుకు క్రమమైన పద్ధతి స్థిరపచుము

- ఎక్కువ విలువైన వసుతవులు కొనుటకు ఒక వ్యక్తినే అధికారం కలిగియుండుటకు అనుమతించకు
- ఎక్కువ విలువైన వస్తువుల కొనుగోలుకు చెక్కు మరియు డబ్బు వాడు పద్ధతిని స్థిరపరచుము
- ధనమును విడుదల చేయుటకు అనుమతిపత్రం లేదా చెక్కుల యొక్క అవసరం అనుమతిలోఉంచాలి

### 7. క్రమముగా ఆర్థిక వివరాలను ప్రచురించుము

- స్వీకరించిన మొత్తం
- వినియోగించిన మొత్తం
- మిగిలిన మొత్తం

### 8. సంఘ ఆర్థిక వ్యవహారమును వివిధ కాలములలో విశ్లేషించుటకు స్వతంత్రులైన వారిని వినియోగించాలి

- మీ సంఘ ఆర్థిక పత్రాలను చూచుటకు సంఘం వెలుపల వ్యక్తిని నియమించండి
- సంవత్సరమునకు ఒకమారు ఆర్థిక లావాదేవీలను సరిచూసి పత్రాలు సిద్ధపరచాలి (ఆడిట్)

## III. ధన క్రమబద్ధీకరణకు మంచి పద్ధతులను ఏవిధముగా సాధన చేయగలవు?

### 1. పదివయ వంతు (10%) గూర్చి బైబిల్ సంబంధ అంశాన్ని బోధించు

***"ప్రతి సంవత్సరమును మీ విత్తనముల వంటలో దశమ భాగమునుఅవశ్యముగా వేరుపరచవలెను"***

**– ద్వితీయోప. 14:22**

- పదివయ వంతు ఇచ్చుటలో మాదిరిగా వుండుము
- ప్రథమ ఫలములు ఇచ్చుటను ప్రోత్సహించుము (**సామెతలు 3:9**)

### 2. ఆర్థిక విషయములలో యదార్థతను ప్రదర్శించుము

- రాబడి మరియు ఖర్చు వివరములు నమోదు
- మీ ఋణములను మొదటి చెల్లించవలెను
- సంఘ ఆదాయమును పరిశీలించుటకు లెఖ్ఖలు చేయుటకు ఒక క్రమపద్ధతిని ఏర్పరచుము

### 3. నీ అవసరతలు సమకూరుటకు దేవునియందు నమ్మికయుంచుము

- నీకు అవసరమైన దానిని ఆయన నీకు అనుగ్రహించును
- దేవుడు ఆయన ప్రజలను చూచును

***"ఇహమందు ధనవంతులైనవారు గర్విష్టులుకాక, అస్థిరమైన ధనమునందు నమ్మికయుంచక, సుఖముగా అనుభవించుటకు సమస్తమును మనకు ధారాళముగా దయచేయు దేవుని యందే నమ్మికయుంచుడని ఆజ్ఞాపించుము"* – 1తిమోతి 6:17**

### 4. సంఘ ఆర్థిక విషయాలను సంఘ సభ్యులు తెలుసుకొనుటను అనుమతించుము

- మీ సంఘ సభ్యుల నుండి ఆర్థిక విషయములను మరుగుచేయకు
- అన్ని ఖర్చులు రాబడి విషయములో నమ్మకంగా బహిరంగంగా వుండ

## IV. మంచి ఆర్థిక క్రమబద్ధీకరణ వలన కలుగు లాభములు ఏమిటి?

### 1. మీ సంగ సభ్యులలో నమ్మకమును నిర్మంచు

- వారు ధనం విషయంలో నమ్మినట్లయితే మిగతా అన్ని విషయములలో వారు నిన్ను నమ్మెదరు
- మీ సంగ సభ్యులు ధనం విషయంలో మరి ఎక్కువగా నమ్మినట్లయితే వారు మిమ్మును వెంబడించెదరు
- మరి ఎక్కువైన ఆర్థిక విషయాలను చూచుటకు మీ సంఘ సభ్యులు మీపై నమ్మకముంచుదురు

### 2. కఠినమైన సమస్యలను మీరు అధిగమించెదరు/తప్పించెదరు

- సాతానుడు మిమ్మును శోధించలేడు
- లోభము నీలో ఉండదు
- మీ సంఘమునకు మీరు మాదిరిగా, నీతిమంతునిగా మరియు నిష్కపటముగా వుందురు

### 3. దేవుని శక్తి ఏమి చేయగలదో దానిని మీరు నేర్చుకొందురు

- మీ అవసరతలను దేవుడు ఏవిధంగా మొదటిగా మీకు సమకూర్చునో చూచెదరు
- ఆయన వాగ్దానముల యందు నమ్మకంతో మీరు వృద్ధి పొందెదరు
- ఆయనను మొదట వెదకుట మీరు నేర్చుకొందురు

***"కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును"* – మత్తయి 6:33.**

# ధనమును క్రమపరచు సాధన

ధనమును క్రమపరచుటను వృద్ధిపొందించు వాటిని ఈ రోజు చేయగల వాటిని వ్రాయుము

1. ______________________________

2. ______________________________

3. ______________________________

4. ______________________________

5. ______________________________

6. ______________________________

7. ______________________________

8. ______________________________

9. ______________________________

10. ______________________________

**అధ్యాయము - 11**

# మీ సమయమును యాజమాన్యం చేయుట

## Managing Time

***"సమయము వచ్చుననియు న్యాయము జరుగుననియు జ్ఞానులు మనసున తెలిసికొందురు; ప్రతి సంగతిని విమర్శించు సమయము"***
**ప్రసంగి 8:5–6**

చేయు ఉద్యోగము ఏదైనా, సందర్భమేదైనా మనకున్న వనరులు మరియు సమయమునకు లోబడే మనము అనేక గమ్యములు సాధించాలని ప్రయత్నిస్తున్నాము. మిగతా వనరులను తిరిగి కొనవచ్చు లేక సంపాదించవచ్చు. అయితే సమయం ఎన్నటికి తిరిగిరానిది. గతించిన సమయం ఎన్నటికిని తిరిగిరాదు. తిరిగి కొనలేము, తిరిగి ఉపయోగించలేము, తిరిగి సంపాదించలేము. కావున మన సమయమును ఎలా గడుపుతున్నాము, ఎలా వినియోగిస్తున్నాము అనే విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మొత్తంగా మనకు ఎంత సమయం ఉందో ఎవరికీ తెలియదు. ఎందుకనగా ప్రభువు మనలను తన గృహమునకు ఎప్పుడు పిలుచునో తెలియదు. కావున సమయమును సద్వినియోగం చేయాలి. సమయ యాజమాన్యమును గురించి ఎన్నో పుస్తకాలు వ్రాయబడ్డాయి. అయితే కూలంకుశంగా మీరు సమయాన్ని శక్తివంతంగా ఎలా ఉపయోగించాలో కొన్ని నియమాలు పద్ధతులు చూస్తాము. ఈ అధ్యాయములో సమయాన్ని వినియోగించుటలోని ప్రాముఖ్యత, కొన్ని నియమాలు, ఎలా సమయాన్ని వినియోగించాలి, శక్తివంతంగా వినియోగించుటకు రెండు పరికరాలు మొదలుగునవి చూస్తాము.

## I. నీ సమయమును యాజమాన్యం చేయుటలోని ప్రాముఖ్యత

### 1. పరిచర్య పని పూర్తిచేయుటకు అది సహకరించును

- నీవు చేయాలని తలంచినవి చేయగలుగుటకు
- ప్రాముఖ్యమైన పనిమీద దృష్టి పెట్టుటకు
- ఖాళీలను తగ్గించుటకును

### 2. వృధా సమయమును తొలగించుటకు

***"దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు అజ్ఞానులవలె కాక జ్ఞానులవలె నడుచుకొనుడి" – ఎఫెసీ. 5:15***

- తక్కువ ప్రాధాన్యత గల కార్యక్రమములకు నీవు ఎక్కువ సమయం గడపవు
- ఉత్పత్తి చేయలేని సమయమును గూర్చి వివేచన కలిగి ఉంటావు.
- తరువాత ఏమి చేయాలి అని ఆలోచించుచూ సమయాన్ని వృధా చేయవు.

### 3. త్వరగా ముగించవలసిన వాటిని, ప్రాముఖ్యమైన వాటిని, ప్రాముఖ్యమైన గమ్యములను పూర్తి చేయుటకు అది నిన్ను సమర్థునిగా చేయును

- సమయానికే పనులు, ముగించవలసిన వాటి విషయంలో నీవు ముందు ఉంటావు కనుక వాటిని పోగొట్టుకొనవు
- గమ్యము వైపునకు నిలకడగా పనయించుటకు
- నీ కార్యక్రమాలు క్రమమైనవిగాను, ప్రాధాన్యత కలిగినవిగాను ఉండును

### 4. ఉద్యోగములో ఒత్తిడిని తొలగించును

- చాలా ప్రాముఖ్యమైన దానిని పోగొట్టుకున్నాను అనే కలవరమును అది తగ్గించును
- అవి నీకు కార్యక్రమాలపై పనులపై మరింత నియంత్రణను ఇచ్చును
- విరామమునకు, విశ్రాంతికి నీకు సమయముండును
- నీ వెళ్ళుతూ దేవునికి వెళ్ళనియ్యి

  ***"యెహోవా యెదుట మౌనగాము ఉండి ఆయన కొరకు కనిపెట్టుకొనుము" – కీర్తన 37:7***

  ***"ఊరకుండుడి, నేనే దువుడనని తెలుసుకొనుడి" – కీర్తన 46:10***

### 5. అవసరములలో అందుబాటులో ఉండేటట్లు అది నీకు స్వేచ్ఛ సమయమును ఇచ్చును

- స్వల్పకాల ఇబ్బందులను చూచుటకు అది నీకు సహకరించును
- గడువు కాలములో ప్రాధాన్యత గల విషయాలలో జోక్యమును నీకు యిచ్చును

## II. సమయ యాజమాన్యము యొక్క నియమావళి

***"నీ అభివృద్ధి అందరికీ తేటగా కనబడు నిమిత్తము వాటిని మనస్కరించుము, వాటియందే సాధకము చేసికొనుము" – 1తిమోతి 4:15***

### 1. నీ కార్యక్రమములను ప్రాధన్యతా క్రమంలో పెట్టు

- దాని ప్రాముఖ్యతను బట్టి
- అది ఎప్పుడు జరుగుట అవసరమో దానిని బట్టి
- నీ సమర్పణలను బట్టి

### 2 నిర్ధిష్టమైన గమ్యములను ఏర్పరచు

- ఆ పని ఎప్పుడు పూర్తి అవ్వాలి
- ఒక కార్యక్రమునకు ఎంత సమయం యివ్వాలి
- ఆ పనిని లేక కార్యక్రమాన్ని ఎవరు చేయాలి

### 3. ఒకేలాగ ఉండే కార్యక్రమాలను కలిపి పెట్టు

- శక్తివంతులుగా చేయుటకు గుంపుగా కార్యక్రమాలు చెయ్యి
  - ఫోన్ పిలుపులు, ఉత్తరాలు
  - సలహాలకు సమయములు
  - ప్రసంగం, బోధ సిద్ధపరచుట
  - సమావేశాలు
- ఒక రకమైన కార్యక్రమము నుండి వేరొకరకమైన కార్యక్రమములోనికి దూకవద్దు
  - నీవు దృష్టి దిగజార్చుకుంటావు
  - చేసిన దానిని నీవు పోగొట్టుకోవచ్చు
- మారునప్పుడు నీవు కొద్ది సమయాన్ని వృధా చేస్తావు
  - ఒక కార్యక్రమము నుండి మరొక కార్యక్రమాన్ని ప్రారంభించుటకు చాలా సమయం నీవు నష్టపోతున్నావు
  - చేయుటకు ఒక పద్ధతి నీకుంటే పనులు సజావుగా సాగుతాయి

**4. నీ తీర్మానాలను ప్రతిరోజు అమర్చుతుండు**

- తరువాత చేయు తీర్మానాలను **ఆలస్యం** చేయి
- తీర్మానాలను చేయు అర్హత గలవారికి **అప్పగించు**
- ఏ విషయాలలో నీవు సరియైన తీర్మానం చేయాలో **నిర్ణయించుకో**

**5. నీ దైనందిన కార్యాచరణలో మార్పులను సేకరించు**

- ప్రతి నిమిషమునకు ఒకే 'ఏక' పద్ధతిని నిర్ణయించుకో
- నీవు ఊహించని వాటిని గురించి తలంచవలెనని నీ పనిని ప్రభావితం చేయనీయవలెను
- సమయం గడచిన కొలది అది విరుగగొట్టుటకు, కట్టుటకు అనుమతినివ్వు
- దేవుడు నీ ప్రాధాన్యతలలో మార్పును కలిగించుటకు అనుమతించు
    - ఒక క్రొత్త సేవ అవకాశం ద్వారా
    - ఒక క్రొత్త కోణం ద్వారా

**6. మధ్య ఆటంకములను త్వరితముగా పరిష్కరించు**

- ఆలస్యంగా పరిష్కరించబడే ఆటంకములను పరిష్కరించు
- సమస్యను వినిన తరువాత ఆలస్యం చేయాలో, వెంటనే చేయాలో తీర్మానించుకో
- త్వరితముగా నీవు తీర్మానించుకోగలిగితే అలా చేయి, అయితే ముందుకు పో

## III. నీ సమయమును సద్వినియోగపరచుట ఎలా?

**1. నీ దినమును అమర్చుకో**

- చేయవలసిన పనుల జాబితాను తయారుచేసుకో
    - ఈ రోజు ఖచ్చితంగా పూర్తి కావలసిన వాటిని గుర్తించు
    - ఈ రోజులోనే చేయగలిగిన దానిని గుర్తించు
    - ఈ రోజే తీర్మానించుకోవలసినవి ఏమిటో గుర్తించు
    - సాధ్యపడిన యెడల ఇంకా ఏమి చేయగోరుచున్నావో గుర్తించు
- సరిగ్గా స్థాపింపబడిన గమ్యములను ప్రాధాన్యతలను కలిగి ఉండు
    - చాలా ప్రాముఖ్యమైనది ఏమిటో తెలుసుకో
    - ఏయే గమ్యాల వైపుకు నీ పని చేస్తున్నావో తెలుసుకో
    - ముఖ్యమైనవి మొదట చెయ్యవలెను
- చిన్న చిన్న విరామాలు ఉండేలా చూచుకో, నీ శరీరమునకు, మనస్సుకు విశ్రాంతి కావాలి
- చాలా ప్రాముఖ్యమైనది ఏమిటో తెలుసుకో
    - రోజు చివరిలో అలసిన వేళ ప్రాముఖ్యమైన తీర్మానాలు చేయకు
    - తక్కువ ప్రాధాన్యత గలవాటిని తక్కువ శక్తి ఉండే సమయాలలో చేయుటకు తలంచు (మధ్యాహ్నం భోజనం తరువాత మొ॥వి)

**2. ప్రయోజనకరమై ఉండు**

- ఒక సమయంలో అందరినీ కలిసి పిలు
- చదువునప్పుడు లేక ప్రసంగం సిద్ధం చేయనపుడు నిన్ను ఆటంకపరచని సమయాన్ని ఎన్నుకో
- నిన్ను గాడి తప్పించే అనవసరమైన విషయాలు నుండి గొడవల నుండి తప్పుకో
- ఈ రోజు ఏమి జరగాలో దానిని చెయ్యవలెను

### 3. ఇతరులు చేయగలిగిన విషయాలకు సమయాన్ని వెచ్చించకు

- బాధ్యత గల నాయకులకు సాధ్యమైతే అప్పగించు
- యితరులు చేయవలసిన పనిని అత్యవసరమైతే తప్ప నీవు చేయకు
    - ఒక పాత సామెత ఉంది "ఒకరికి ఉపకారం చెయ్యి అదే నీ ఉద్యోగం అవుతుంది" (అనగా నీవు చేయు చిన్ని పనులు దైనందిన అలవాట్లుగా లేక సమర్పణలుగా మారవచ్చు వాటిని నిరోధించటం కష్టము కావచ్చు)

### 4. సమావేశాలు ప్రభావితంగా చెయ్యి

- ధ్యానము, ప్రార్థనలకు నీవు అప్పగించుకో నిన్ను నడిపించుటకు
- ప్రతిసారి ఎజెండాను సిద్ధపరచు
    - ఎజెండాలో లేని వాటిని గూర్చి చర్చకు తావివ్వకు
        - ఎందుకనగా దానిని గురించి చర్చించుటకు సిద్ధపడలేదు
        - ఎందుకనగా చర్చింవలసిన అంశము అలా మిగిలిపోతుంది
    - ఎజెండాకు సమయానికి కట్టుబడి ఉండు
- తీర్మానాలు జరుగవలసిన ప్రపోజల్స్ మరియు రికమండేషన్స్ గురించి మాత్రమే చర్చించు
    - ఒక విషయమును సేకరించుటకు అవసరమైతే తప్ప దానిని చర్చించకు
    - ఆ విధంగా ముఖ్యమైన అంశములపై దృష్టి నిలుచును
    - చర్చలు తీర్మానాలుగా మారుటకు సహాయమగును
- చేయుటకు పనిని యిమ్ము
    - ఇది నా సొంతం అనే భావనను, బృందములో కలిగించును
    - సమావేశములోని ప్రతీ ఒక్కరిని జవాబుదారిగా చేయును
- వ్రాతపూర్వక చర్చలు, తీర్మానాలు, ఒప్పందాలు మినిట్స్ మీటింగ్ ద్వారా
    - చర్చించబడినవి
    - తీర్మానించబడినవి
    - ఒప్పుకున్న పనుల జాబితా

## IV. సమయమును ప్రభావితంగా ఉపయోగించుటకు రెండు పరికరాలు

### 1. సమయమును వ్రాసి ఉంచిన కాగితం

- వారములో సమయమును కేటాయించుట
    - నీ సమయం ఎక్కడ గడిపిందో విశ్లేషించుటకు సహాయమగును
    - నీ వారపు కార్యక్రమాలను ప్లాన్ చేయుటకు అది ఉపయోగము

### 2. చేయవలసిన పనుల జాబితా

- యిది నీవు నీ దినమును, వారమును లేక నెలను విభజించి వినియోగించుటకు సహాయము
- సేవలో అత్యంత ప్రాముఖ్యమైన పని మొదటిగా జరుగును
- తద్వారా నీవు ప్రాముఖ్యమైన కార్యక్రమాలను, సమర్పణలను మరిచిపోవు

# సమయాన్ని సద్వినియోగపరచుకొనుటకు పట్టిక

వారం రోజులలో ఈ క్రింది ఇచ్చిన మీకు అనుకూలమైన సమయాన్ని ఎంచుకొని బైబిల్ చదవటానికి, ఆరాధన కార్యక్రమాలు ఇంకా అనేక విషయాలను వ్రాసుకొని పాటించండి.

| | సోమవారం | మంగళవారం | బుధవారం | గురువారం | శుక్రవారం | శనివారం | ఆదివారం |
|---|---|---|---|---|---|---|---|
| ఉ॥ **08:00** | | | | | | | |
| **08:30** | | | | | | | |
| **09:00** | | | | | | | |
| **09:30** | | | | | | | |
| **10:00** | | | | | | | |
| **10:30** | | | | | | | |
| **11:00** | | | | | | | |
| **11:30** | | | | | | | |
| మ॥ **12:00** | | | | | | | |
| **12:30** | | | | | | | |
| **01:00** | | | | | | | |
| **01:30** | | | | | | | |
| **02:00** | | | | | | | |
| **02:30** | | | | | | | |
| **03:00** | | | | | | | |
| **03:30** | | | | | | | |
| **04:00** | | | | | | | |
| **04:30** | | | | | | | |
| **05:00** | | | | | | | |
| **05:30** | | | | | | | |
| **06:00** | | | | | | | |
| **06:30** | | | | | | | |
| **07:00** | | | | | | | |
| **07:30** | | | | | | | |
| **08:00** | | | | | | | |
| **08:30** | | | | | | | |
| **09:00** | | | | | | | |
| **09:30** | | | | | | | |

# నీ సమయాన్ని సద్వినియోగపరచుకొనుటకు ఉదాహరణ

| | సోమవారం | మంగళవారం | బుధవారం | గురువారం | శుక్రవారం | శనివారం | ఆదివారం |
|---|---|---|---|---|---|---|---|
| ఉ॥ **08:00** | | ఫోన్ కాల్స్ | | బైబిల్ ధ్యానం | | కుటుంబం | |
| **08:30** | | ఫోన్ కాల్స్ | | బైబిల్ ధ్యానం | | కుటుంబం | |
| **09:00** | | ఆఫీసు | | బైబిల్ ధ్యానం | కౌన్సిలింగ్ | కుటుంబం | ఆరాధన |
| **09:30** | | ఆఫీసు | | బైబిల్ ధ్యానం | కౌన్సిలింగ్ | కుటుంబం | ఆరాధన |
| **10:00** | | ఆఫీసు | | | కౌన్సిలింగ్ | కుటుంబం | ఆరాధన |
| **10:30** | | ఆఫీసు | | | కౌన్సిలింగ్ | కుటుంబం | ఆరాధన |
| **11:00** | | | | | | | ఆరాధన |
| **11:30** | | | | | | | ఆరాధన |
| మ॥ **12:00** | భోజనం | భోజనం | భోజనం | భోజనం | భోజనం | | భోజనం |
| **12:30** | భోజనం | భోజనం | భోజనం | భోజనం | భోజనం | | భోజనం |
| **01:00** | | | | గృహదర్శనం | | | |
| **01:30** | | | | గృహదర్శనం | | | |
| **02:00** | | | సెర్మన్ సిద్ధపాటు | గృహదర్శనం | | | |
| **02:30** | | | సెర్మన్ సిద్ధపాటు | గృహదర్శనం | | | |
| **03:00** | | | సెర్మన్ సిద్ధపాటు | | | | |
| **03:30** | | | సెర్మన్ సిద్ధపాటు | | | | |
| **04:00** | | | | | | | |
| **04:30** | | | | | | | |
| **05:00** | భోజనం | భోజనం | భోజనం | భోజనం | భోజనం | | |
| **05:30** | భోజనం | భోజనం | భోజనం | భోజనం | భోజనం | | |
| **06:00** | | | | | | | |
| **06:30** | | | | | | | |
| **07:00** | | మీటింగు | | | | ఆదివారపు సిద్ధపాటు | |
| **07:30** | | మీటింగు | | | | ఆదివారపు సిద్ధపాటు | |
| **08:00** | | మీటింగు | | | | ఆదివారపు సిద్ధపాటు | |
| **08:30** | | | | | | ఆదివారపు సిద్ధపాటు | |
| **09:00** | | | | | | | |
| **09:30** | | | | | | | |

అధ్యాయము - 12

# సమాచారమును క్రమపరచుట

## Managing Information

**“జ్ఞానులు జ్ఞానమును సమకూర్చుకుందురు”**
**సామెతలు 10:14**

సంఘం యొక్క వనరులలో ప్రాముఖ్యంగా అశ్రద్ధ చేయబడు విషయం ఏదనగా సమాచారము. అది సంఘ సభ్యులను గూర్చిన సమాచారము లేక పరిచర్య కార్యక్రమాలను గూర్చిన సమాచారము లేదా అందుబాటులో వున్న వనరులను గూర్చి సమాచారము కావచ్చును. పరిచర్యలు చేయుటకు సరిపడునంత విస్తారమైన సమాచారం అందుబాటులో వున్నది. సమాచారమును తెలుసుకొనుట మరియు పొందుట అయినది చాలా ప్రాముఖ్యము. కొన్ని సమాచారములు సంగము సేకరించి భద్రపరచుట. ముఖ్యంగా సంఘ సభ్యుల వివరములు, కార్యక్రమములు మరియు వారి తలాంతులు మొదలగునవి. ఇతర సమాచారములు ఇంటర్నెట్ లేదా గ్రంధాలయముల నుండి మనకు అందుబాటులో వున్నది. ఆ సమాచారము పొందవలెనంటే సమయము మీద శ్రద్ధ వుండవలెను. ఇది సమాచారమును క్రమరపరు పద్ధతి. సమాచారములు సేకరించుటకు కంప్యూటర్ అవసరం కాని భద్రపరచుటకు అది అవసరం లేదు. ప్రభావవంతమైన మరొక పద్ధతిని సమాచారమును భద్రపరచుటకు ఉపయోగించుకొనవలెను. ఈ అధ్యాయంలో సమాచారమును క్రమపరచుటకు ప్రాముఖ్యత, కొన్ని నియమములు, భవిష్యత్ పరిచర్యలో ఉపయోగించుటకు సమాచారం ఏవిధంగా సేకరించాలో, భద్రపరచాలో తెలుసుకొందుము.

## I. సమాచారము క్రమపరచుట యొక్క ప్రాముఖ్యత

***“వివేకులందరు తెలివి కలిగి పని జరుపుకొందురు” – సామెతలు 13:16***

### 1. అది మీకు అందుబాటులో అన్ని వనరులను గూర్చి మీ జ్ఞానమును వృద్ధి పొందించును

- మీ సభ్యుల ఆత్మీయ వరాలు, తలాంతులను గూర్చి సమాచారం
- సంఘంలో ఇతర వనరులు (పుస్తకాలు, వీడియో, బైబిల్ స్టడీ మెటీరియల్)
- సంఘ కార్యక్రమాలుమరియు పరిచర్యలను గూర్చి సమాచారం (ఎవరు, ఏమిటి మరియు ఎక్కడ)

### 2. ఇది సమాచారము కొరకు వెచ్చించు వృధా సమయమును తప్పించును

- సమాచార పత్రాల సేకరణకు ఎక్కువ సమయం వెచ్చించవలసిన పని లేదు
- ప్రత్యేకమైన అవసరతల కొరకు ఎవరు వెళ్ళవలెనో నీకు తెలియును
- నీకు కావలసిన సమాచారం కొరకు ఇతరులను సంప్రదించవలసిన అవసరత వుండదు

### 3. ఇది మంచి నిర్ణయాలు తీసుకొనుటకు సహాయపడును

- వారికున్న సమాచారం ఆధారంగానే మంచి నిర్ణయాలు తీసుకోవచ్చును
- అవసరమైన సమాచారం అవసరమైన సమయంలో అందుబాటులో వుండుట శ్రేయష్కరం
- ఊహించుటకంటే తెలుసుకుని వుండుట మంచిది

### 4. ఇది మంచి ప్రణాళికలు కలిగి వుండుటకు అవసరము

- సమాచారం ఆధారంగానే మంచి ప్రణాళిక కలిగివుండగలము
- సమాచారం లేకపోతే మంచి ఫలితాలు రావు
- నీకు తెలియని దానిని గూర్చి నీవు ప్రణాళిక సిద్ధపరచలేవు

### 5. పరిచర్య కొరకు అవకాశాలను కనుగొనుటకు ఇది సహాయపడును

- అందుబాటులో వున్న సమాచారమును తెలుసుకొనుట ద్వారా నీవు సృజనాత్మకంగా వుండుటకు సహాయపడును
- పరిచర్యలో ముందుకు కొనసాగుటకు సాధ్యపడును
  - సభ్యుల యొక్క వనరులను గూర్చి అవగాహన
  - సమాజం యొక్క అవసరతలు ఆధారంగా

## II. సమాచారమును క్రమపరచు నియమములు

***"జ్ఞానుల సహవాసము చేయువాడు జ్ఞానము గలవాడగును" – సామెతలు 13:20***

### 1. నీకు అవసరమైన లేదా కావలసిన సమాచారమును మాత్రమే సేకరించు

- నిర్ణయముల కొరకు సమాచారం అవసరము
- సంఘమును నడుపుటకు సమాచారం అవసరం
- సంఘ సభ్యులు సంఘంలో వారి పాత్రను తెలుసుకొనుటకు సమాచారం అవసరము

### 2. క్రమ పద్ధతిలో సమాచారము నూతన పరచవలెను

- సమాచారం చాలా త్వరగా మారును. కొన్నిసార్లు అది పాతకాలమునకు సంబంధించినదిగా వుండును
- సమాచారము సంపాదించు క్రమమును అభివృద్ధి చేయాలి
  - తరగతి హాజరు పత్రం
  - నూతన సభ్యుల సమాచార పత్రం
- సమాచారం సేకరించుటకు సంఘ నాయకులను ఉపయోగించండి
  - పరిచర్యలో పాలిభాగస్థులు
  - పరిచర్య ఫలితాలు, కార్యక్రమాలు
- సంఘ సభ్యుల కొరకు నూతనమైన వివరాల పట్టికను సంవత్సరునకు ఒకసారి ఏర్పాటుచేయాలి
  - మారిన చిరునామా
  - క్రొత్త ఫోన్ నెంబరు, ఈ-మెయిల్ అడ్రస్

### 3. వ్యక్తిగత సమాచారమును భద్రంగా వుంచుము

- సభ్యులు అంగీకరిస్తే తప్ప వ్యక్తిగత సమాచారమును ప్రచురం లేక ముద్రణ చేయకూడదు
- తాళము వేయబడిన పెట్టెలో భద్రపరచాలి
- సమాచారం భద్రపరచుటలో జాగ్రత్తలు తీసుకోవాలి

### 4. సమాచారమును భద్రపరచినట్లయితే దానిని పొందుకొనుట సులువు

- పనిచేయుట ద్వారా (అంశం, ఉద్దేశం, ఉపయోగం)
- పరిచర్య ద్వారా
- సభ్యుల పేర్ల ద్వారా

### 5. సమాచారమును ఉపయోగించు ప్రణాళికను కలిగియుండుము

- ఉపయోగించు ప్రణాళిక లేకుండా సమాచారమును సేకరించకుము
- సేకరించిన ప్రతీ సమాచారమును గూర్చి దాని యొక్క ఉద్దేశం, ఉపయోగమును తెలుసుకొనుము

- నీకు అవసరం లేకపోతే దానిని సేకరించకు, భద్రపరచకు

**6. సమాచారము క్రమపరచుము**

- అది సేకరించబడినది లేక భద్రపరచబడినది అని తలంచవద్దు
- నిరంతరం మార్పులతో ఉంచుము
- నీకు అవసరమైన సమాచారమును నిరంతరం పరిశీలించు

## III. సమాచారమును క్రమపరచుట ఎలా?

**1. నీకు అవసరమైన లేదా కావలసిన సమాచారమును నిశ్చయించు**

- సంఘ సభ్యులు
- సంఘ కార్యక్రమాలు
- సంఘ వనరులు (బుక్స్, గదులు, సామగ్రి)
- సమాజం యొక్క వనరులు (హోటళ్ళు, కాన్ఫరెన్స్ హాళ్ళు, లోకల్ సప్లయర్స్ మొ॥గునవి)

**2. సంగ సభ్యుల సమాచారం సేకరించి భద్రపరచు**

- వారి పేర్లు, చిరునామా (ఫోన్, ఈ-మెయిల్)
- వారి ఆత్మీయ వరాలు
- వారి అనుభవాలు మరియు తలాంతులు
- వారి కార్యకలాపాలు

**3. సంఘ కార్యక్రమములను గూర్చి సమాచారము సేకరించి భద్రపరచవలెను**

- ఆరాధనకు హాజరగువారు
- బైబిలు తరగతులకు హాజరగువారు
- చిన్న గుంపులకు హాజరు

**4. ప్రత్యేకమైన సమాచారమును గుర్తించి క్రమరీతిలో ఉంచుట కొరకు ఒక పద్ధతిని అభివృద్ధి చేయుము**

- సమాచారము ఎచ్చట ఉన్నది (కంప్యూటర్ లేదా పేపర్ ఫైల్)
- అవసరమైన ఇంటర్నెట్ వెబ్‌సైట్స్
- సమాచారం ఎవరి దగ్గర ఉన్నది

**5. సమాచారమును ఉపయోగించు ప్రణాళికను వృద్ధి చేయుట**

- ఏ సమాచారమును సేకరించాలి
- ప్రతి సమాచారం ఏ విధమైన ప్రణాళిక కలిగి ఉన్నది
- సమాచారం సేకరించుట ఎవరు బాధ్యత కలిగివున్నారు

**6. సమాచారం క్రమపరచుటకు ఒక వ్యక్తిని నియమించుము**

- సమాచారం సేకరణ అనునది నిరంతర ప్రక్రియ
- సమాచారం అంతటికీ కేంద్ర వనరును ఏర్పరచు
- సరియైన ప్రణాళిక మరియు క్రమమును ఏర్పాటు చేయుము

# సమాచారమును క్రమపరచు సాధన ప్రణాళిక

నీ పరిచర్యలేదా సంఘం యొక్క సమాచార ప్రణాళిక అభివృద్ధి కొరకు ఈ క్రింది వాటిని ఉపయోగించండి

| సమాచారం సేకరించుట | ఉద్దేశ్యం | ఎవరు సేకరించాలి? | ఎలాగు సేకరించాలి? |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |